بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

జల్సా సాలాన ప్రత్యేక సంచిక

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్

**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR**
**Qadian**

www.akhbarbadr.in

సంపుటి:
**10**
సంచిక :
**51-52**
వార్షిక చందా
600/-రూ॥

POSTAL REG NO GDP-38/2023-2025, 18-25 డిసంబర్ 2025 క్రీ, శ. 26 జమాదిఉస్సాని - 04 రజబ్ 1447 హి,ఖ. 18-25 ఫతహ్ ఇఖా 1404 హి, శ.


# జాతి ఐక్యత యొక్క ప్రాధాన్యత మరియు శుభములు ఇస్లామీయ బోధనల వెలుగులో..




జల్సా సాలాన యు.కే సందర్భములో ప్రపంచ ఐక్యతకు చెందిన మనస్సును కదిలించే దృశ్యం. ప్రేమ నిండిన ఆధ్యాత్మిక హస్తములో ప్రపంచీకులందరి హస్తములు.


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపర్టైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్




బదర్ పాఠకుల కొరకు ఆశీర్వచనాలతో కూడిన హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఫోటో

**హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్**

అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు

**ఇస్లామీయ బోధనలలో పేర్కొన్నటు వంటి "జాతి ఐక్యత యొక్క ప్రాధాన్యత మరియు శుభము" లకు నేడు ఖిలాఫతే అహ్మదియ్య నీడలో ఉన్నటు వంటి ఈ అహ్మదియ్య జమాఅత్‌యే ఆచరణాత్మక రూపానికి నిదర్శనం.**

**బదర్ ప్రత్యేక సంచిక కొరకు హజ్రత్ అఖ్దస్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహు తాలా గారి ప్రేమపూర్వక సందేశం.**

బదర్ ప్రత్యేక సంచిక " జాతి ఐక్యత యొక్క ప్రాధాన్యత మరియు శుభములు ఇస్లామీయ బోధనల వెలుగులో " కొరకు హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రేమతో పంపించిన సందేశాన్ని బదర్ పాఠకుల కొరకు క్రింద ప్రచురిస్తున్నాము. హుజూర్ అఖ్దస్ అనేక కార్యకలాపాలు నిర్వహిస్తూ బదర్ పాఠకులకు తమ శుభప్రదమైన సందేశాన్ని పంపినందుకు గాను బదర్ సంస్థ హజ్రత్ అమీరుల్ మోమినీన్‌కు మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెల్పుచున్నది.

**బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం.**

**ఇస్లామాబాద్, యు.కే**
**ఎం.ఏ 6-11-2025**

ప్రియమైన బదర్ వార పత్రిక పాఠకులారా!

అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబరకాతహు.

అల్ హందులిల్లాహ్ బదర్ పత్రికకు " జాతి ఐక్యత యొక్క ప్రాధాన్యత మరియు శుభములు ఇస్లామీయ బోధనల వెలుగులో " అనే శీర్షికతో ఒక ప్రత్యేక సంచికను ప్రచురించు భాగ్యము లభించు చున్నది. అల్లాహ్ తాలా ఈ సంచికను అన్ని విధాలుగా శుభప్రదము చేయుగాక!. **(ఆమీన్.)**

ఈ సందర్భమును పురస్కరించుకొని ఒక సందేశాన్ని పంపగలరని నాతో విన్నవించుకోవడం జరిగింది. నేను ఈ అంశాన్ని గూర్చి కొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించాలను కుంటున్నాను.

ఇస్లాం ముసల్మానులకు పరస్పరం కలిసికట్టుగా, ఐక్యతగా, సోదర భావంతో, ఆప్యాయతతో ఉండాలని బోధిస్తుంది. అంతేగాకా వరస్పరం విభేదించుకోవడాన్ని, వర్గాలుగా విడిపోవడాన్ని నిలువ రిస్తుంది. అల్లాహ్ తాలా ఖుర్ఆన్ షరీఫ్‌లో ఈ విధముగా తెలిపాడు. "**వఅతసిమూ బి హబిలిల్లాహి జమీఅన్ వ్వ లా తఫర్రఖూ** " అనగా మీరందరు అల్లాహ్ తాలా యొక్క త్రాడును గట్టిగా పట్టుకొనుడు. అంతేగాని చెల్లాచెదురు కాకుము. **(ఆలే ఇమ్రాన్ :104)**

అదే విధముగా ఒక హదీస్‌లో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా నా సమాజాన్ని మార్గభ్రష్టత్వం, మూర్ఖత్వం పై ఏకం చేయదు. అల్లాహ్ తాలా సహాయం ఎల్లప్పుడు జమాఅత్‌కు తోడుగా ఉంటుంది. **మన్ షజ్జ షజ్జు ఇలన్నారి** అనగా ఏ వ్యక్తి అయితే జమాఅత్ నుండి దూరంగా ఉంటాడో అతడు అగ్నిలో పడవేయబడును. **(తిర్మిజి కితాబుల్ ఫితన్)**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ జమాఅత్ సభ్యులకు ఈ బోధనలే నేర్పించారు. ఈ క్రమంలోనే వారు (అ) ఇలా పేర్కొన్నారు:

" సహాబా రిజ్వానుల్లాహ్ అలైహిం అజ్మయీన్‌ది ఎంత గొప్ప భాగ్యం. వారిది, రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో తమను తాము ఎంతగానో అంకితం చేసుకున్న సమాజం. ఎప్పటి వరకైతే ఒక సమాజం విధేయత విధానాన్ని అనుసరించదో అది సమాజం అనబడదు, పైగా వారిలో జాతియత, ఐక్యత స్ఫూర్తి కలుగదు. ఒకవేళ వారిలో విభేదాలు, పొడచూపులు ఏర్పడుచున్నచో, అవి వారి క్షీణత, ఓటమికి చెందిన సంకేతాలని అర్థం చేసుకోవాలి..... జమాఅత్‌పైనే అల్లాహ్ తాలా అభయ హస్తము ఉంటుంది. ఇందులోని ఆంతర్యం కూడ ఇదే. అల్లాహ్ తాలా ఏకేశ్వర ఆరాధనను ఇష్టపడుతాడు. కావున విధేయతను చూపనంత వరకు ఐక్యత ఏర్పడదు....... మొత్తానికి సహాబాల వంటి స్థితి మరియు ఐక్యత నేడు కూడ చాలా అవసరం. ఎందుకనగా మసీహ్ మౌవూద్ హస్తముల ద్వారా సిద్ధం చేయబడుతున్న ఈ జమాఅత్‌ను అల్లాహ్ తాలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సిద్ధము చేసిన జమాఅత్‌లో కలుపదలచుకున్నాడు. నిజానికి ఇలాంటి ప్రజల ఆదర్శవంతమైన నడవడికతోనే జమాఅత్ అభివృద్ధి చెందుతుంది. అందుకే మసీహ్ మౌవూద్ జమాఅత్‌గా పిలువబడుచూ, సహాబాల జమాఅత్‌తో కలిసి పోవాలని ఆకాంక్షను కల్గియున్న మీరు, సహాబాల వంటి స్థితిని మీలో కూడ ఏర్పర్చుకోండి. విధేయత అనేది వారిలా ఉండాలి, పరస్పర సోదరభావం, అభిమానం కూడ వారిని పోలినదై ఉండాలి. ఏది ఏమైనప్పటికి అన్ని స్థితులలో, అన్ని రూపాలలో మీరు సహాబాలను పోలిన నడవడికనే నడుచుకోండి." **(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, సంపుటి 3, పేజి 317-319)**

మరల వారు (అ) ఇలా తెలిపారు:

"భూమండలంపై విభిన్న ప్రాంతాలలో ఉన్న మరియు ఐరోపా, ఆసియా ఖండాలలో ఉన్న ఉత్తమ స్వభావపు ఆత్మలన్నింటిని ఏకత్వ వాదము వైపు ఆకర్షించవలెనని, తన దాసులందరిని ఒకే ధర్మముపై ప్రోగు చేయవలెనని అల్లాహ్ కోరుచున్నాడు. ఇదే అల్లాహ్ లక్ష్యము. దీని కొరకే నేను ఈ ప్రపంచానికి పంపబడ్డాను. "

**(అల్ వసియ్యత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 20, పేజి 306-307)**

కావున ప్రపంచీకులు తమ సృష్టికర్తను గుర్తించవలెను మరియు ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకం క్రింద ఏకం కావలెను అనునదే మన లక్ష్యము, ఆకాంక్ష.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన నేడు ఇట్టి ఐక్యత కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌కే సాధ్యం. మిగిలిన వారందరు చెల్లాచెదురైపోతున్నారు, వారు అల్లాహ్ తాలా యొక్క ఇట్టి బహుమతిని లెక్క చేయనంత వరకు చెదిరిపోతూనే ఉంటారు. మొత్తానికి మనం అదృష్టవంతులం. ఖిలాఫత్ శుభముల ద్వారా మనం ప్రగతి పథంలో నడుస్తున్నాము. ప్రపంచం మొత్తంలో ఇస్లాం యొక్క జెండాను ఎగరవేస్తూ ఉన్నాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఈ ప్రియమైన జమాఅత్ ఒకేతాటిపై ఐక్యతతో ఉండాలని అల్లాహ్ తాలా కోరుకుంటున్నాడు. అందుకే ఎం.టి.ఏ వంటి గొప్ప అనుగ్రహాన్ని అల్లాహ్ తాలా మనకు అందించాడు. అతడే జమాఅత్ సభ్యుల హృదయాలలో ఐక్యతను, ఖిలాఫత్ పట్ల ఒక ప్రత్యేక అనుబంధాన్ని నిండుగా నింపాడు. ఎంటిఏ లో వర్తమాన ఖలీఫా జుమా ప్రసంగాలు, ఉపన్యాసాలు ప్రపంచ వ్యాప్తముగా ప్రసారం అవుతున్నప్పుడు అన్ని దేశాలలో ఉన్న వివిధ జాతులకు, వివిధ వర్ణాలకు చెందిన అహ్మదీయులు ఎంతో శ్రద్ధతో , అభిమానంతో వాటిని వినడాన్ని, తద్వారా తమ విశ్వాసాన్ని మరియు నమ్మకాన్ని పటిష్టం చేసుకోవడాన్ని, ఐక్యత, ఆప్యాయతలలో అభివృద్ధి చెందడాన్ని మనం చూస్తునే ఉన్నాము. మొత్తానికి ఇస్లామీయ బోధనలలో పేర్కొన్నటు వంటి "జాతి ఐక్యత యొక్క ప్రాధాన్యత మరియు శుభము" లకు నేడు ఖిలాఫతే అహ్మదియ్య నీడలో ఉన్నటు వంటి ఈ అహ్మదియ్య జమాఅత్‌యే ఆచరణాత్మక రూపానికి నిదర్శనం.

నా దుఆ ఏమనగా, అల్లాహ్ తాలా బదర్ పాఠకులందరికి అల్లాహ్ తాలాకు కృతజ్ఞతలు తెల్పుచూ, ఇట్టి అల్లాహ్ త్రాడును పటిష్టముగా పట్టుకునే భాగ్యాన్ని కల్పించుగాక! అల్లాహ్ ఎల్లప్పుడు మీకు తోడుగా ఉండును గాక! ఆమీన్.

**ఇట్లు**
**మీ ప్రియమైన ఖలీఫా.**

والسلام خاکسار



خلیفۃ المسیح الخامس

لَاۤ اِلٰہَ اِلَّا اللّٰہُ مُحَمَّدٌ رَّسُوۡلُ اللّٰہِ

విషయ సూచిక


| | పేజి |
| --- | --- |
| **బదర్ పాఠకులకు ఖలీఫా గారి సందేశం.** | **3** |
| **సంపాదకీయం..** | **4** |
| **ఖుర్ఆన్ బోధనలు** | **5** |
| **అహదీస్ బోధనలు** | **6** |
| **హజ్జతుల్ విదా ప్రసంగం** | **7** |
| **ఖలీఫాల ఉపదేశాలు** | **8** |
| **పోప్ బెనటిక్ 16 గారికి హుజూర్ అన్వర్ గారి లేఖ** | **9** |
| **ప్రపంచ శాంతి, జాతి ఐక్యతలో మతం యొక్క సానుకూల పాత్ర.** | **10** |
| **జాతి ఐక్యతను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ గారి విలువైన ఉపదేశాలు.** (ఎచ్ శంషొద్దీన్, ముబల్లిఘ్ సిల్‌సిలా నజారత్ నషర్ వ ఇషాఅత్) | **12** |
| **ఇస్లాం మతంలో న్యాయ మరియు ధర్మ బద్ధమైన బోధనలు.** (ఆరిఫ్ అహ్మద్ రబ్బాని, ముబల్లిఘ్ సిల్‌సిలా నజారత్ నషర్ వ ఇషాఅత్ ) | **18** |
| **ధార్మిక ప్రపంచంలో శాంతి సందేశహరుడు.** (మౌలాన మునీర్ అహ్మద్ ఖాదిమ్, సంపాదకులు బదర్ వార పత్రిక ఖాదియాన్) | **24** |


# జాతి ఐక్యత....!
# కాని ఎలా కాపాడుకోవాలి?

ప్రాణప్రదమైన భారతదేశం, వివిధ మతాలు, జాతులు, రంగులు, వంశీయులతో విరజిల్లుతుంటుంది. కాని కాలం గడిచినా కొద్ది ఈ జాతి ఐక్యత భావజాలం మసక బారిపోతుంది. ఇందుకు కారణం, రాజకీయ సుస్థిరత కోసం మతాలను తప్పుగా, స్వార్ధపూర్వకముగా వాడుకోవడమే తప్ప, వివిధ మతాల భిన్న సాంస్కృతి, సాంప్రదాయాలు ఏమాత్రం కారణం కావు. పైగా మతభావం కల్గిన రాజకీయ నాయకులు కూడ ఇందుకు బాధ్యులే. హైందవమతానికి చెందిన రాజకీయ నాయకులు తమ హైందవ సోదర సోదరీమణుల ఓట్లను అతి సులువుగా రాబట్టుకోవడం కోసం హైందవ ధర్మం ప్రమాదంలో ఉన్నదని ప్రచారం చేస్తూ, వారు అన్య మతస్థుల తో ఘర్షణ పడేలా ప్రేరిపిస్తూ, తమ రాజకీయ సఫలత కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇలాంటి రాజకీయ భావజాల నాయకులకు హైందవ పండిత, పూజారుల సాన్నిహిత్యం, సహకారం లభించినప్పుడు మరియు వారు తమ మతస్థులను ఎక్కువ సంఖ్యలో అట్టి నాయకులకు వెన్నుదన్నుగా నిలుపుటకు కృషి చేస్తున్నప్పుడు ఆ విజయం వారికి అతి సమీపంలో ఉన్నట్లు కనిపిస్తూ ఉంటుంది. ఇందుకోసం కొన్నిసార్లు హింసాత్మక ఘటనలకు కూడ పాల్పడు తుంటారు.

ముస్లిం రాజకీయ నాయకులది కూడ ఇదే పరిస్థితి. వారు కూడ తమ రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం ఇస్లాం ధర్మానికి ప్రమాదం పోంచి ఉన్నదని ప్రచారం చేస్తూ అమాయక ప్రజలను తమ స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారు. అంతేగాకా తమ స్వార్థ ప్రయోజనాలను బలోపేతం చేసుకోవడం మరియు తమ రాజకీయ దుకాణాలను కళకళలాడించు కోవడం కోసం ముస్లిం ఉలమాల సహాయాన్ని కూడ తీసుకోవడం జరుగుతుంది. ఇతర మతాల రాజకీయ నాయకులది కూడ ఇదే పరిస్థితి. దురదృష్టవశాత్తు ఈ పరిస్థితి కేవలం భారతదేశంలోనే కాకుండా మన పొరుగు దేశంలో కూడ కొనసాగుతుంది. తమ రాజకీయ ప్రయోజనాల కోసం మతం అనే ముసుగును ధరింపజేసి తమ స్వార్థ ప్రయోజనాలను చాలా బాగా సాధించుకుంటున్నారు.

ఈ విషయంలో భారతదేశం కంటే పాకిస్తానే ముందంజలో ఉన్నదని చెప్పవచ్చు. అక్కడి రాజకీయ నాయకులు స్థానిక మౌల్వీల సహాయం తో గత 5 దశాబ్ధాలుగా తమ రాజకీయ దుకాణాలను ఎంతో లాభదాయకముగా నడిపించుకుంటున్నారు. కాని వాటి దుష్ప్రభావ ఫలితాలు నేడు ప్రపంచం ముందు కనిపిస్తూనే ఉన్నాయి. పరిస్థితి ఎంత ధారుణంగా మారిందనగా, అక్కడి రాజకీయంలో స్థిరత్వం లేదు, ధార్మికంలో నిశ్చితత్వం లేదు. ఆర్థిక వ్యవస్థ అతులాకుతలమై పోయింది, సామాజిక వ్యవస్థ విచ్ఛిన్నమై పోయింది. మతం, రాజకీయం, ఆర్థికం, సామాజికం అన్నియు చెల్లాచెదురైపోయాయి.

పాకిస్తాన్ తరువాత నేడు భారతదేశంలో కూడ ఇలాంటి పరిస్థితులే నెలకొంటున్నాయి. విచారించదగిన విషయమేమనగా, ఇలాంటి పరిస్థితులు రోజు రోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. పాకిస్తాన్ దేశం రాజకీయంలో మతచాందస్త వాధానికి పునాదులు వేసినప్పుడు , గుణపాఠం నేర్చుకోవడానికి, వెనుకంజ వేయడానికి దాని ముందు నేటి పరిస్థితుల కల్పనయే లేకుండెను. కాని భారతదేశానికి, ఘోరంగా విఫలమైన పాకిస్తాన్ పాలన వ్యవస్థ గుణపాఠంగా ఉన్నది.

భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల ముందు, కేవలం నేడు ఉన్నటు వంటి ఈ పరిస్థితులే కాకుండా 12వ, 13వ శతాబ్ధంలో యూరప్‌ను ఆవహించిన భయంకరమైన అంధాకార చారిత్రక స్థితులు కూడ గుణ పాఠంగానే ఉన్నాయి. ఆ కాలపు మతాధిపతులు తమ స్వార్ధ పూరిత ప్రాపంచిక ప్రయోజనాల కోసం అమయాక ప్రజలపై దౌర్జన్యం చేశారు. మేధావులకు, శాస్త్రవేత్తలకు సిగ్గుచెటు అయిన శిక్షలను విధించారు. గెలిలియో వంటి మొ॥ శాస్త్రవేత్తలు ధార్మిక గుత్తాధిపతుల చేరలో బంధీలుగా నిలిచి పోయారు. కాని ఎప్పుడైతే యూరప్ ప్రజలు రాజకీయాన్ని, మతాన్ని వేరుచేసి లౌకిక వాదంనకు పునాదులు వేశారో అప్పటి నుండి అభివృద్ధి అనేది పరుగులు తీస్తుంది. నేడు కూడ యురోపియన్ దేశాలు భారత ఉపఖండం మరియు ఆసియా దేశాల కంటే ఎంతో ముందంజలో ఉన్నాయి.

ఆ కాలాన్ని యూరప్ పునరుజ్జీవన కాలంగా పిలుస్తారు. బహుశ భారతదేశం, పాకిస్తాన్, బంగ్లాదేశ్ రాజకీయ నాయకులు, మతాధిపతులు యూరప్‌కు చెందిన అట్టి చరిత్ర నుండి గుణపాఠం నెర్చుకున్నచో, మరల అలాంటి చరిత్రను పునరావృత్తం కాకుండా చూసినచో, శతబ్ధాలుగా ఒక జాతి అనుభవించిన బాధలను, చెదు గుర్తులను గుర్తుచేయకుండ ఉన్నచో ఎంత బాగుండునో.

కాని విషయం ఇంతటితోనే ముగిసిపోదు. యూరప్‌కు చెందిన ఈ అభివృద్ధిలో వారు మత సద్భోధనలను చులకనగా చూస్తూ మతాన్ని పూర్తిగా మర్చిపోవడం జరిగింది. దాని ఫలితముగానే అక్కడ మానవ విలువలు కనుమరుగైనాయి. స్వేచ్ఛ పేరుతో సిగ్గు, శరంను ప్రక్కనపెట్టారు. వారు పునరుజ్జీవనకు చెందిన ఆ కాలం తరువాత మరల ఆధ్యాత్మిక మరణం వైపు పరుగులు తీస్తున్నారు.

భారతదేశం, పాకిస్తాన్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు యూరోపియన్ దేశాల నాటి చరిత్ర నుండి అనేక గుణపాఠాలను నేర్చుకో వచ్చును. మొదటిది ఏమనగా, ముందుగా వారు మతాన్ని అడ్డుపెట్టుకోని అన్ని రకాల ప్రాపంచిక ప్రయోజనాలనుపొందే మతాధికారులకు స్వస్తి పలకాలి. రెండవది, మతం యొక్క అతి వైభవంతమైన లక్ష్యాన్ని సాధించడం. తద్వారా మానవునికి దేవునితో అనుబంధం ఏర్పడుతుంది. దాని ఫలితముగా ప్రాపంచిక ప్రగతి కూడ కొనసాగుతుంది. మరియు మనస్సు సంతృప్తి పొందుటకు అతిప్రధాన ఆధారమైన మతం కూడ అభివృద్ధి పథంలో నడుస్తుంది.

ఈ విధానాన్ని అనుసరించడం వలనే మనం జాతి లేదా దేశ సమగ్రతను సాధించగలము. భారతదేశం మరియు అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలు పరస్పరం ఐక్యత, కూటమితో కూడిన వాతవరణాన్ని ఏర్పర్చుకోనంత వరకు, మరియు అట్టి ఐక్యత, కూటమితత్వం ఆయా దేశాల నుండి బయటికి వచ్చి పొరుగు దేశాలలో విస్తరించనంత వరకు, పూర్తి స్థాయి అభివృద్ధిని సాధించలేవు. ఇంత గొప్ప కార్యసాధన స్వార్థపరులైన రాజకీయ నాయకులు, ప్రాపంచిక ప్రయోజనాల కోసం మతాన్ని ఉపయోగించుకునే పండిత పామరుల వలన సాధ్యం కాదు. **(11వ పేజిలో చదువుము)**

# పవిత్ర ఖుర్ఆన్ సూక్తులు

**మానవ జాతి పట్ల న్యాయబద్ధతతో, ఉపకారంతో మరియు సమీప బంధుమిత్రుల వలే వ్యవహరించవలెనని అల్లాహ్ తాలా ఆదేశిస్తున్నాడు.**

يٰۤاَيُّهَا النَّاسُ اِنَّا خَلَقۡنٰكُمۡ مِّنۡ ذَكَرٍ وَّاُنۡثٰى وَجَعَلۡنٰكُمۡ شُعُوۡبًا وَّقَبَآئِلَ لِتَعَارَفُوۡا ؕ اِنَّ اَكۡرَمَكُمۡ عِنۡدَ اللّٰهِ اَتۡقٰٮكُمۡ ؕ اِنَّ اللّٰهَ عَلِيۡمٌ خَبِيۡرٌ ○ (سورۃ الحجرات 14)

**అనువాదం:** ఓ విశ్వాసులారా! నిశ్చయముగా మేము మిమ్ములను పురుషులు, స్త్రీల నుండి పుట్టించితిమి. మీరు ఒకరినొకరు గుర్తెరుగుటకు మిమ్ములను జాతులు, వంశములలో విభజించితిమి. నిస్సందేహముగా మీలో అందరి కంటే ఎక్కువ నిష్టాపరుడే, అల్లాహ్ దృష్టిలో అందరి కంటే ఎక్కువ గౌరవనీయుడు. నిశ్చయముగా అల్లాహ్ సర్వజ్ఞుడు, సదా జాగరూకుడు.

**(హుజురాత్ :14)**

يٰۤاَيُّهَا النَّاسُ اتَّقُوۡا رَبَّكُمُ الَّذِىۡ خَلَقَكُمۡ مِّنۡ نَّفۡسٍ وَّاحِدَةٍ وَّخَلَقَ مِنۡهَا زَوۡجَهَا وَبَثَّ مِنۡهُمَا رِجَالًا كَثِيۡرًا وَّنِسَآءً ۚ وَاتَّقُوا اللّٰهَ الَّذِىۡ تَسَآءَلُوۡنَ بِهٖ وَالۡاَرۡحَامَ ؕ اِنَّ اللّٰهَ كَانَ عَلَيۡكُمۡ رَقِيۡبًا ○ (سورۃ النساء 2)

**అనువాదం:** ఓ విశ్వాసులారా! మీ ప్రభువు ధర్మమును అనువర్తింపుడు. అతడు మిమ్ములను ఒక ప్రాణితో సృష్టించెను. దాని నుండే జతను సృష్టించెను. వారిరువురి నుండి పురుషులను, స్త్రీలను అనేకములైన వారిని వ్యాపింపజేసెను. అల్లాహ్‌కు భయపడుడు. అతని నామము ద్వారానే మీరు ఒకరితో నొకరు యాచించుదురు. గర్భముల (అవసరాలను) కూడ దృష్టియందుంచుకొనుడు. నిశ్చయముగా అల్లాహ్ మిమ్ములను పర్యవేక్షించు చుండును.

**(నిసా :2)**

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا لَا يَسۡخَرۡ قَوۡمٌ مِّنۡ قَوۡمٍ عَسٰٓى اَنۡ يَّكُوۡنُوۡا خَيۡرًا مِّنۡهُمۡ وَلَا نِسَآءٌ مِّنۡ نِّسَآءٍ عَسٰٓى اَنۡ يَّكُنَّ خَيۡرًا مِّنۡهُنَّ ۚ وَلَا تَلۡمِزُوۡۤا اَنۡفُسَكُمۡ وَلَا تَنَابَزُوۡا بِالۡاَلۡقَابِ ؕ بِئۡسَ الِاسۡمُ الۡفُسُوۡقُ بَعۡدَ الۡاِيۡمَانِ ۚ وَمَنۡ لَّمۡ يَتُبۡ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوۡنَ ○ (سورۃ الحجرات 12)

**అనువాదం:** ఓ విశ్వాసులారా! (మీలో) ఒక జాతి మరొక జాతిని పరిహసించరాదు. వారు వీరి కంటే ఉత్తములగుట సాధ్యము. స్త్రీలు, స్త్రీలను (పరిహసించరాదు). వారు వీరి కంటే ఉత్తములగుదురేమో! తమ వారిపై దోషములను అంటగట్టకుడు. ఒకరు మరొకరి నామమును చెరుచుచు పిలువరాదు. విశ్వాసము తరువాత అవిధేయత కళంకము తగులుట దుష్టత్వము. పశ్చత్తపుత్తులు కాని వారే అన్యాయులు.

**(హుజురాత్ :12)**

لَا يَنۡهٰٮكُمُ اللّٰهُ عَنِ الَّذِيۡنَ لَمۡ يُقَاتِلُوۡكُمۡ فِى الدِّيۡنِ وَلَمۡ يُخۡرِجُوۡكُمۡ مِّنۡ دِيَارِكُمۡ اَنۡ تَبَرُّوۡهُمۡ وَتُقۡسِطُوۡۤا اِلَيۡهِمۡ ؕ اِنَّ اللّٰهَ يُحِبُّ الۡمُقۡسِطِيۡنَ ○ (سورۃ الممتحنۃ 9)

**అనువాదం:** ధర్మమును గూర్చి మీతో యుద్ధము చేయని వారితో గాని, స్వస్థలము నుండి మిమ్ములను వెడల గొట్టని వారితో మీరు న్యాయ సమ్మతమైన విధముగా వ్యవహరించకుండా అల్లాహ్ మిమ్ములను ఆపడు. అల్లాహ్ నిశ్చయముగా న్యాయము చేయువారిని ప్రేమించును.

**(ముమ్‌తహిన :9)**

اِنَّمَا يَنۡهٰٮكُمُ اللّٰهُ عَنِ الَّذِيۡنَ قٰتَلُوۡكُمۡ فِى الدِّيۡنِ وَاَخۡرَجُوۡكُمۡ مِّنۡ دِيَارِكُمۡ وَظٰهَرُوۡا عَلٰٓى اِخۡرَاجِكُمۡ اَنۡ تَوَلَّوۡهُمۡ ۚ وَمَنۡ يَّتَوَلَّهُمۡ فَاُولٰٓئِكَ هُمُ الظّٰلِمُوۡنَ ○ (سورۃ الممتحنۃ 10)

**అనువాదం:** ధర్మమును గూర్చి మీతో యుద్ధము చేయు వారిని, మిమ్ములను మీ గృహముల నుండి వెడల గొట్టిన వారిని, మిమ్ములను వెడల గొట్టుటకు ఒకరితో మరొకరు సహాయపడిన వారిని మీరు మిత్రులుగా చేసుకోకూడదని అల్లాహ్ మిమ్ములను ఆపుచున్నాడు. వారిని మిత్రులుగా చేసుకుంటారో వారే అన్యాయులు. **(ముమ్‌తహిన :10)**

يٰۤاَيُّهَا الَّذِيۡنَ اٰمَنُوۡا كُوۡنُوۡا قَوّٰمِيۡنَ لِلّٰهِ شُهَدَآءَ بِالۡقِسۡطِ ۖ وَلَا يَجۡرِمَنَّكُمۡ شَنَاٰنُ قَوۡمٍ عَلٰٓى اَلَّا تَعۡدِلُوۡا ؕ اِعۡدِلُوۡا هُوَ اَقۡرَبُ لِلتَّقۡوٰى ۖ وَاتَّقُوا اللّٰهَ ؕ اِنَّ اللّٰهَ خَبِيۡرٌۢ بِمَا تَعۡمَلُوۡنَ ○ (سورۃ المائدہ 9)

**అనువాదం:** ఓ విశ్వాసులారా! అల్లాహు ఆశయము కొరకు ధృడముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులై యుండుడు. ఒకజాతి పట్ల మీకు యున్న శత్రుత్వము వలన మీరు దానికి అన్యాయము చేయకుండురు గాకా!. న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు భయపడుము. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు తెలియును. **(మాయిదహ్:9)**

قُلۡ يٰۤاَهۡلَ الۡكِتٰبِ تَعَالَوۡا اِلٰى كَلِمَةٍ سَوَآءٍۢ بَيۡنَنَا وَبَيۡنَكُمۡ اَلَّا نَعۡبُدَ اِلَّا اللّٰهَ وَلَا نُشۡرِكَ بِهٖ شَيۡئًا وَّلَا يَتَّخِذَ بَعۡضُنَا بَعۡضًا اَرۡبَابًا مِّنۡ دُوۡنِ اللّٰهِ ؕ فَاِنۡ تَوَلَّوۡا فَقُوۡلُوا اشۡهَدُوۡا بِاَنَّا مُسۡلِمُوۡنَ ○ (سورۃ آل عمران 65)

**అనువాదం:** నీవు ఇట్లనుము. ఓ గ్రంథమును పొందిన ప్రజలారా ! మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాదించము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము. మనలో ఎవరు కూడ అల్లాహ్ కాకుండా మరెవరిని ప్రభువుగా ఎన్నుకొనడు. ఈ విధముగా మీకును, మాకును సమానముగా వర్తించు కట్టుబాటు చేసుకొందుము రండు. వారు కాదన్నచో నీవు ఇట్లనుము. “ నిశ్చయముగామేము విశ్వాసులము. మీరు దీనికి సాక్షులు.

**(ఆలే ఇమ్రాన్: 65)**

اِنَّاۤ اَرۡسَلۡنٰكَ بِالۡحَقِّ بَشِيۡرًا وَّنَذِيۡرًا ؕ وَاِنۡ مِّنۡ اُمَّةٍ اِلَّا خَلَا فِيۡهَا نَذِيۡرٌ ○ (سورۃ الفاطر 25)

**అనువాదం:** మేము నిన్ను నిశ్చయముగా సత్యముతో, భయపెట్టు వానిగా, శుభవార్తను అందించు వానిగా చేసి పంపితిమి. ప్రతి జాతిలో తప్పక భయపెట్టువాడు ఒకడు వచ్చి యున్నాడు

**(ఫాతిర్: 25)**

## فَضۡلًا مِّنَ اللّٰهِ وَنِعۡمَةً ؕ وَاللّٰهُ عَلِيۡمٌ حَكِيۡمٌ ○

**అనువాదం:** అల్లాహ్ వైపు నుండి ఇదొక గొప్ప అనుగ్రహము, వరము. అల్లాహ్ సర్వజ్ఞుడు. చాలా వివేక వంతుడు.

**(హుజురాత్ :9)**

اِنَّ اللّٰهَ يَاۡمُرُ بِالۡعَدۡلِ وَالۡاِحۡسَانِ وَاِيۡتَآىِٔ ذِى الۡقُرۡبٰى وَيَنۡهٰى عَنِ الۡفَحۡشَآءِ وَالۡمُنۡكَرِ وَالۡبَغۡىِ ۚ يَعِظُكُمۡ لَعَلَّكُمۡ تَذَكَّرُوۡنَ ○ (سورۃ النحل 91)

**అనువాదం:** నిశ్చయముగా అల్లాహ్ న్యాయము, మేలు, బంధు మిత్రులకు చేయునట్టి సహాయము, చేయవలెనని ఆదేశించును. సిగ్గు మాలిన, పనికి మాలిన మాటలు, తిరుగుబాటు తనం నుండి ఆపును. మీరు గుణ పాఠము పొందవలెనని మీకు అతడు ఉపదేశించును. **(నహల్: 91)**

اِنَّ اللّٰهَ يَاۡمُرُكُمۡ اَنۡ تُؤَدُّوا الۡاَمٰنٰتِ اِلٰٓى اَهۡلِهَا ۙ وَاِذَا حَكَمۡتُمۡ بَيۡنَ النَّاسِ اَنۡ تَحۡكُمُوۡا بِالۡعَدۡلِ ؕ اِنَّ اللّٰهَ نِعِمَّا يَعِظُكُمۡ بِهٖ ؕ اِنَّ اللّٰهَ كَانَ سَمِيۡعًۢا بَصِيۡرًا ○ (سورۃ النساء 59)

**అనువాదం:** మీరు న్యాసములను వాటి హక్కుదారులకు అందజే యవలెనని నిశ్చయముగా అల్లాహ్ మీకు ఆజ్ఞాపించును. మీరు రాజ్యమేలు నప్పుడు న్యాయబద్ధముగా రాజ్యమేలుము. అల్లాహ్ మీకు ఉపదేశించినది నిశ్చయముగా చాలా ఉత్తమమైనది. అల్లాహ్ నిశ్చయముగా సర్వ శ్రావణ సమర్థుడు, సర్వ సాక్షి. **(నిసా:59)**

## సకల జీవములన్నియు అల్లాహ్ సృష్టి మూలములే.

**తమ కుటుంబీకులతో విశిష్టముగా వ్యవహరించువారే అల్లాహ్‌కు అందరి కంటే ఎక్కువ ప్రియమైనవారు.**

عَنْ اَبِیْ نَضْرَۃَ حَدَّثَنِیْ مَنْ سَمِعَ خُطْبَۃَ رَسُوْلِ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ فِیْ وَسْطِ اَیَّامِ التَّشْرِیْقِ فَقَالَ یَا اَیُّھَا النَّاسُ اَلَا اِنَّ رَبَّکُمْ وَاحِدٌ وَاِنَّ اَبَاکُمْ وَاحِدٌ ، اَلَا لَا فَضْلَ لِعَرَبِیٍّ عَلٰی عَجَمِیٍّ وَلَا لِعَجَمِیٍّ عَلٰی عَرَبِیٍّ وَلَا لِاَحْمَرَ عَلٰی اَسْوَدَ وَلَا لِاَسْوَدَ عَلٰی اَحْمَرَ اِلَّا بِالتَّقْوٰی اَبَلَّغْتُ ؟ قَالُوْا بَلَّغَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ -

ثُمَّ قَالَ : اَیُّ یَوْمٍ ھٰذَا ؟ قَالُوْا : یَوْمٌ حَرَامٌ ، قَالَ : اَیُّ شَھْرٍ ھٰذَا ؟ قَالُوْا : شَھْرٌ حَرَامٌ، قَالَ : ثُمَّ اَیُّ بَلَدٍ ھٰذَا؟ قَالُوْا: بَلَدٌ حَرَامٌ، قَالَ : فَاِنَّ اللّٰہَ قَدْ حَرَّمَ بَیْنَکُمْ دِمَاءَ کُمْ وَاَمْوَالَکُمْ، قَالَ : وَلَا اَدْرِیْ، قَالَ اَوْ بَلَدَ کُمْ ھٰذَا - اَبَلَّغْتُ ؟ قَالُوْا : بَلَّغَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ قَالَ : لِیُبَلِّغِ الشَّاھِدُ الْغَائِبَ-

అబూ నజ్‌ర రజి ఇలా ఉల్లేఖించారు. ప్రవక్త (స) మినా రోజున ప్రసంగించిన హజ్జతుల్ విదా ప్రసంగంను ప్రవక్త (స) నోటి నుండి విన్న వ్యక్తి నాతో ఇలా అన్నాడు. ప్రవక్త (స) తమ ప్రసంగంలో ఇలా అన్నారు. ఓ ప్రజలారా! మీ సృష్టికర్త ఒక్కడే. మీ తండ్రి కూడ ఒక్కడే. ఒక అరబ్బుడికి ఏ అరబ్బేతరుడిపై, ఏ అరబ్బేతరుడికి ఒక అరబ్బుడిపై మరియు ఒక ఎరుపు లేదా తెలుపు రంగు వ్యక్తికి, ఏ నలుపు వ్యక్తిపై, ఏ నలుపు రంగు వ్యక్తికి ఒక ఎరుపు లేదా తెలుపు రంగు వ్యక్తిపై ఎలాంటి ప్రాధాన్యత లేదని గుర్తుంచుకోండి. అం నిష్ఠాపరత మరియు సామర్థ్యముల పరంగా ప్రత్యేకత మరియు ప్రాధాన్యత ఉండును. ఇంతటి ముఖ్యమైన సందేశాన్ని నేను మీకు చేరవేసినానా?. అందుకు ప్రజలు (బిగ్గరగా) హాం అల్లాహ్ ప్రవక్త ఈ సత్య సందేశాన్ని ఎంతో ఉత్తమముగా చేరవేశారు అని విన్నవించుకున్నారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇది ఏ రోజు? అని అడిగారు. అందుకు ప్రజలు (హజ్ రోజుల కారణంగా) చాలా ప్రత్యేకమైన రోజు అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇది ఏ మాసం? అని అడిగారు. అందుకు ప్రజలు ఇది ( జుల్ హజ్జాకు చెందిన) చాలా పవిత్రమైన మాసం అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇది ఏ నగరం? అని అడిగారు. అందుకు ప్రజలు ముక్త కంఠముతో (మక్కా) చాలా పవిత్రమైన నగరం అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ప్రవక్త (స) ఇలా అన్నారు. మీ ప్రాణాలు, మీ సంపద (ప్రవక్త (స) మీ గౌరవమర్యాదలు అని పలికారో లేదో కథకుడికి గుర్తులేదు) ఏ విధముగానైతే ఈ రోజు, ఈ మాసం, ఈ నగరం ప్రవితమైనవో అదే విధముగా పవిత్రమైనవి, గౌరవప్రదమైనవి. (అనగా ఏ విధముగానైతే మీరు వీటిని అవమానించాలని భావించరో అదే విధముగా ప్రజల ప్రాణాలు, సంపద, గౌరవ మర్యాదలను అవమానించడం సరి కాదు. ఆ తరువాత ప్రవక్త (స) ఇంతటి ముఖ్యమైన సందేశాన్ని నేను మీకు చేరవేసినానా? అని ప్రశ్నించారు. అందుకు ప్రజలు, అవును అల్లాహ్ ప్రవక్త (స) సందేశం మొత్తాన్ని చేరవేశారు అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ప్రవక్త (స) ఇక్కడ ఉన్నవారు, ఇక్కడ లేని వారి వరకు ఈ సందేశాన్ని చేరవేయండి అని అన్నారు.

**(మస్నద్ అహ్మద్ సంపుటి 5, పుట 411, మస్నద్ అహ్మద్ సంపుటి 1, పేజి 230 ఇబ్నే అబ్బాస్ రజి)(సేకరణ హదీఖతు స్వాలిహీన్, కూర్పు మలిక్ సైఫుర్రహ్మాన్ సాహెబ్, హదీస్ 704)**

عَنِ ابْنِ عُمَرَ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّم : لَا تَحَاسَدُوْا وَلَا تَنَاجَشُوْا وَلَا تَبَاغَضُوْا وَلَا تَدَابَرُوْا وَلَا یَبِعْ بَعْضُکُمْ عَلٰی بَیْعِ بَعْضٍ ، وَکُوْنُوْا عِبَادَ اللّٰہِ اِخْوَانًا - اَلْمُسْلِمُ اَخُو الْمُسْلِمِ : لَا یَظْلِمُہٗ وَلَا یَحْقِرُہٗ وَلَا یَخْذُلُہٗ التَّقْوٰی ھٰھُنَا - وَیُشِیْرُ اِلٰی صَدْرِہٖ ثَلَاثَ مَرَّاتٍ بِحَسْبِ امْرِیءٍ مِّنَ الشَّرِّ اَنْ یَحْقِرَ اَخَاہُ الْمُسْلِمَ کُلُّ الْمُسْلِمِ عَلَی الْمُسْلِمِ حَرَامٌ دَمُہٗ وَمَالُہٗ وَعِرْضُہٗ-

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి ఇలాఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఒకరు మరొకరిని చూసి అసూయ చెందవద్దు. ఒకరు మరొకరికి నష్టం కల్గించడం కోసం ధరలను పెంచకూడదు. ఒకరితో మరొకరు ఈర్ష్య పడకూడదు. ఒకరి మరొకరి పట్ల ముఖం చాటు చేసుకోవద్దు. అనగా సత్సంబంధాలను పాడు చేసుకోవద్దు. పోటి పడుతూ కొనుగోలు చేయవద్దు. నిజానికి అల్లాహ్ తాలా దాసులు పరస్పరం సోదరుల వలే జీవించవలెను. ముసల్మానుడు తన సోదరుడిపై దౌర్జన్యానికి పాల్పడడు. అతనిని అవమానించడు. అతనిని కించపర్చడు, అతనిని నాశనం చేయడు. ప్రవక్త (స) తమ యదవైపు సైగ చేస్తూ ఇలా అన్నారు. నిష్ఠాపరత ఇక్కడ ఉంటుంది. పదాలను ప్రవక్త (స) మూడు సార్లు పలికారు. ఆ తరువాత ఇలా అన్నారు. మానవుడు దురదృష్టుడు అవడానికి తన ముస్లిం సోదరుడిని హీనంగా చూసే చర్య ఒక్కటే చాలు. ఒక ముసల్మానుడి రక్తం, సంపద, గౌరవ మర్యాదలు మరొ ముసల్మానుడికి నిషేదించబడినవి. అతడి కొరకు అవి గౌరవప్రదమైనవి.

**(ముస్లిం కితాబుల్ బిర్రు వ స్సిలతు. బాబ్ తహ్‌రీమ్ జులుముల్ ముస్లిము వ ఖజలహా)(సేకరణ హదీఖతు స్వాలిహీన్, కూర్పు మలిక్ సైఫుర్రహ్మాన్ సాహెబ్, హదీస్ 705)**

عَنْ سَھْلِ بْنِ سَعْدٍ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّم : اَنَا وَکَافِلُ الْیَتِیْمِ فِی الْجَنَّۃِ ھٰکَذَا وَاَشَارَ بِالسَّبَّابَۃِ وَالْوُسْطٰی وَفَرَّجَ بَیْنَھُمَا -

హజ్రత్ సుహైల్ బిన్ సఅద్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: నేను మరియు అనాథలను పోషించువారు స్వర్గంలో ఈ విధముగా కలిసి మెలసి ఉంటాము. ప్రవక్త (స) స్పష్టముగా తెలియజేయడం కోసం తమ చూపుడు ప్రేలును మరియు మధ్యప్రేలు మధ్య కొంత ఖాళిని చూపుతూ ఇలా అని అన్నారు.

**(బుఖారి, బాబ్ ఫజల్ మన్ యువ్విల్ యతీమన్)(సేకరణ: హదీఖతు స్వాలిహీన్, కూర్పు మలిక్ సైఫుర్రహ్మాన్ సాహెబ్, హదీస్ 712)**

عَنْ عَبْدِ اللّٰہِ بْنِ عُمَرَ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ : اَعْطُوا الْاَجِیْرَ اَجْرَہٗ قَبْلَ اَنْ یَّجِفَّ عَرَقُہٗ-

హజ్రత్ ఇబ్నేఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. కూలీలకు వారి చెమట ఆరకముందే అట్టి కూలి నగదును చెల్లించవలెను.

**(ఇబ్నే మాజ, కితాబు ర్రహూన్ బాబ్ అజర అల్ ఉజరఅ)(సేకరణ: హదీఖతు స్వాలిహీన్, కూర్పు మలిక్ సైఫుర్రహ్మాన్ సాహెబ్, హదీస్ 728)**

عَنْ اَبِیْ ھُرَیْرَۃَ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ : قَالَ رَسُوْلُ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ : قَالَ اللّٰہُ تَعَالٰی ثَلَاثَۃٌ أَنَا خَصْمُھُمْ یَوْمَ الْقِیَامَۃِ ، رَجُلٌ اَعْطٰی بِیْ ثُمَّ غَدَرَ وَرَجُلٌ بَاعَ حُرًّا فَأَکَلَ ثَمَنَہٗ وَرَجُلٌ اسْتَأْجَرَ اَجِیْرًا فَاسْتَوْفٰی مِنْہُ وَلَمْ یُعْطِہٖ اَجْرَہٗ -

హజ్రత్ అబూ హురైరహ్ రజి ఇలాఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా వివరించారు. అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు. ప్రళయదినమున ముగ్గురు వ్యక్తుల పట్ల నేను కఠినముగా వ్యవహరిస్తాను. ఒకరు నాపేరుపై ఒకరికి అభయాన్ని ఇచ్చి ఆ తరువాత మోసం, ద్రోహం చేయువ్యక్తి. మరొకరు ఒక స్వతంత్ర్య వ్యక్తిని పట్టుకోని వీధిలో విక్రయించి వచ్చిన సొమ్మును ఇంటికి తీసుకెళ్ళిన వ్యక్తి. మరొకరు ఒక వ్యక్తిని కూలికి పిలుచుకోని, పూర్తిగా పని చేయించుకోని, నిర్ణయిత కూలి చెల్లించకుండా ఉన్న వ్యక్తి.

**(బుఖారి కితాబుల్ బుయూ, బాబ్ ఇస్మ్ మన్ బాఅ హుర్రన్ వ ఇబ్నే మాజా) (సేకరణ: హదీఖతు స్వాలిహీన్, కూర్పు మలిక్ సైఫుర్రహ్మాన్ సాహెబ్, హదీస్ 728)**

عَنِ ابْنِ مَسْعُوْدٍ رَضِیَ اللّٰہُ عَنْہُ قَالَ : قَالَ رَجُلٌ لِرَسُوْلِ اللّٰہِ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ : کَیْفَ لِیْ اَنْ اَعْلَمَ اِذَا اَحْسَنْتُ اَوْ اِذَا اَسَأْتُ فَقَالَ النَّبِیُّ صَلَّی اللّٰہُ عَلَیْہِ وَسَلَّمَ اِذَا سَمِعْتَ جِیْرَانَکَ یَقُوْلُوْنَ : قَدْ اَحْسَنْتَ، فَقَدْ اَحْسَنْتَ وَاِذَا سَمِعْتَھُمْ یَقُوْلُوْنَ : قَدْ أَسَأْتَ، فَقَدْ اَسَأْتَ -

**(అనువాదం 11వ పేజి 2వ కాలంలో చదువగలరు. )**

# మానవులందరు ఏ జాతికి చెందిన వారైనను, ఏ స్థితికి చెందిన వారైనను మానవజాతి రీత్య అందరు ఒకే స్థాయిని కల్గియున్నారు.

## విశ్వప్రధాత హజ్రత్ ముహమ్మదే అరబి సల్లల్లాహు అలైహి వసల్లం గారి హజ్జతుల్ విదా ప్రసంగం. మానవ మనుగడకే గ్లోబల్ మ్యానిఫేస్టో

విశ్వప్రధాత హజ్రత్ ముహమ్మదే అరబి సల్లల్లాహు అలైహి వసల్లం ప్రస్థానం చేసిన 9 వ సం॥ హజ్ యాత్ర చేశారు. ఆరోజే ప్రవక్త (స)పై ఖుర్ఆన్ కరీంకు చెందిన ఈ సూక్తి **అల్ యౌమ అక్మల్తు లకుం దీనకుం వ అత్మమ్తు అలైకుం నిఅమతి వ రజీతూ లకుముల్ ఇస్లామ దీనా** (మాయిదా:4) అవతరించింది. అనగా ఈ రోజు నేను మీ కొరకు మీ ధర్మమును పరిపూర్ణం చేశాను. ఎన్ని అధ్యాత్మిక అనుగ్రహాలు దైవం నుండి దాసునిపై కురుస్తాయో వాటినన్నింటిని నేను మీ సమాజానికి అందించాను. మీ ధర్మం ప్రత్యేకించి అల్లాహ్ తాలా విధేయతకు కట్టుబడి ఉండాలని తీర్మాణించాను.

ఈ సూక్తిని ప్రవక్త (స) ప్రజలు హజ్కోసం సమావేశమయ్యే మజ్దుల్ఫా మైదానంలో ప్రజల ముందు ఎలుగెత్తి చదివి వినిపించారు. ఆ తరువాత ఈ క్రింది విశ్వాసభరితమైన ప్రసంగం చేశారు. ఈ ప్రసంగం మానవ మనుగడకే గ్లోబల్ మ్యానిఫేస్టోగా మరియు ప్రళయదినము వరకు సంజీవనిగా ఉపయోగపడుతుంది. ఇలా ప్రసంగించారు:

" ఓ ప్రజలారా! నా ప్రసంగాన్ని చాలా శ్రద్ధగా వినండి. ఎందుకనగా ఈ సంవత్సరం తరువాత నేను మరెప్పుడైన మీ మధ్యలో ఈ మైదానంలో నిలబడి ఏదైన ప్రసంగం చేస్తానో లేదో నాకు తెలియదు. మీ ప్రాణాలు, మీ సంపద విషయంలో ప్రళయం వరకు ఒకరు మరొకరిపై దాడులు చేసుకో కూదని అల్లాహ్ ప్రకటించాడు. అల్లాహ్ తాలా వారసత్వంలో ప్రతి వ్యక్తి కొరకు కొంత నిర్దేశిత భాగాన్ని నిర్ణయించాడు. కావున ఇతర వారసుల హక్కులకు భంగం కల్గించే ఏ వీలునామ ఆమోధయోగ్యం కాదు. ఏ బాలుడు ఏ ఇంట్లో జన్మించుతే ఆ బాలుడు ఆ ఇంటి కుమారుడుగానే భావించబడును. ఒకవేళ ఎవరైన అక్రమ సంబంధ నేపథ్యంతో ఆ బాలుడిని తన బాలుడిగా ప్రకటించినచో ప్రకటించు వ్యక్తి ధర్మశాస్త్ర శిక్షకు అర్హుడగును. ఏ వ్యక్తి అయినా మరొకరి తండ్రికి తాను వారసుడినని లేదా అన్యాయముగా ఇతరులను తన తండ్రి అని ప్రకటించుకున్నచో అతడిపై అల్లాహ్ మరియు అతని దేవదూతలు, మానవజాతి శాపనార్థాలు పడును. ఓ ప్రజలారా! మీ భార్యలపై మీకు చెందిన కొన్ని హక్కులున్నాయి. మీపై మీ భార్యలకు చెందిన కొన్ని హక్కులున్నాయి. భార్యలపై ఉన్న భర్తల హక్కులేవనగా, వారు (భార్యలు) గౌరవప్రదమైన జీవితాన్ని జీవించవలెను. సమాజంలో భర్తలకు తలవంపులు తెచ్చునట్టి నీచమైన నడవడికను అనుకరించకూడదు. ఒకవేళ వారు అలా అనుకరించినచో మీరు ( ఖుర్ఆన్ కరీం మార్గదర్శకం ప్రకారంగా, ముందుగా నిజనిర్ధారణ జరిపి, ఆ తరువాత న్యాయస్థానాల తీర్పు తరువాత ) వారిని శిక్షించవచ్చును. కాని అందులో కూడ కఠినముగా వ్యవహరించకూడదు. ఒకవేళ వారు (మీ భార్యలు) కుటుంబానికి, భర్తకు తలవంపులు ఆపాదించు నట్టి అన్ని అనుచిత నడవడికల నుండి దూరమున్నచో, మీ బాధ్యత ఏమిటనగా, మీరు మీ శక్తి సామర్థ్యం మేరకు వారికి నిత్యవసర సామాగ్రిని, దుస్తువులను సమకూర్చుము. మరల గుర్తుంచుకొనుడు. మీరు ఎల్లప్పుడు మీ భార్యలతో సత్ప్రవర్తనతో వ్యవహరించుడు. ఎందుకనగా వారి బరువు బాధ్యతలను అల్లాహ్ తాలా మీకు అప్పగించాడు. మహిళలు బలహీన స్వభావాన్ని కల్గి యుంటారు. వారు తమ హక్కులను తాముగా కాపాడుకోలేరు. మీరు వారిని వివాహం చేసుకున్నందున అల్లాహ్ తాలా వారి హక్కులకు మిమ్ములను పూచికత్తులుగా నిర్ణయించాడు. మరియు దేవుని సృష్టి ధర్మంను అనుసరించే మీరు వారిని మీ ఇంటికి తెచ్చుకున్నారు. (కావున దేవుడు నిర్ణయించిన పూచికత్తు విషయంను చులకనగా చూడకుము. ఎల్లప్పుడు మహిళల హక్కులను చెల్లించు ఆలోచననే కల్గియుండుము) ఓ ప్రజలారా! మీ వద్ద ఇప్పటికి కొంత మంది యుద్ధ ఖైదీలున్నారు. నేను మీకు చేయు హితోపదేశం ఏమిటనగా, మీరు ప్రీతితో భుజించు అహారమునే వారికి వడ్డించుము. మీరు ధరించు వస్త్రములను పోలినవాటినే వారికి ధరించుటకు ఇవ్వుము. ఒకవేళ వారు ఏదైన చేయరాని తప్పు చేసినచో, నీవు వారిని క్షమించలేక పోయినచో వారిని ఇతరులకైన విక్రయించుము. ఎందుకనగా వారు కూడ దేవుని ప్రాణిలే. వారిని హింసించడం ఎట్టి పరిస్థితులలో సరికాదు. ఓ ప్రజలారా! నేను మీకు తెల్పుచున్న విషయాలను శ్రద్ధగా వినండి!. వాటిని చాలా బాగా గుర్తుపెట్టుకోండి. ఒక ముసల్మాను మరొక ముసల్మానుడికి సోదరుడు. మీరందరు ఒకే స్థాయికి చెందినవారు. మీ మానవులందరు ఏ జాతికి చెందినవారైనను, ఏ స్థితికి చెందిన వారైనను మానవజాతి రీత్య మీరందరు ఒకే స్థాయిని కల్గియున్నారు. ఇలా తెల్పుచూ ప్రవక్త (స) తమ రెండు చేతులను పైకి ఎత్తారు. రెండు చేతుల వ్రేళ్ళను కలిపారు. ఆపై ఇలా అన్నారు. ఏ విధముగానైతే ఈ రెండు చేతుల వ్రేళ్ళు పరస్పరం సమానంగా ఉన్నాయో అదే విధముగా మానవజాతికి చెందిన మీరు పరస్పరం సమానులే. మీలో ఎవరికి ఒకరు మరొకరిపై ప్రాధాన్యతను గాని, ప్రత్యేకతను గాని వ్యక్తపర్చుకునే హక్కు లేదు. మీరు పరస్పరం సోదరుల వంటి వారు. మరల ఇలా అన్నారు. ఇది ఏ మాసమో మీలో ఎవరికైన తెలుసా?, ఇది ఏ ప్రాంతమో మీలో ఎవరికైన తెలుసా?, ఇది ఏ రోజో మీలో ఎవరికైన తెలుసా?. ప్రజలు ఇలా సమాధానం ఇచ్చారు. తెలుసు. ఇది పవిత్రమైన మాసం, ఇది పవిత్రమైన ప్రాంతం. ఇది హజ్జ యొక్క రోజు. ప్రతి సమాధానంపై రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అనేవారు. ఏ విధముగానైతే ఈ మాసం పవిత్రమైనదో, ఏ విధముగానైతే ఈ ప్రాంతం పవిత్రమైనదో, ఏ విధముగానైతే ఈ రోజు పవిత్రమైనదో అదే విధముగా అల్లాహ్ తాలా ప్రతి మానవుని ప్రాణం మరియు అతని సంపదను పవిత్రముగా నిర్ధారించాడు. ఏ విధముగానైతే ఈ మాసంను, ఈ ప్రాంతంను, ఈ రోజును అవమానపర్చడం అధర్మమో, అదే విధముగా ఒకరి ప్రాణాలపై, ఒకరి సంపదపై దాడి చేయుట కూడ అధర్మమే. ఈ ఆదేశం కేవలం ఈ రోజు కొరకు, రేపటి కొరకే కాదు. నిజానికి మీరు దేవున్ని కలుసుకొను రోజు వరకు వర్తించును. మరల ఇలా తెలిపారు. నేను ఈ రోజు మీకు తెల్పిన విషయాలను ప్రపంచ నలువైపుల వరకు చేరవేయుము. ఎందుకనగా ఈ రోజు నా నుండి వింటున్న ఈ ప్రజల కంటే నా నుండి వినని ఆ ప్రజలే (బహుశ) వీటిపై ఎక్కువగా ఆచరించగలరేమో!."**(దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, పేజి 227-229)**

**ఖుర్ఆన్ కరీం ప్రేమ, అభిమానం, శాంతి, సామరస్యతలతో కూడిన బోధనలను బోధిస్తుంది.**

**ఒకవేళ ఏ చర్చినైన లేదా మరేదైన ప్రార్థన మంధిరాన్ని కాపాడవలసి వచ్చినచో వారు మమ్ములను తమకు తోడుగా నీడగా నిలబడడంను చూస్తుంటారు.**

**ఒకవేళ విశృతముగా వినాశనంను వ్యాపింపజేయునట్టి ఈ పరమాణు ఆయుధాలు ఒక్కసారిగా పేలిపోయినచో భవిష్యత్తు తరాల వారు మన ఈ తప్పిదాన్ని ఎన్నడు క్షమించరు.**

**కారణం**

**మనం వారికి అంగవైకల్యాన్ని, అవిటి తనాన్ని బహుమతిగా ఇచ్చిన వారమవుతాము.**

**మీరు ప్రపంచంలో ఒక నమ్మకమైన స్థానంలో ఉన్నారు. అందుకే నేను మీతో విన్నవించునదేమనగా, దేవుడు స్థిరపర్చిన ప్రకృతి సమతుల్యం మరియు సామరస్యతలలో ఆటంకంగా ఏర్పడి చాలా వేగంగా ప్రపంచ వినాశనం వైపు వెళ్ళుతున్నారని మిగిలిన ప్రపంచానికి మీరు కూడ తెలియ జేయండి.**

## క్రైస్తవుల ప్రపంచ ఆధ్యాత్మిక గురువు పోప్ గారికి అంతర్జాతియ్య అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారి ఆందోళనకరమైన లేఖ.

## ప్రపంచ సంక్షోభం మరియు శాంతి మార్గం నుండి సేకరించిన ఉపదేశం.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ప్రస్తుత ఇమాం సయ్యిదినా హజ్రత్ అఖ్దస్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యద హుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఖలీఫాగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ప్రపంచాన్ని వినాశనం నుండి కాపాడాలనే చింతనలో ఉన్నారు. ఇందుకోసమే వారు ప్రపంచపు అగ్రదేశాల పార్లమెంట్‌లలో భవిష్యత్తుకు చెందిన భయంకరమైన ఆపదలను గూర్చి, నిరంతరం ఆవేదనతో కూడిన తమ ఆధ్యాత్మిక ప్రసంగాలతో హెచ్చరిస్తూ వస్తున్నారు. ప్రపంచ నాయకులకు "సువర్ణమైన ఇస్లామీయ బోధనలతో అలంకరించిన తమ లేఖల ద్వారా రాబోయే భయంకరమైన రోజులను దృష్టియందుంచుకొని వారు తమ తమ పరిధిలో ప్రపంచ శాంతికి చెందిన ప్రయత్నాలను వేగవంతం చేయాలని శ్రద్ధ కల్పిస్తున్నారు.

వారు ఈ ప్రసంగాలను ఇంగ్లాండ్ పార్లమెంట్ భవనంలో, మిలటరి హెడ్ క్వార్టర్ జర్మనీ, కాప్టిల్ హిల్ వాషింగ్‌టన్, డిసి అమెరికా, యూరోపియన్ పార్లమెంట్ భవనాలలో, న్యూజిలాండ్ నేషనల్ పార్లమెంట్ భవనంలో, డచ్ నేషనల్ పార్లమెంట్ భవనంలో ప్రసంగించారు. అదే విధముగా అనేక శాంతిస్థాపిత సమావేశాలలో కూడ తమ అమూల్యమైన ప్రసంగాలను ప్రసంగించారు. అంతేగాకుండా అనేక మంది ప్రపంచ మార్గదర్శకులకు ప్రపంచ శాంతి స్థాపనలో పాలుపంచుకోవాలని ఆహ్వానిస్తూ లేఖలు వ్రాసారు. వారిలో ఇజ్రాయిల్ ప్రధానమంతి, ఈరాన్ రాష్ట్రపతి, అమెరికా సంయుక్త రాష్ట్రాల రాష్ట్రపతి, సౌదీఅరేబియా చక్రవర్తి, చైనా ప్రధాన మంత్రి, ఇంగ్లాండ్ ప్రధాన మంత్రి, జర్మనీ చాన్సలర్, బ్రిటిష్ రాజకుమారి, ఫ్రాన్స్ అధ్యక్షులు, రష్యా అధ్యక్షులు, పోప్ బెనడిక్ట్ 16 లు ఉన్నారు.

వాటిలో హుజూర్ గారు 2011లో క్రైస్తవుల ఆధ్యాత్మిక గురువు అయినా పోప్ బెనడిక్ట్ 16కు వ్రాసిన లేఖ మొత్తాన్ని బదర్ పాఠకుల ప్రయోజనార్థం కోసం ఇక్కడ పేర్కొనడం జరుగుతుంది. ఈ లేఖను చదవడం ద్వార అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం గారు నాటి నుండే రాబోయే భయంకరమైన ప్రపంచ వినాశనం గూర్చి హెచ్చరిస్తూ వస్తున్నారని అర్థమవుతుంది. నాడు మిగిలిన ప్రపంచ నాయకులు దీని ప్రాధాన్యతను గూర్చి అవగాహన రహితముగా ఉన్నారు. పైగా ఈ పిలుపును అసందర్భ పిలుపుగా భావించుకునేవారు. కాని ఈ రోజు మనం ఆ లేఖను మరల ప్రచురించు భాగ్యంను పొందునాటికి, ప్రపంచీకులు అట్టి వినాశనం తమకు అతి సమీపంలో ఉన్నదని తెలుసుకున్నారు.

కావున నేటికైన ఆ ఆధ్యాత్మిక పిలుపు వైపు శ్రద్ధను చూపుతూ, ప్రతి మానవుడు ప్రత్యేకించి, ప్రతి అహ్మదీయుడు తమ తమ పరిధిలో ఈ వినాశనంకు చెందిన భయంకరమైన ప్రభావాలను గూర్చి తెలియజేయవలసిన అవసరం ఎంతైన ఉన్నది. అంతేగాకా హుజూర్ అన్వర్ పదాలలో " మానవ జాతి తమ సృష్టికర్తను గుర్తించాలి" అనే సందేశాన్ని చేరవేసినచో ఈ ప్రయత్నమే మానవజాతి రక్షణకు పూచికత్తుగా నిలుస్తుంది.

**(లేఖ ప్రక్క పేజిలో గలదు)**

## గౌరవనీయులైన పోప్ బెనెడిక్ట్ 16 గారికి అహ్మదియ్య ముస్లింజమాఅత్ ఇమాం హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ వ్రాసిన లేఖ.

గౌరవనీయులైన పోప్ బెనెడిక్ట్ 16 గారికి.

సర్వశక్తివంతుడైన అల్లాహ్ తన దయ మరియు ఆశీస్సులను సదా మీపై కురిపించాలని నా ప్రార్థన. ప్రపంచ వ్యాప్త అహ్మదియ్య ముస్లిం సమాజము అధిపతిగా గౌరవనీయులైన పోప్ వారికి పవిత్ర ఖుర్ఆన్ యొక్క సందేశమును అందిస్తున్నాను. ఓ గ్రంథము ప్రజలారా! మాకు మరియు మీకు మధ్య సమానముగా ఉన్న ఈ పదము వైపుకు రండి. అది, మనం అల్లాహ్‌ను తప్ప మరొకరిని పూజించకూడదు. అతనికి మరొకదానిని భాగస్వామిగా చేయకూడదు. మనలో ఎవరు కూడ అల్లాహ్‌ను కాదని మరొకరిని దైవంగా భావించకూడదు.

నేడు ఇస్లాం ప్రపంచంలోని అందరి నోళ్లలోను నానుతున్నది. పదే పదే అసత్య ఆరోపణలకు గురి అవుతూ వస్తుంది. వాస్తవానికి ఇస్లాం యొక్క నిజమైన బోధనలను అధ్యాయణం చేయకుండానే ఇలాంటి అసత్య ఆరోపణలు చేస్తున్నారు. దురదృష్టవశాత్తు కొన్ని ముస్లింల సంస్థలు కేవలం తమ స్వార్థ ప్రయోజనాల కొసమే ఇస్లాంను పూర్తిగా తప్పుడు కోణంలో ప్రవేశ పెట్టుతున్నాయి. అందువలన పాశ్చాత్య మరియు ముస్లిమేతర దేశాల ప్రజల హృదయాలలో ముస్లింల పట్ల అపనమ్మకం చాలా తీవ్రముగా పెరిగిపోతుంది. అంతేగాకుండా గొప్ప గొప్ప విద్యావంతులు కూడ ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంపై నిరాధరమైన ఆరోపణలు చేస్తున్నారు.

మానవత విలవలను స్థాపించడం, మనిషిని దేవుడికి చేరువ చేయడమే అన్ని మతాల ఉద్దేశము. ఏ మత స్థాపకుడు కూడ ఇతరుల హక్కులను కాలరాయమని, వారి పట్ల క్రూరంగా వ్యవహరించమని తమ శిష్యులకు ఎప్పుడు బోధించలేదు. కావున సల్ప సంఖ్యలో ఉన్నటు వంటి ఒక ముస్లిం సంస్థ తప్పుడు చర్యలను సాకుగా చేసుకొని ఇస్లాం మరియు ఇస్లాం స్థాపకుడిపై ఆరోపణలు సంధించడం ఏ మాత్రం సమంజసం కాదు. అన్ని మతాల స్థాపకులను, ప్రవక్తలను గౌరవించాలని ఇస్లాం మనకు నేర్పిస్తుంది. అందువలన ఒక ముసల్మానుడికి ప్రవక్తలందరిని, అందులోను హజ్రత్ ఈసా అలైహిస్సలాంను విశ్వసించడం తప్పకుండా అవసరం. హజ్రత్ ఈసా అలైహిస్సలాంను గూర్చి బైబిల్ మరియు ఖుర్ఆన్‌లో కూడ పొందు పర్చడం జరిగింది. మేము హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం గారి విధేయత గల శిష్యులం. అందువలన మన ప్రియతమ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడులు చేయడం వలన మాకు తీవ్రమైన బాధ మరియు దు:ఖం కల్గుతుంది. కాని అందుకు సమాధానంగా మేము ప్రపంచానికి ప్రవక్త (స) గారి ఆదర్శప్రాయమైన జీవనాన్ని తెలియజేయు కార్యక్రమాలను చేపడుతాము. ఖుర్ఆన్ కరీం యొక్క అందమైన బోధనలను ప్రపంచానికి గతంలో కంటే ఎక్కువగా తెలియజేయుచున్నాము.

ఒకవేళ ఏవ్యక్తిఅయినా ఏదైన గ్రంథమువైపు తనను తాను ఆపాదించు కున్న తరువాత అట్టి బోధనలను సరైన పద్ధతిలో ఆచరించనిచో అది ఆ వ్యక్తి తప్పిదము అవుతుంది కాని బోధనలది కాదు. ఇస్లాం యొక్క పదం అర్థమే, ప్రేమ, శాంతి, సామరస్యత. " ధర్మం విషయంలో ఎలాంటి బలవంతం లేదు. " అనునది ఖుర్ఆన్ యొక్క స్పష్టమైన ఆదేశం. ప్రారంభం నుండి ముగింపు వరకు ఖుర్ఆన్‌లో ప్రేమ, ఆప్యాయత, శాంతి, సామరస్యములే నిండియున్నాయి. నిష్ఠాపరతను అనుసరించని వారు అల్లాహ్ నుండి దూరమవుతారని ఖుర్ఆన్ పదే పదే తెలియజేస్తుంది. అందుకే ఒకవేళ ఎవరైన ఇస్లాంను ఉగ్రవాద, తీవ్రవాద, రక్తపాత బోధనల ధర్మంగా చిత్రీకరించినచో, అట్టి చిత్రీకరణకు ఇస్లాం వాస్తవికతకు ఎలాంటి సంబంధం లేదు.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్వచ్ఛమైన ఇస్లాంకు కట్టుబడి ఉన్నది. కేవలం అల్లాహ్ ప్రీతికొరకుమాత్రమే సేవ చేస్తుంది. ఒకవేళ ఏదేని చర్చికి గాని, మరేదైన ప్రార్థనస్థలానికిగాని రక్షణ కావలసివచ్చినచో మమ్ములను మీకు తోడుగా, నీడగా చూసెదరు. ఒకవేళ మా మస్జిద్‌ల నుండి ఏదైన సందేశం వెలువడుచున్నదో అది కేవలం అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు, అల్లాహ్ అందరి కంటే గొప్పవాడు, అతడు తప్ప మరొకరు ఆరాధనకు అర్హుడు కాదు, ముహమ్మద్‌సల్లల్లాహు అలైహి వసల్లం అతని ప్రవక్త అని మాత్రమే వెలువడు తుంది.

ప్రపంచశాంతికి విఘాతం కల్గుటకు గల ప్రధాన కారణం కొందరు తమను తాము మేధావులు, విద్యావంతులు, స్వతంత్రభావజాలం కల్గిన వారిగా భావించుకోవడం. అందువలన వారికి ధార్మిక స్థాపకులను కించపరిచే, అవమానపరిచే హక్కు ఉందని భావిస్తున్నారు. సామాజిక శాంతి సామరస్యతల కోసం ప్రతి ఒక్క వ్యక్తి అన్ని రకాల చెడు భావనలను తమ మనస్సులో నుండి తొలిగించుకోని, భరించగల సామర్థ్యాన్ని పెంచుకోవడం చాల అవసరం. ప్రతి ఒక్కరు ఇతరుల ప్రవక్తల గౌరవమర్యాదలను కాపాడు కోవడం కోసం తోడుగా నిలబడవలసిన అవసరం ఉన్నది. ప్రపంచం ఆందోళన, అలజడులతో నిండియున్నది కావున ప్రేమా, అభిమానంతో కూడిన వాతరవణాన్ని నెలకొల్పడాన్ని ఆశిస్తుంది. కావున మనం మన పరిసరాలలో పరస్పరం సోదరభావంను మరియు ప్రేమానురాగాలను వ్యాపింపజేయవలసి యున్నది. మనం పూర్వం కంటే ఎక్కువగా మత సామరస్యంతో జీవించడంను అలవర్చుకోవలెను. మానవ విలువలను కాపాడుటకు ప్రాధాన్యతను ఇవ్వవలెను.

నేటి కాలంలో ప్రపంచంలో చిన్నతరహా యుద్ధాలు కొనసాగు తున్నాయి. మరోవైపు అగ్రరాజ్యాలు ప్రపంచ శాంతి కోసం ప్రయత్నిస్తున్నట్లుగా ప్రకటనలు చేస్తున్నాయి. తద్వారా వారు బయటికి ఒకటి చెబుతున్నారు. కాని వారి అంతర్గత ఉద్దేశాలు వేరుగా ఉన్నయనే విషయం ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది. అందుకోసమే వారు రహస్యముగా తమ గోప్యవ్యూహాలను ఆచరింపజేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమేనా? అనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది.

చాలా బాధకరమైన విషయమేమనగా, ఒకవేళ మనం ప్రపంచ పరిస్థితులను క్షుణ్ణముగా అధ్యాయణం చేసినచో మరొక ప్రపంచ యుద్ధానికి పునాధులు వేయబడ్డాయి అనే విషయం అర్థం మవుతుంది. ఒకవేళ రెండవ ప్రపంచ యుద్ధం తరువాత న్యాయం, ధర్మంను పాటించినచో నేడు ప్రపంచ పరిస్థితి ఇలా ఉండేది కాదు. అందువలనే ఈ ప్రపంచం మరొకసారి అగ్నికి ఆహుతి కావలసి వస్తుంది. అనేక దేశాల వద్ద పరమాణు ఆయుధాలు ఉన్నందు వలన ఇతర దేశాలకు ఈర్ష్య, ద్వేషాలు పెరిగిపోతున్నాయి. ఫలితముగా ప్రపంచం వినాశనపు అంచుకు చేరుకున్నది. సుదూర ప్రాంతాలను నాశనం చేయునట్టి ఈ ఆయుధాలు పేలిపోయినచో రాబోవు తరాలవారు మన తప్పిదాన్ని ఎన్నడు క్షమించరు. ఎందుకనగా వారికి అవిటితనం, అంగవైకల్యాన్ని బహుమానంగా ఇచ్చినవారము అవుతాము. ఇప్పటికైన ప్రపంచీకులు సృష్టికర్త మరియు అతని దాసుల హక్కులను చెల్లించుటకు ఆసక్తిని చూపినచో ఈ వినాశనం నుండి బయటపడే అవకాశం ఉండును.

నా దృష్టిలో నేడు ప్రపంచాన్ని అభివృద్ధిలో నడిపించుటకు శ్రద్ధను చూపడానికి బదులు మనం ఈ ప్రపంచాన్ని వినాశనం నుండి రక్షించుటకు కావలసిన ప్రయత్నాలు చేయడం చాలా ముఖ్యం. అత్యవసరంగా చేయవలసిన పని ఏమిటనగా మానవ జాతి ముందుగా తమ సృష్టికర్తను గుర్తించాలి. ఎందుకనగా ఈ ఒక్క అంశమే మానవజాతి రక్షణకు పూచికత్తు అవుతుంది. లేనిచో ప్రపంచం చాలా వేగంగా వినాశనం వైపు పరుగెత్తుతుంది. ఒకవేళ నేడు మానవుడు నిజంగా శాంతి స్థాపనలో విజయాన్ని సాధించాలను కున్నచో, ఇతరుల లోపాలను వెదికే బదులు తనలో ఉన్న దుష్టత్వాలను దూరం చేసుకోవాలి. తనలో ఉన్న లోపాలను, బలహీనతలను దూరం చేసుకోని ఒక ఆదర్శమానవుడిగా నిలబడవలసి యున్నది. ఇతరుల పట్ల హద్దుమీరిన శత్రుత్వం, మానవ విలువలను నాశనం చేయునట్టి స్వభావం వంటివే ప్రపంచాన్ని వినాశనం వైపు తీసుకవెళ్ళుచున్నాయని నేను పదే పదే ప్రపంచీకులకు తెలియజేస్తూ వస్తున్నాను.

మీరు ప్రపంచంలో ఒక నమ్మకమైన స్థానంలో ఉన్నారు. అందుకే నేను మీతో విన్నవించునదేమనగా, దేవుడు స్థిరపర్చిన ప్రకృతి సమతుల్యం మరియు సామరస్యతలలో ఆటంకంగా ఏర్పడి చాలా వేగంగా ప్రపంచ వినాశనం వైపు వెళ్ళుతున్నారని మిగిలిన ప్రపంచానికి మీరు కూడ తెలియ జేయండి. ఈ సందేశాన్ని గతంలో కంటే విశ్వతముగా, ప్రత్యేముగా వ్యాపింప జేయవలసిన అవసరం ఎంతైన ఉన్నది.

ప్రపంచంలోని మతాలన్నింటికి మతసామరస్యమును, ప్రపంచ ప్రజలందరు ప్రేమాభిమానాలు మరియు సోదరభావంతో కూడిన స్ఫూర్తిని కల్పించవలసిన అవసరం ఉన్నది.

నేను చేయు ప్రార్థన ఏమినగా, మనం అందరం మన బాధ్యతలను అర్థం చేసుకుంటూ, ప్రపంచాన్ని శాంతి, సామరస్యతల నిలయంగా మార్చవలెను. మన సృష్టికర్తను గుర్తించుటలో మన ప్రయత్నం చేయవలెను. అల్లాహ్ తాలా మనందరిని వినాశనం నుండి కాపాడాలని మేము దుఆ చేస్తున్నాము, ఆకాంక్షిస్తున్నాము.

మీ శ్రేయోభిలాషి
**మిర్జా మస్రూర్ అహ్మద్.**
ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్.
అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం.
30-10-2011

# ప్రపంచ శాంతి, జాతి ఐక్యతలో మతం యొక్క సానుకూల పాత్ర:

**హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబేహ్ రహ్మ ప్రసంగం " ఇస్లాం మరియు నేటి కాలపు సమస్యలు" నుండి వాస్తవికతతో కూడిన ఉపదేశాలు.**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్(రాబేహ్ రహ్మ ఇలా తెలిపారు.

శాంతి స్థాపనలో మతం చాలా ప్రధానమైన పాత్రను పోషించాలి. వివిధ మతాలను, వర్గాలను అనుసరించేవారి మధ్య గల పొరపాట్లను దూరం చేయడం, ప్రజస్వామ్య విధానంను కొనసాగించడం, జీవించు, జీవింపజేయు అనే నినాదంను ఆచరింపజేయుటలో తన బాధ్యతను మతము నెరవేర్చవలసి యుండెను. కాని దురదృష్టవశాత్తు నేటి ప్రపంచంలో శాంతి స్థాపన కోసం మతం ఏ మాత్రమైన కృషి చేసిందా అని చూసినచో, అది చాలా తక్కువగా, నామమాత్రముగానే చేసిందని చెప్పవచ్చును. అందుకు భిన్నముగా అల్లరులు, రక్తపాతంను సృష్టించుటలో మతం నేడు కూడ చాలా పెద్ద బలాన్ని కల్గియున్నది. దు:ఖాన్ని, కష్టాన్ని కల్గించడంలో మతం యొక్క పాత్రను ఎన్నడు తక్కువగా భావించరాదు. మొత్తానికి ఒకవేళ మనం ఈ ప్రపంచంలో శాంతిని స్థాపించాలని కోరుకున్నచో ఈ వ్యవహారంలో ఉన్నటు వంటి అన్ని రకాల లోపాలను దూరం చేయవలసి ఉంటుంది. ఈ ప్రధాన సమస్యను పరిష్కరించకుండానే ప్రపంచ శాంతిని స్థాపించాలని చూసే కల అబసుపాలు కావడం తథ్యం. అంతర్గతముగా కూడ మత శక్తిని ప్రయోజనకరముగా ఉపయోగించుకోవచ్చును. ఒకే మతానికి చెందిన విశ్వాసుల మనో భావనల ద్వారా అదే మతానికి చెందిన మరి కొందరికి వ్యతిరేకులుగా చేయవచ్చును. వారిపై కష్టాల కొండలను పడవేయవచ్చును. ఇందుకు కారణం దురదృష్టవశాత్తు వారు అల్పసంఖ్యాకులుగా ఉండడమే.

ముసల్మానుల చరిత్ర మొత్తం ఇలాంటి భయంకరమైన, రూపాంతరమైన ఘటనలతోనే నిండి యున్నది. శాంతి, సామరస్యతల ధర్మమైన ఇస్లాంను కొంతమంది అమాయక ముసల్మానుల శాంతి, సామరస్యతలను నాశనం చేయడానికి వాడుకోవడం జరిగింది. ఆ పీడిత ప్రజలు నిస్సందేహముగా ముసల్మానులే కాని, వారి అభిమతం అధికులు వారికి ఆపాదించాలనుకున్న అభిమతం కాదు. స్వయముగా ముసల్మానులపైనే ఇస్లాం పేరుతో దౌర్జన్యం, దుర్మార్గం చేయబడిందని ఇస్లాం చరిత్ర ద్వార నిరూపితమవుతుంది. ఈ 14 వందల సంవత్సరాల కాలంలో ముసల్మానులు ముసల్మానులతో చేసిన యుద్ధాల కంటే ముసల్మానులు క్రైస్తవులతో చేసిన సిలువ యుద్ధాల సంఖ్య, తీవ్రత, పవిత్రత చాలా తక్కువ. ఈ విషాదం ఇంకా దాని ముగింపుకు చేరుకోలేదు. పాకిస్తాన్‌లో అహ్మదియ్యా ముస్లింలకు వ్యతిరేకముగా జరుగుతున్న ఘటనలు. అల్ప సంఖ్యాకులైన షియ్యా వారిపై జరుగుతున్న రోజువారి ఘటనలు, అట్టి చేదు వాస్తవాల పట్ల మన ఆసక్తిని ఆకర్షించుటకు చాలును. దశబ్దాలకు పూర్వమే అంతం కావలసిన ఈ దుష్టత్వపు సమస్య నేటికి అలాగే ఉన్నదని ఆయా ఘటనలు హెచ్చరిస్తున్నాయి.

క్రైస్తవులు కూడ స్వయముగా క్రైస్తవులపై దౌర్జన్యం చేశారు. ఒకవేళ యూరప్, అమెరికాల చారిత్రక పుటలలో మతపరమైన దాష్టిక, దౌర్జన్యపు ఘటనలు కాలం గడిచిపోవడం వలన మేదస్సులో నుండి కనుమరుగైనచో కేవలం ఐర్లాండ్‌లో కొనసాగిన ధార్మిక, రాజకీయ అల్లరులపై ఒక్కసారి దృష్టి కేంద్రీకరించినచో సరిపోతుంది. ఇతర ఖండాలలో కూడ క్రైస్తవ మతానికి చెందిన అంతర్గత వర్గపోరు రహస్య ఘట్టాలు కూడ ఉన్నాయి. వాస్తవానికి ఆయా ప్రాంతాలు నేటికి ఇతర కారణాలతో తగాద పడడం, పోట్లాడుకోవడం వంటివి చేస్తున్నాయి. భారత దేశంలో హిందూ ముస్లింల అల్లరులు, నైజీరియాలో క్రైస్తవులు, ముసల్మానుల మధ్య నెలకొన్న తగాదలు, మధ్య ఆసియాలో యూదులు ముసల్మానుల మధ్య కొనసాగుతున్న యుద్ధాలు మరియు యూదులు, నస్రానీయుల సున్నితమైన, భావోద్వేగమైన ఆర్థిక, రాజకీయ అనుబంధాలు, వాటి విరుగుడుకు చెందిన అంతర్గత ఆందోళనలు నిజానికి ఆయా రహస్యమయమైన ఆపదలనే సూచిస్తున్నాయి. ఈ ప్రమాద ఘంటికలు ధార్మిక ప్రపంచంలో లావ వెదజల్లునట్టి అగ్ని పర్వతాల వలే సిద్ధముగా ఉన్నాయి. అవి ఏ క్షణంలోనైన పగిలిపోవచ్చును. మేధావులకు ఈ సమస్యలను పరిష్కరించు ప్రాధాన్యతను గూర్చి చాలా స్పష్టత ఉన్నది. కావున ఈ అంశంపై మరల మాట్లాడవలసిన అవసరం లేదు. ఇస్లాం ఈ సమస్యలకు ఎలాంటి పరిష్కారంను చూపుతుంది?. దీనిపై కూడ వివరణాత్మక చర్చజరిగింది. ఆ చర్చకు సంబంధించిన కొన్ని ముఖ్యమైన విషయాలను ఈ క్రింద పేర్కొని నేను ఈ అంశాన్ని ముగిస్తున్నాను.

(1)ప్రపంచంలో ఉన్నటు వంటి మతాలన్ని అవి ఇస్లాంను స్వచ్ఛమైన మతంగా భావించిన, భావించకపోయినా ఈ ప్రాథమిక ఇస్లామీయ సూత్రంను తప్పకుండా పాటించవలెను. అదేమనగా అంతర్గత వర్గపోరైన లేదా రెండు మతాల మధ్య నెలకొన్న తగాదనైన పరిష్కరించడానికి ఎలాంటి పరిస్థితిలో బలాన్ని గాని, ఒత్తిడిని గాని ఉపయోగించడానికి అనుమతించబడదు. ప్రతి ఒక్కరికి మతపరమైన స్వేచ్ఛను కల్పించబడుతుంది. మతపరమైన స్వేచ్ఛలో ఏ వ్యక్తి అయినా ఏ మతాన్ని అయినా స్వీకరించవచ్చును, తిరస్కరించవచ్చును, తమ అభిమతాన్ని ప్రకటించుకునే, అందుకు అనుగుణముగా ఆచరించుకునే, దానిని ప్రచారం చేసుకునే లేదా ఏదేని అభిమతాన్ని సరైనది కాదని, లేదా దానిని విడిచిపెట్టే లేదా తన అభిమతాన్ని మార్చుకునేందుకు పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. అట్టి స్వేచ్ఛను పూర్తి స్థాయిలో కాపాడడం జరుగును.

(2) అన్ని మతాల విశ్వాసులందరు చివరికి ఇస్లాంకు చెందిన ఈ సూత్రాన్ని అయినా తప్పకుండా పాటించవలసి ఉంటుంది. అదేమనగా, అన్ని మతాల ప్రజలు, అన్ని మతాల మహాత్ములను గౌరవించాలి. ఇతర మతస్థులు ఇస్లాంను సత్యమైనదని గాని, విశ్వవాప్తమైనదని గాని నమ్మిన, నమ్మక పోయినా, యూదమతం, క్రైస్తవమతం, బౌద్ధమతం, కన్ఫ్యూషిజియం , హైందవమతం, జర్తిజం వంటి వాటి దృష్ట్యా మిగిలిన మతాలు అబద్ధమే అయినా, వారికి సృష్టి కర్తతో ఎలాంటి సంబంధాలు లేకున్నా కూడ అన్ని మతాల ప్రజలను తప్పకుండ గౌరవించవలెను. ఎందుకనగా పరస్పర గౌరవమర్యాదలు మానవ ప్రాథమిక హక్కులతో ముడిపడి ఉన్న అంశం. ప్రతి మానవుడు ఈ ప్రాథమిక మానవ హక్కును తప్పకుండా అంగీకరించాలి. అనగా ఒకరి ధార్మిక మనోభావాలకు, ఉద్రేకాలకు ఎలాంటి పరిస్థితులలో కూడ భంగం కల్గించ కూడదు. వారి మనస్సును గాయపర్చకూడదు.

(3) సర్వధర్మ అవతారులను గౌరవించాలనే అభిమతాన్ని ఒక దేశ లేదా అంతర్జాతీయ చట్టాల ద్వారా అమలు చేయకూడదు. మతాలను కించపర్చడాన్ని నీచమైన చర్యగా ప్రకటించడం కోసం, అలాంటి వారు ధైర్యాన్ని కోల్పోయేలా చేయడం కోసం ప్రజలను జాగురుకులను చేయాలి. తద్వార ఇలాంటి అసంబద్ధమైన, అర్థరహితమైన, నీచమైన చర్యలను ప్రశ్నించగలరు.

(4) ఈ శతబ్దములో అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఏ స్థాయి మేరకు సర్వధర్మ సమ్మేళనాలను నిర్వహించడం ప్రారంభించిందో ఇలాంటి సమ్మేళనాలను విశృత స్థాయిలో నిర్వహించడం కోసం ప్రోత్సహించాలి. వాటిని సాంప్రదాయ బద్ధము చేయాలి. ఇలాంటి సమ్మేళనాలకు ఉండవలసిన ప్రత్యేకతలు ఈ క్రింది విధముగా ఉండాలి.

() వక్తలందరు తమ తమ మతాల గొప్పతనాన్ని, ప్రత్యేకతలను, విశిష్టతలను తెలియజేయాలి. అంతేగాని ఇతర మతాల వారిపై ఎలాంటి బురదను చల్లకూడదు.

() వక్తలు పూర్తి విశ్వాసంతో, స్వచ్ఛతతో అన్య మతాలలో ఉన్న ప్రత్యేకతలను గుర్తించుటకు ప్రయత్నించాలి. వాటిని తమ ఉపన్యాసాలలో ప్రసంగించాలి. ఆయా విశిష్టతలకు తాను ప్రభావితుడైన విషయాన్ని కూడ నిర్మొహమాటంగా తెలియజేయాలి.

() వక్తలు ఇతర మతాల ప్రవక్తలను, మతాధిపతుల జీవిత చరిత్రను, వ్యవహారశైలిని కొనియాడాలి. ఉదా॥ ఒక యూదుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రత్యేక విశిష్టతను తెలియజేయవచ్చును. ప్రజలు తమ మత సిద్ధాంతాలకు ఎలాంటి అభ్యంతరం ఏర్పడకుండా ఆమోదయోగ్యముగా ఉండేవిధమైన విశిష్టతలను పేర్కొనాలి. అదే విధముగా ఒక ముసల్మానుడు శ్రీకృష్ణుడిని గూర్చి ఉపన్యసించవచ్చును. ఒక హైందవుడు హజ్రత్ ఈసా అలైహిస్సలాం, గౌతమ బుద్ధుడు, హజ్రత్ మూసా అలైహిస్సలాం జీవితంను గూర్చి ఉపన్యసించవచ్చును. మొ॥నవి. ఈ శతబ్దాపు 3వ భాగం నుండి అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఆధ్వర్యంలో భారతదేశంలో హింధు, ముస్లింల సత్సంబంధాలను మెరుగు పర్చడం కోసం ఇలాంటి ఆమోధయోగ్యమైన, ప్రయోజనకరమైన సమావేశాలను నిర్వహించబడేవి.

()పైన పేర్కొనబడిన సలహా () విషయంలో ఎలాంటి వెసులు బాటు లేకుండానే పాటించవలసిన నిబంధన, అత్యవసర విషయం ఏమిటనగా, వివిధ మతాలు, వర్గాల మధ్య చర్చలు జరుగుతున్నప్పుడు మతపరమైన వాదోపవాదనల పవిత్రతను పూర్తి స్థాయిలో కాపాడవలెను. అంతేగాని శాంతిబద్రతలు దెబ్బతింటాయనే సాకుతో మతపరమైన చర్చలను అడ్డుకోకూడదు. చర్చల విధానంను తప్పుపట్టరాదు. తమ అభిప్రాయాలను స్వతంత్రముగా వ్యక్తపర్చడం అనేది అత్యంత ప్రధానమైన మానవ హక్కు. సహజ సిద్ధమైన మనుగడ కోసం అనగా సరైన మరియు ఉన్నతమైన జీవనం కోసం ఎట్టి పరిస్థితులలో కూడ ఈ సూత్రాన్ని తాకట్టు పెట్టరాదు అనేది చాలా ముఖ్యం.

() విభేధాల పరిధిని పరిమితం చేయడం కోసం, పరస్పర ఐక్యతను ప్రోత్సహించడం కోసం ఈ క్రింది సూత్రాన్ని తప్పకుండా స్వీకరించవలెను. అదేమనగా అన్ని మతాల వారు తమ చర్చలను తమ మరియు ఇతర మతాల మూలల వరకే పరిమితం చేయాలి. మతాలన్ని ప్రారంభంలో సమాలోచనలను కల్గియున్నాయనే విషయాన్ని ఖుర్ఆన్ ప్రకటిస్తుంది. ఇది చాలా విశ్వసించదగిన అంశం. ఇందులోనే అనేక వివేకములు దాగి ఉన్నాయి. అన్ని మతాల వారు తమ మరియు మానవజాతి ప్రయోజనాల కోసం ఖుర్ఆన్ కరీం ప్రకటించిన ఈ ప్రకటనను క్షుణ్ణముగా అధ్యాయణం చేయాలి. సత్యమును గ్రహించడం కోసం అన్వేషించాలి.

() ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించిన అన్ని రకాల ప్రణాళికలను, పథకాలను విశృతపర్చడం కోసం సహాన్ని అందించాలి. అందుకు ఎక్కువ స్థాయిలో ప్రోత్సహించాలి. ఉదా॥ ప్రజాప్రయోజనకరమైన ప్రణాళికలలో క్రైస్తవులు, ముస్లింలు, హిందువులు యూదులు అందరి కలిసి కట్టుగా పని చేయాలి.

పూర్వకాలపు దైవజనులు, దైవాంశసంభోదకులు మానవజాతి ఐక్యతను చూడాలని ఎన్నో కలలు గన్నారు. అవి వాస్తవరూపం దాల్చుటకు ఈ ఒక్క విధానమే నమ్మశ్యకముగా ఉన్నది. ఆ కలలో వారు మతపరంగా, సామాజిక పరంగా, రాజకీయపరంగా, మొత్తానికి అన్ని రంగాలలో కూడ మానవజాతిని ఒకే పతాకం క్రింద ఏకం చేయాలని భావించుకున్నారు.

**(ఇస్లాం అవుర్ అసరే హాజిర్కే మసాయిల్)**

**(4వ పేజి తరువాత)**కేవలం నిస్వార్థముగా సేవలందించు వారి వలనే ఇది సాధ్యమవుతుంది. నిస్వార్థ సేవ దృక్పథం కేవలం స్వచ్ఛమైన ఆధ్యాత్మికత వలనే ఏర్పడుతుంది. ఇందుకోసం మన మతంలో అపరిమితమైన బోధనలు ఉన్నాయి. ప్రతి మతానికి చెందిన మేధావులు, ప్రేమ, ఆప్యాయతలతో కూడిన ఈ విలువైన బోధనలను తమ పవిత్ర గ్రంథాల నుండి బయటికి తీసి సాధారణ ప్రజల వరకు చేరవేయవలెను. హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. **అల్ ఖల్ఖు ఇయాఉల్లాహి ఫఅహబ్బుల్ ఖల్ఖి ఇలల్లాహి మన్ అహ్సన ఇలా ఇయాలిహీ**

(బెహుఖి ఫి షఅబుల్ ఈమాని, మిష్కాత్‌బాబుస్సాఫఖతీ వరహ్మాతు అలల్ ఖుల్ఖి సేకరణ: హదీఖతుస్సాలిహీన్ హదీస్ :712)

చివరిలో అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని ఇమాం మహ్దీ, వ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పవిత్రమైన పదాలతో నేను ముగిస్తున్నాను.

**“ నేను ఎంతో వినయ, విధేయతలతో ముసల్మాను ఉలామాలకు, క్రైస్తవ పాస్టర్లకు, హైందవ మరియు ఆర్య పండిత, పామరులకు ఈ ప్రకటనను పంపుచూ అందించు సమాచారం ఏమనగా, నేను గుణాత్మక, సిద్ధాంతిక, విశ్వాసపు బలహీనతల, తప్పిదాల సంస్కరణ కోసం పంపబడ్డాను....... మతం కొరకు ఖడ్గాన్ని ఎత్తడాన్ని, మతం కొరకు ప్రజల రక్తాన్ని ప్రవహింప జేయడాన్ని నేను వ్యతిరేకిస్తున్నాను..... నేను ముసల్మానులు, క్రైస్తవులు, హైందవులు, ఆర్యులందరికి తెలియజేయు విషయం ఏమనగా, ప్రపంచంలో నాకు శత్రువులెవరు లేరు. ఒక తల్లి తన పిల్లలను ఎంత అపురూపంగా ప్రేమిస్తుందో అంతకంటే ఎక్కువగా నేను మానవజాతిని ప్రేమిస్తున్నాను.... మానవజాతి పట్ల సానుభూతి నా కర్తవ్యం. అబద్ధం, అన్యారాధన, దౌర్జన్యం, అన్ని రకాలు చెడులు, అన్యాయం, చెడు లక్షణాల నుండి దూరంగా ఉండడమే నా సిద్ధాంతం. ”** (అర్బయీన్ పేజి 1-2)

**(6వ పేజి తరువాత)**

హజ్రత్ ఇబ్నే మస్ఊద్ రజి ఇలా ఉల్లేఖించారు. నేను మంచి చేస్తున్నానా? లేక చెడు చేస్తున్నానా? అనే విషయం నాకు ఎలా తెలుస్తుంది? అని ఒక వ్యక్తి దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగాడు. అందుకు ప్రవక్త(స) ఇలా అన్నారు. “ నీ పొరుగు వారు నీవు మంచివాడివి అని నీ గురించి మాట్లాడుకోవడం విన్నచో నీ వ్యవహారశైలి మంచిదని, అదే పొరుగు వారు నీవు చెడ్డవాడివి అని నీ గురించి మాట్లాడుకోవడం విన్నచో నీ వ్యవహారశైలి బాగా లేదని అర్థం ”.

**(ఇబ్నే మాజా, అబువాబు జ్జుహద్...)**

عَنْ اَنَسٍ رَضِیَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ : لَا يُؤْمِنُ اَحَدُكُمْ حَتّٰى يُحِبَّ لِاَخِيْهِ مَا يُحِبُّ لِنَفْسِهٖ۔

హజ్రత్ అనస్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. ఎవరైతే తనకోసం ఇష్టపడినట్లుగా ఇతరుల కోసం ఇష్టపడడో అప్పటి వరకు అతడు విశ్వాసుడిగా పరిగణించబడడు.

అనగా తన కోసం ఎలా సౌలభ్యాన్ని, సుఖ సంతోషాలను, మేలును కోరుకుంటాడో అదే విధముగా ఇతరుల కొరకు కూడ కోరుకొనవలెయును.

**(బుఖారి కితాబుల్ ఈమాన్, బాబ్ మినల్ ఈమాని అన్ యుహిబ్బుల్ లి అఖీహి మా యుహిబ్బు లి నఫ్సిహీ.)(సేకరణ: హదీఖతుస్సాలిహీన్, మలిక్ సైఫుర్రహ్మాన్ సాహెబ్ హదీస్ 731)**

عَنْ اَبِیْ هُرَيْرَةَ رَضِیَ اللهُ عَنْهُ اَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: مَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْاٰخِرِ فَلَا يُؤْذِ جَارَهٗ ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْاٰخِرِ فَلْيُكْرِمْ ضَيْفَهٗ، وَمَنْ كَانَ يُؤْمِنُ بِاللهِ وَالْيَوْمِ الْاٰخِرِ فَلْيَقُلْ خَيْرًا اَوْلِيَسْكُتْ۔

హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే అల్లాహ్ తాలా మరియు ప్రళయ దినముపై విశ్వాసంను కల్గియుంటాడో అనగా స్వచ్ఛమైన విశ్వాసి అయినచో అతడు తన పొరుగు వారికి ఎలాంటి ఇబ్బంధిని కల్గించకూడదు. ఏ వ్యక్తి అయితే అల్లాహ్ తాలా మరియు ప్రళయ దినముపై విశ్వాసంను కల్గియుంటాడో అతడు తన అతిథులను గౌరవించ వలెయును. ఏ వ్యక్తి అయితే అల్లాహ్ తాలా మరియు ప్రళయ దినముపై విశ్వాసంను కల్గియుంటాడో అతడు మంచిని గూర్చి మరియు సత్కార్యాములను గూర్చి పలుక వలెయును లేదా మౌనంగా ఉండవలెయును.

**(బుఖారి కితాబుల్ అదబ్, బాబ్ మన్ కాన యూమిను బిల్లాహి వల్ యౌమిల్ ఆఖిరి )(సేకరణ: హదీఖతుస్సాలిహీన్, మలిక్ సైఫుర్రహ్మాన్ సాహెబ్ హదీస్ 427)**

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా ఉన్న జమాఅత్ సభ్యులందరిని అల్లాహ్ తాలా త్వరగా విడిపించు గాకా ! (ఆమీన్)

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***“అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజుబిక మిన్ షురూరిహిం”***


**సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్**

**SABIR BURQA HOUSE**

**ALL TYPES OF READYMADE BURQA**



**ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును**

CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN

CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

# “జాతి ఐక్యత” ను గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రస్తావించిన విలువైన ఉపదేశాలు.

(ఎచ్ శంషోద్దీన్ సాహెబ్ , ముబల్లిఘ్ సిల్‌సిలా నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్)

జాతి ఐక్యత అనగా, తరాలు, బాషలు, మతాలు, ప్రాంతాలకు అతీతముగా ఒక జాతికి చెందిన ప్రజల మధ్య ఐక్యమత్యం, సామరస్యత, నమ్మకంను కల్గియుండడం. జాతికి చెందిన అన్ని వర్గాల, స్థాయిల ప్రజలు ఉమ్మడి ప్రయోజనాల లబ్ధికోసం కలిసిమెలసి పనిచేయునట్టి, ఒకరి సు:ఖ దు:ఖాలలో మరొకరు పాల్గొనునట్టి అద్భుతమైన స్థితి. ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో స్థిరమైన అభివృద్ధి మరియు శాంతి స్థాపన రహస్యం ఈ విధానంలోనే దాగి యున్నది. ఏదేని జాతి ఐక్యమత్యపు ఒరవడిలో బంధించబడినచో ఆ జాతి అంతర్గత, బహిర్గతల సమస్యలన్నింటిని నిలకడతో ఎదుర్కొంటుంది. కాని అందులో విచ్చలవిడి తనం పెరిగిపోయినచో ఆ జాతి తన బలాన్ని కోల్పోతుంది అనడానికి చరిత్ర సాక్ష్యం.

**జాతి ఐక్యత మరియు దైవప్రవక్త సల్లల్లాహు అలైహివసల్లం:-**

ఖుర్‌ఆన్ కరీం జాతి ఐక్యతను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెల్పింది: **కానన్నాసు ఉమ్మతన్ వాహిదతన్** (బఖరహ్: 214) అనగా మానవులందరు ఒకే సమాజీకులు. బాధకరమైన విషయమేమనగా, మానవుడు ఈ వాస్తవాన్ని మర్చిపోయి విభేదాలకు పురుడు పోశాడు. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా మానవజాతిని ఒకే దండలో అల్లికగా అలంకరించుటకు ఇరులోకాల నాయకులైన హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేశాడు. ఆపై ఇలా తెలిపాడు: **ఖుల్ యా అయ్యుహన్నాసు ఇన్ని రసూలుల్లాహి ఇలైకుం జమీఅనిల్లజి లహు ముల్‌కుస్సమావాతి వల్ అర్‌జి లా ఇలాహా ఇల్లా హువ యూహి వ యుమీతు ఫ ఆమినూ బిల్లాహి వరసూలిహి న్నబియ్యిల్ ఉమ్మియ్యిల్లజి యూమినూ బిల్లాహి వ కలిమాతిహీ వత్తబిహు ల అల్లకుం తహ్‌తదూన్** (ఆరాఫ్: 159) అనగా నీవు ఇట్లనుము “ ఓ మానవులారా! నిశ్చయముగా నేను మీరందరి వైపు అల్లాహ్ ప్రవక్తగా వచ్చినవాడను. భూమ్యాకాశముల ప్రభుత్వము అతనిదే. అతడు తప్ప మరో ఆరాధ్యుడు లేదు. అతడు బ్రతికించును. చంపును కూడ. కనుక అల్లాహ్‌ను, అతని సందేశహరుడు నిరక్షరాస్యుడు అయిన ప్రవక్తను విశ్వసించుడు. అతడు అల్లాహును, అతని వాక్యములను విశ్వసించును. మీరు మార్గదర్శనము పొందుటకు అతనినే అనురించుడు. ”

ఈ లక్ష్య సాధన కొరకు సకల లోకాలను హెచ్చరించునట్టి (ఫుర్ఖాన్:2) ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అంతర్జాతీయ ధర్మశాస్త్రమును అనగా ఖుర్‌ఆన్ మజీద్‌ను అనుగ్రహించడం జరిగింది. ఈ గ్రంథములో గత గ్రంథీకులకు మరియు మానవజాతి మొత్తానికి ఈ సందేశాన్ని ఇవ్వడం జరిగింది. **ఖుల్ యా అహ్‌లల్ కితాబి త ఆలౌ ఇలా కలిమతిన్ సవాఇన్ బయినినా వ బయినకుం అల్లా నఅబుద ఇల్లల్లాహ వలా నుష్‌రిక బిహి షైఅన్ వలా యత్తఖిజ బఅజున బఅజన్ అర్‌బాబన్ మిన్ దూనిల్లాహి** (ఆలే ఇమ్రాన్:65) అనగా నీవు ఇట్లనుము. “ ఓ గ్రంథము పొందిన ప్రజలారా! మనము అల్లాహ్‌ను తప్ప మరెవరిని ఆరాధింపము. దేనిని కూడ అతనికి భాగస్వామిగా జత చేయము. మనలో ఎవ్వరు ఎవరిని అల్లాహ్‌ను తప్ప ప్రభువుగా ఎన్నుకొనడు. ఈ విధముగా మీకును, మాకును సమానముగా వర్తించు కట్టుబాటు చేసుకొందుము రమ్ము.”

మరల ప్రవక్త (స) ఎంత గొప్ప జాతిఐక్యతను సుస్థిరపరిచారనగా, నలుపు, ఎరుపు, బానిస, యజమాని, అరబ్బులు, అరబ్బేతరులు అందరిని **సేవకుడు లేడు, యజమాని లేడు** అనట్లుగా ఒకే వరుసలోకి తీసుకవచ్చి నిలబెట్టారు.

అంతేగాకా హజ్జతుల్ విదా సమయంలో కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి సందేశంలో మరొకసారి మానవ జాతికి జాతి ఐక్యతను గూర్చి బోధిస్తూ, సమాజానికి ఈ మార్గదర్శకంను చేశారు. **అలా ఫల్ యుబల్లిఘి ష్షాహిదు మిన్‌కుముల్ ఘాయిబి**. అనగా ఇక్కడ ఉన్నటు వంటి వ్యక్తులు ఈ సందేశాన్ని ఇక్కడ లేనటు వంటి వ్యక్తుల వరకు చేరవేయండి.

**(బుఖారి కితాబుల్ ఇల్మ్, బాబ్ లియుబల్లిఘిల్ ఇల్మ ష్షాహిదుల్ ఘాయిబి)**

**జాతి ఐక్యత మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ):**

నేటి కాలంలో ఇమాం మహ్ది అవతరణ యొక్క ముఖ్యఉద్దేశం ఇట్టి సమాజాన్ని మరల ఒక జమాఅత్‌గా తిర్చిదిద్దడం. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇమాం మహ్ది ద్వార స్థాపించబడే వర్గమును **వహియల్ జమాఅత్** అనగా అది ఒక జమాఅత్ అని తెలియజేశారు. అంతేగాకా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈ సమాజంనకు హితోపదేశం చేస్తూ ఇలా తెలిపారు. **తల్‌జము జమాఅతల్ ముస్లిమీన వ ఇమామహుం** అనగా మీరు ముస్లింలందరు జమాఅత్‌ను మరియు జమాఅత్ యొక్క ఇమాంను పటిష్టముగా పట్టుకొనుము. **ఫఅతజిల్ తిల్‌కల్ ఫరిఖ కుల్లహా వలౌ అన్ త అజ్జ బిఅస్‌లి షజరతిన్ హత్తా యుద్‌రికల్ మౌతు వ అన్‌త అలా జాలిక** అనగా ప్రతి ఒక్క వర్గము నుండి వేరుగా ఉండుము. ఒకవేళ చెట్ల ఆకులను తిని జీవించవలసి వచ్చినా, చివరికి ఆ స్థితిలోనే నీకు మరణం వచ్చినా, అదే నీ కొరకు శ్రేయస్కరమగును. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఈ ఫారిస్ వంశీయుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఇలా ఆదేశించాడు. **అజ్‌మిఉమన్ ఫిల్ అర్‌జి మినల్ ముస్లిమీన లియజ్‌తమిఊ అలా దీనిన్ వ్వాహిదిన్.**

దీనిని వివరిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా తెలిపారు: “ఈ భూమండలంపై ఉన్నటు వంటి ముసల్మానులందరిని ఏకం చేయుము **అలా దీనిన్ వాహిదిన్** అనే విషయాన్ని చూసినచో, ఇదొక ప్రత్యేకమైన ఆదేశం.... నాపై అవతరించిన దైవవాణిలో ఉన్న ఈ విషయాన్ని చూసినచో ముసల్మానులు ఈ భూమండలంపై ఒకే ధార్మికముపై ఏకం కావాలని అల్లాహ్ ఆకాంక్షిస్తున్నట్లుగా తెలుస్తుంది. మరియు ఇది పూర్తి అయ్యి తీరుతుంది. ఆం దీని అర్థమేమనగా వారిలో ఎలాంటి భిన్నాభిప్రాయాలు ఉండవని కాదు, భిన్నాభిప్రాయాలు ఉన్నప్పటికి అవి అంతగా ప్రాధాన్యతను కల్గియుండనివై, అంతగా ప్రస్తావించలేనివై ఉంటాయి. ”

**(అల్ హకమ్, సంపుటి 9, సంఖ్య 42, తేది 30 నవంబర్ 1905, పేజి 2)**

చివరి కాలంలో మరల ప్రజలందరిని ఒకే సమాజంగా తీర్చిదిద్దం, జాతి ఐక్యత మరియు ఐక్యమత్యాన్ని ఏర్పర్చడానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం (అ) గారి శుభప్రదమైన ఉపదేశాలు కేవలం మార్గదర్శకాలే కాకుండా, కార్యాచరణయోగ్యమనవి కూడ. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. “పూర్వం మానవులందరు కేవలం ఒకే జాతివారిలా నివసించేవారు. ఆ తరువాత వారు భూమండలం మొత్తం వ్యాపించారు. అల్లాహ్ తాలా వారి గుర్తింపుకొరకు మరియు వారికి సౌకర్యములను కల్గించుట కొరకు వారిని వివిధ జాతులలో వర్గీకరించాడు. ప్రతిజాతి కొరకు వారికి అనుగుణమైన ఒక మతాన్ని నిశ్చయించాడు. ఈ విషయాన్నే అతడు ఈ విధముగా తెలిపాడు.

**యా అయ్యుహాన్నసు ఇన్నా ఖలఖ్‌నాకుం మిన్ జకరిన్ వ ఉన్‌సా వజఅల్‌నా కుం షుఊబన్ వ ఖబాయిల లిత ఆరఫూ** (హుజరాత్:14) ఆ తరువాత మరల ఇలా తెలిపాడు. **లికుల్లిన్ జఅల్‌నా మిన్‌కుం షిర్‌అతన్ వమిన్‌హాజాన్ వలౌ షాఅల్లాహు లజఅలకుం ఉమ్మతన్ వాహిదతన్ వలకిన్ లియబ్‌లువకుం ఫీ మా ఆతాకుం ఫస్తబిఖూల్ ఖైరాతి** (మాయిదా:49) అనగా ఓ జనులారా! నిశ్చయముగా మేము మిమ్ములను స్త్రీ, పురుషుల నుండి పుట్టించితిమి, మీరు ఒకరినోకరు గుర్తెరుగుటకు మిమ్ములను జాతులు, వంశములలో విభజించితిమి. అనగా మీలో ప్రతి ఒక్కరికి మేము ఒక మార్గమును, ఒక ధర్మమును సృష్టించియున్నాము. అల్లాహ్ కోరినచో తప్పక మీరందరిని ఒకే వర్గము (సమాజం)గా చేసి యుండేడి వాడు. కాని అతడు మీకు ఇచ్చిన దాని నుండి మిమ్ములను పరీక్షించదలచెను. కనుక మీరు సత్కార్యముల చేయుటలో ఒకరినొకరు పోటిపడుడు.

**(చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పేజి 144-146)**

### వజఅనా న్నాస తహ్త అఖ్దామిక :-

హజ్రత్ అఖ్దస్ (అ) ద్వార నిర్వహించబడు మరియు దైవకర్తవ్యమైన ఐక్యత, ఐక్యమత్యతను ముందుకు తీసుకవెళ్ళడం కోసం అల్లాహ్ తాలా హుజూర్ (అ) తరువాత హుజూర్ (అ) గారి వారసులలో నుండి అనగా అబనాఉల్ ఫారిస్ ద్వార, ప్రవక్తుత్వ మార్గంలో కొనసాగునట్టి ఖిలాఫత్ పరంపరను ప్రారంభించాడు. ఈ విషయాన్ని గూర్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం **రిజాలున్ మ్మిన్ హ ఊఉలాయి** అనే శుభవార్తను అందించారు. అపగా వీరిలో నుండి వైభవంతులైన వ్యక్తులను నిలబెట్టబడును. ఈ క్రమంలోనే ఈ భవిష్యవాణి ప్రకారం ఒకరి తరువాత మరొకరిగా ఐదుగురు ఖలీఫాలు అత్యంత వైభవమైన హుజూర్ (అ) ప్రతినిధులుగా నియమించ బడ్డారు. మరో విషయమేమనగా, అల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కు దైవవాణి ద్వార ఇలా తెలిపాడు. **ఇన్ని మఅక యా మస్రూర్** అనగా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖిలాఫత్‌ను సూచించడం జరిగింది. ఈ క్రమంలోనే హుజూర్ (అ) కు ఈ క్రింది దైవవాణి అవతరించింది. వజఅనాన్నాస తహ్త అఖ్దామిక అనగా మమ్ములను నీ పాదాల క్రిందికి చేర్చినాడు. **(తజ్కిరా: 630)**

### జాతి ఐక్యత కోసం హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రయత్నాలు:-

ఆయా దైవవాణులు జాతి ఐక్యత అత్యంత వైభవమైన లక్ష్యమని, హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ద్వారా ఈ లక్ష్యం తన పరిపూర్ణతకు చేరుకుంటుందనే వాస్తవాన్ని స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జుమా ప్రసంగాలలో, ఉపన్యాసాలలో ఇతర శీర్షికలలో ఈ వాస్తవాన్ని తెలియపర్చడమే కాకుండా వాటిని ఆచరణాత్మకముగా పూర్తి చేయుటకు గల మార్గదర్శకాలను కూడ అందిస్తున్నారు.

### జాతి ఐక్యత యొక్క వాస్తవికత:-

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: " ఏదేని దేశానికి చెందిన నాగరీకులు, నాగరీకులుగా పరస్పరం దేశం పట్ల విధేయతను, అభిమానంను కల్గియుంటారు. ప్రతి దేశ అహ్మదీయులకు తమ దేశాన్ని ప్రపంచంలో అత్యంత గొప్ప దేశముగా చూడాలనే ఆకాంక్ష ఉంటుంది. ఇందుకోసం వారు ప్రయత్నాలు కూడ చేస్తారు. దుఆలు కూడ చేస్తారు. దుఆలు చేయాలి కూడ. కొందరు అహ్మదీయులు తమ వ్యక్తిగతముగా అనగా ఆదేశ నాగరీకుడి స్థాయిలో ఆ దేశ రాజకీయాలలో లేదా రాజకీయ పార్టీతో కలిసి రాజకీయంలో కూడ భాగస్వాముడు అవుతాడు. ప్రపంచంలో ఉన్నటు వంటి ఎన్నో దేశాలలో అహ్మదీయులు అక్కడి ప్రభుత్వ పార్టీలతో కలిసి దేశ అభ్యున్నతి కోసం పాటుపడుచున్నచో ప్రభుత్వేతర మరియు ప్రభుత్వ వ్యతిరేక పార్టీలతో కలిసి ఆ దేశ అభివృద్ధి కోసం పాటు పడుతూనే ఉన్నారు. కావున ప్రతి అహ్మదీయుడికి ఆ దేశ పౌరుడిగా ఆ దేశ రాజకీయ వ్యవహారాలలో ఆసక్తి ఉన్నది. ఉండాలి, ఆసక్తి ఏర్పడాలి కూడ. కాని అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు ఒక జమాఅత్ పరంగా గాని లేదా అహ్మదియ్య ఖలీఫాలకు గాని ఏదేని దేశంపై లేదా ఏదేని ప్రభుత్వంపై అధికారం చెలాయించాలనే ఆసక్తి లేనేలేదు. ఇది మన లక్ష్యమే కాదు. ఎందుకనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రియమైన శిష్యుడు చూపిన మార్గము భౌగోళికపరమైన దేశాలను జయించడం కోసము కాదు. కేవలం ఆధ్యాత్మిక రాజ్యాన్ని ఏర్పాటు చేయడం కోసమే. అదే విధముగా అల్లాహ్ తాలా యొక్క ప్రీతి అనే కిరీటమును సాధించడమే మన అసలైన ఉద్దేశము. ఆం ఎప్పుడైన ఏ దేశానికైన దేశ ప్రగతి కొరకు, నిర్మాణం కోసం సలహాలు, సమర్పణల అవసరం ఉన్నచో అందులో అహ్మదియ్య జమాఅత్ కూడ పాలుపంచుకుంటుంది. పాలు పంచుకున్నది కూడ.

### ముస్లిం సమాజానికి ఐక్యమత్య హితోపదేశన:-

ముస్లిం సమాజాన్ని ఉద్దేశిస్తూ హుజూర్ అయ్యదహుల్లాహు తాలా ఇలా తెల్పుచున్నారు: "సౌది అరబ్‌లో కొన్ని రోజుల క్రితం అనగా మొన్న టి రోజున ఐక్రీద్ పండుగ జరిగింది. పండుగ ప్రసంగంలో అక్కడి కఅబా ఇమాం గారు మక్కాలో ఉన్నటు వంటి హాజీలన ఉద్దేశిస్తూ ముస్లిం దేశీయులకు, ముస్లిం సమాజానికి ఇటు వైపు శ్రద్ధను కల్పించారు. అనగా " మీరు మీ బాధ్యతలను అర్థం చేసుకోండి. అదే విధముగా మనం ఐక్యమత్యముగా ఉండడానికి ఆసక్తిని పెంచుకోవాలి. చాలా పెద్ద ప్రసంగం అది. కాని దాని సారంశం మాత్రమే ఇలాగే ఉంది. కాని నేడు వారికొరకు ఈ ఐక్యతను సాధించడం అనేది వారు ఏర్పర్చుకున్న నియమనిబంధనల వలన సాధ్యం కాదు. ముందుగా ప్రస్తావించినట్లుగా మొదటి విషయం ఏమనగా, మొత్తం మర్చిపోయారు. పౌరుషం లేదు, ధర్మం లేదు. ఫలితముగా ధార్మికత చేయిజారింది, ప్రాపంచికత కోల్పోవడం జరిగింది. ముస్లిం ఐక్యమత్యంగా ఉండడానికి అల్లాహ్ తాలా తెల్పిన నిబంధనలను, విధానాలను మాత్రమే అనుసరించాలి. ఎవరో తయారు చేసిన, ఎవరో ఇమాం చెప్పిన విధానాలు ఏ మాత్రం పనికి రావు. అల్లాహ్ తాలా ఎవరినైతే ఇమాంగా అవతరింపజేశాడో అట్టి ఇమాం తెల్పిన విధానాలే లాభదాయకముగా నిలుచును. దైవవాణి ద్వార అల్లాహ్ తాలా భూమండలంపై ఉన్నటు వంటి ముసల్మానులందరిని **అలా దీనిన్ వాహిద్**పై ఏకం చేయుము అని తెల్పిన అట్టి ఇమాంతో కలిసిపోవాలి. నేటి కాలపు ఇమాంతో ముడిపడినవారే అట్టి లక్ష్యాన్ని సాధించగలరు. "

**(ఖుత్బా ఈదుల్ అజ్‌యా 7 నవంబర్ 2011)**

### చెల్లాచెదురు కాకుము:-

అల్లాహ్ తాలా చివరి కాలంలో ఇమాం మహ్ది ద్వారా ఖిలాఫత్ అనే గట్టి త్రాడును అనుగ్రహించి ఇలా హితోపదేశించాడు. **వఅతసిమూ బి హబ్‌లిల్లాహి జమీఅన్ వలా తఫర్రఖూ వజ్‌కురూ నిఅమతల్లాహి అలైకుం ఇజ్ కున్‌తుమ్ అఅదాఅన్ ఫ అల్లఫ బైన ఖులూబికుం ఫఅస్‌బహ్‌తుం బినిఇమతిహి ఇఖ్‌వానా** (ఆలే ఇమ్రాన్:104) అనగా మీరందరు కలిసి కట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుడు. మీలో మీకు విభేదములుండ రాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకముంచుకొనుడు. మీరు పరస్పరం శత్రువులుగా ఉన్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను. అతని అనుగ్రహంతో మీరు సోదరులైనారు.

ఈ దైవాదేశం వైపు శ్రద్ధను కనబర్చుతూ మరియు ముస్లిం సమాజంలో కొనసాగుతున్న విభేదాలను గూర్చి మరియు వాటి ఫలితముగా సంభవించు వినాశనములను గూర్చి ప్రస్తావించుతూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ఇలా తెలిపారు. " ముసల్మానులు ఒకే సంఘటితముగా మారినచో వారు అన్ని రకాల సమస్యల నుండి బయట పడగలరు. " **(జుమా ప్రసంగం జులై 7, 2023)**

ఈ ఉపదేశము ముస్లిం సమాజానికి విభేదాలు, బిన్నాభిప్రాయాలు కేవలం వారిని బలహీనపర్చడమే కాకుండా, వారిపై ఆధిపత్యం చేలాయించు అవకాశంను శత్రువులకు కల్పిస్తుందనే వాస్తవాన్ని తెలియజేస్తుంది.

ప్రపంచశాంతి కొరకు ఐక్యత చాలా అవసరం అనే విషయాన్ని గుర్తుచేస్తూ యూక్రెయిన్ మరియు రష్యాల మధ్య తలెత్తుతున్న విభేధాలను ప్రస్తావించుతూ ఇలా అన్నారు:

"నేడు కొనసాగుతున్న ఈ యుద్ధం ద్వార ఏ విధముగా వారందరు ఏకమైనారు అని ముసల్మానులు కూడ గుణపాఠంను నేర్చుకోవాలి. కాని ముసల్మానులు ఒకే కలిమా పఠించినప్పటికి ఎన్నడు ఒకటి కాలేకపోతున్నారు. ఒక దేశాన్ని నాశనం చేశారు, ఇరాక్ నాశనమైనది. సిరియా నాశనమైపోయింది. యమన్ నాశనమైపోతుంది. ఏకం కావడానికి బదులుగా ఇతర మతస్థులతో దాడులు చేయిస్తున్నారు, స్వయముగా కూడ దాడులు చేస్తున్నారు. కనీసం ఈ ఐక్యమత్యపు గుణపాఠమైన ఈ ముసల్మానులు వారితో నేర్చుకున్నచో బాగుండేది. "

**(జుమా ప్రసంగం 11 మార్చి, 2022)**

### న్యాయం మరియు సహకారం:-

ఐక్యత యొక్క ప్రాథమిక అంశం **గ్లోబల్ యూనిటి, దా కీ టూ పీస్** లో హుజూర్ ఇలా తెలిపారు.

"If these measures are taken then it will soon become apparent that the existing conflicts will end and be replaced by peace and mutual respect, provided true justice is practiced and each country realises its responsibility. It is with great regret that I must say that, although it is an Islamic teaching, the Islamic countries have been unable to unite amongst themselves."

(అనగా ఒకవేళ ఈ నిబంధనలను పాటించినచో ప్రస్తుతం నెలకొన్న విభేదాలన్నియు అంతమైపోయి శాంతి, సామరస్యతలతో కూడిన వాతవరణం నెలకొంటుంది. ఈ నిబంధన ఏమిటనగా, నిసమైన న్యాయబద్ధతను స్థాపించవలెను. ప్రతి దేశం తమ బాధ్యతను గుర్తించాలి. నిజానికి ఇది వాస్తవానికి ఇస్లామీయ బోధనయే అయినప్పటికి ఇస్లామీయ దేశాలు పరస్పరం ఐక్యతను నెలకొల్పడంలో విఫలమయ్యారని నేను ఎంతో బాధతో చెప్పవలసి వస్తుంది. ) (ప్రెస్ రిలీజ్ :అల్ ఇస్లాం. ఆర్గ్)

ఈ ఉపదేశం జాతి ఐక్యత ఏర్పడదానికి కావలసిన సూత్రాన్ని వివరిస్తుంది. ఇది లేకుండా ఐక్యతయే సాధ్యం కాదు. అనగా న్యాయబద్ధత మరియు పరస్పర సహకారం.

## కొన్ని మార్గదర్శకాలు:

ఫ్రాన్స్‌కు చెందిన 27వ జల్సా సాలాన సందర్భములో ప్రముఖ నాగరీకులు మరియు అతిథులను ఉద్దేశిస్తూ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు:

A true Muslim is a person who is himself peaceful and who strives to establish peace and harmony in the world

అనగా ఒక స్వచ్ఛమైన ముస్లిం స్వయముగా సామరస్యమును పాటిస్తూ, ప్రపంచంలో శాంతి, సామరస్యతలను నెలకొల్పుటకు ప్రయత్నిస్తాడు.

**(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 14 జులై 2020)**

"Islam's message of peace is universal, which is why our motto is Love for All, Hatred for None." (alislam.org/ Articles)

అనగా ఇస్లాం స్వయముగా శాంతిని బోధిస్తుంది. అందుకే మా నినాదం " అందరిని ప్రేమించు - ఎవ్వరిని ద్వేషించకు ".

(The Key to Peace Global Unity: Historic Address by Hazrat Mirza Masroor Ahmadaba, Khalifatul Masih V, Head of the worldwide Ahmadiyya Muslim Community, at the European Parliament in Brussels, Belgium)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా నాలుగు దశాబ్దాలుగా " ముస్లిం దేశాలు చెల్లాచెదురు కాకుండా అడ్డుకొను ఏకైక మార్గం ఐక్యత " అనే ముసల్మానులను ఉద్దేశించి హితోపదేశం చేశారు.

For decades, he has been advising Muslims that unity is the only way to free the Muslim world from the shackles of discord. (ALHAKAM 15th December 2023)

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 13 జూన్ 2025 నాటి తమ జుమా ప్రసంగంలో ఈరాన్ మరియు ఇజ్రాయిల్ యుద్ధాన్ని గూర్చి ప్రస్తావించుతూ దుఆలు కొనసాగించాలని ప్రోత్సహిస్తూ ఇలా తెలిపారు.

"ఇప్పుడు నేను ప్రాపంచిక పరిస్థితులను గూర్చి మాట్లాడాలను కుంటున్నాను. దుఆలు చేయండి అని పదే పదే తెల్పుతుంటాను.

యుద్ధం వ్యాపించే అవకాశాలు పెరుగుతూనే ఉన్నాయి. అల్లాహ్ తాలా ఈ వినాశనం నుండి మనలను సురక్షితముగా కాపాడమని అల్లాహ్ తాలాతో దుఆలు చేయండి. ఎందుకనగా ఇప్పుడు ఈరాన్‌పై కూడ ఇజ్రాయీల్ దాడి చేస్తుంది. ఈ యుద్ధం చాలా భయానక స్థితిలోకి మారిపోతుంది. ఇజ్రాయిల్ దేశ ప్రజలు ప్రస్తుతం ఒక్కొక్కటిగా ముస్లిం దేశాలన్నింటిని నాశనం చేయాలని చేస్తున్నారు. కాని ముస్లిం దేశస్థులు నిద్రపోతున్నారు. తమ అభివృద్ధి మరియు తమ ఇతర అవసరాలకు ప్రాధాన్యత నిస్తూ వాటి సాధనలోనే నిమగ్నమైపోయారు. ఏం జరుగుతుందో వారికి అర్థం కావడం లేదు. ముసల్మానుల నడవడిక సరిగ్గా లేదు. వారికి దుఆ వైపు శ్రద్ధ కూడ కలుగడం లేదు. ఇలాంటి పరిస్థితులలో కలిగే నష్టాన్ని గురించి ఎవరు కూడ అంచనా వేయలేరు.

అల్లాహ్ తాలా వారికి వివేకాన్ని ప్రసాదించుగాకా! ఇటు వైపు శ్రద్ధ కల్గు గాకా! తమ ఐక్యతను ఏర్పర్చుకోనుటకు ప్రయత్నించుదురు గాకా!.అంతేగాని వారు ఫలాన వర్గానికి చెందినవారు, వీరు ఫలాన వర్గానికి చెందనవారు కావున మేము వారికి సహాయం అందించము అని చూడకూడదు. అన్ని దేశాలు ఆపదలోనే ఉన్నాయి. ఎందుకనగా అల్ కుఫ్రు మిల్లతున్ వాహిద గా ఏర్పడింది. అవిశ్వాసులందరు ఒకే జాతిగా ఏర్పడినారు. కావున ముసల్మానులు కూడ ఒకే సమాజంగా మారవలసి అవసరం ఉన్నది. అప్పుడే వారు కాపాడబడుతారు. లేనిచో ఎలాంటి ప్రయోజనం లేదు.

అల్లాహ్ తాలా అమాయకులందరిని, పీడితులందరిని కాపాడును గాకా! మనం దుఆల వైపు ఎక్కువగా శ్రద్ధను చూపవలెను. అల్లాహ్ తాలా ఇట్టి భాగ్యమును మనకు కల్పించుగాకా!.

## అహ్మదియ్య జమాఅత్ యొక్క లక్ష్యం మరియు ఉద్దేశం:-

ఈ దైవ పరంపర లక్ష్యము మరియు ఉద్దేశమును గూర్చి తెలియజేస్తూ హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు: "నేను ప్రస్తావించిన ఈ విషయాలన్నియు ఈ జమాఅత్‌ను స్థాపించుటకు గల ముఖ్యోద్దేముతో కూడినవి. ఇందుకోసం మనం త్యాగాలు చేయవలసి ఉంటుంది. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇందుకు సంబంధించిన ప్రకటనను కూడ అనేకసార్లు ప్రకటించారు. ఈ విషయాలన్నియు త్యాగాలను కోరుకుంటాయి. నేను ముందుగా తెల్పినట్లుగా కేవలం త్యాగాల ఘట్టాలను చదవడం వలన విప్లవం ఏర్పడదు. ఇందుకోసం ప్రతి అహ్మదీయ్య మహిళకు హాజర వలె మారవలసి ఉంటుంది. ప్రతి అహ్మదియ్య యువకుడు ఇస్మాయీల్‌గా మారవలసి ఉంటుంది. ప్రతి దేశం, ప్రతి జాతి, ప్రతి వంశీయులకు చెందిన ప్రతి ఒక్క అహ్మదీయుడు ఈ ప్రామాణికాన్ని నెలకొల్పినప్పుడే మనం ప్రపంచంలో ఒక ఐక్యతను సృష్టించగలము. "

**(జుమా ప్రసంగం 31 జులై 2020)**

సయ్యిదినా హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అహ్మదియ్య ఖిలాఫత్ శతాబ్ది వేడుకల సందర్భములో అంతర్జాతీయ్య అహ్మదియ్య జమాఅత్ సభ్యులను ఉద్దేశిస్తూ ఒక మహత్తరమైన సందేశాన్ని అందించారు. ఆ సందేశంలో ఇలా తెలిపారు:

"ఇది దేవుని సృష్టి ధర్మం. ఎన్నడు అసత్య వాగ్దానాలు చేయని ఆ దేవుని వాగ్దానం ఇది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆదేశంతో ద్వితియ శక్తితో ముడిపడి ఉన్న హుజూర్ (అ) గారి ప్రియమైన జమాఅత్ సభ్యులు తప్పకుండా ప్రపంచంపై ఆధిక్యతను సాధిస్తారు. ఎందుకనగా అల్లాహ్ తాలా వారికి తోడుగా ఉన్నాడు. దేవుడు మనకు తోడుగా ఉన్నాడు. నేటికి ఈ ద్వితియ శక్తికి 100 సంవత్సరాలు పూర్తి అవుతున్నాయి. ప్రతి రోజు మనం ఒక క్రొత్త వైభవంతో ఆ వాగ్దానం పూర్తి కావడాన్ని చూస్తున్నాము. ... కావున హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వితియ శక్తితో ముడిపడి ఉంటూ ప్రతి ఒక్కరు తమ శక్తి సామర్థ్యముల మేరకు లక్ష్యాన్ని పూర్తి చేయుటకు ప్రయత్నించడం ప్రతి అహ్మదీయుడి బాధ్యత. నేడు ఈ ముహమ్మదియ్య మసీహ్ లక్ష్యాన్ని ప్రపంచంలో సుస్థిర పర్చడానికి, ఐక్యత అనే బంధంలో చేర్చడానికి గల ఏకైక మార్గం కేవలం అహ్మదియ్య ఖిలాఫత్‌తో ముడిపడి ఉండడం. తద్వార అల్లాహ్ తాలా దాసులు ప్రపంచంలో ఒక విప్లవాన్ని తీసుకరాగలరు. అల్లాహ్ తాలా ప్రతి అహ్మదీయుడికి పటిష్టమైన విశ్వాసంతో పాటు ఈ సత్యమైన వాస్తవికతను

ప్రపంచంలోని ప్రతి ఒక్కరికి చేరవేయు భాగ్యాన్ని కల్పించుగాకా!" ఆమీన్.

**(ప్రసంగాల సమూహం, అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఇమాం హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ సాహెబ్, ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్. పేజి 18-20, ప్రచురణ ఇస్లాం ఇంటర్నేషనల్ పబ్లికేషన్ యు.కే)**

## అహ్మదీయులను ఉద్దేశించి ప్రసంగం:-

జాతి ఐక్యతను గూర్చి హుజూరే అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారు పదే పదే అహ్మదీయులకు ప్రత్యేక అంశాలవైపు శ్రద్ధను కల్పించారు. ఆయా ఉపదేశాలలో కొన్ని ముఖ్యమైన సూచనలను ఈ ఇక్కడ పేర్కొంటున్నాము.

**జమాఅత్ మరియు ఐక్యత:** ఒకే సమాజంగా ఉండడం వలన కలిగే శుభములు ఒకటి ఐక్యమత్యంగా ఉండడం, ఐక్యతగా ఉండడం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ లక్ష్యం కొరకే అవతరించారు. మహ్దిమౌవూద్ అవతరణ లక్ష్యం కూడ ఇదే. అనగా ముసల్మానులను ఒకే హస్తముపై ఏకం చేయడం, ఒకే సమాజంగా తీర్చి దిద్దడం.

**(జుమా ప్రసంగం 26 అక్టోబర్ 2018)**

**జమాఅత్ మరియు ఐక్యమత్యం:** జమాఅత్పైన అల్లాహ్ తాలా హస్తం తోడుగా ఉంటుంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాల ద్వార కూడ మనకు ఈ విషయమే తెలుస్తుంది. ఐక్యమత్యం ఏర్పడనంత వరకు మనకు అల్లాహ్ దొరకడు, ఇతర విజయాలు లభించవు. ఎవరైతే కలిసిమెలసి ఐక్యమత్యంగా ఉంటారో అల్లాహ్ తాలా వారికే దొరుకుతాడు, వారికే సరైన దైవేకత్వపు అవగాహన లభిస్తుంది.

**(జుమా ప్రసంగం 5 డిసంబర్ 2014)**

**సామూహిక నమాజ్ మరియు ఐక్యమత్యం:** పరస్పరం కలుసు కోవడం వలన తప్పకుండా ఒకరకమైన ప్రభావం పడుతుంది. ఈ ఆదేశం విశ్వాసం పూర్తిగా బలహీనముగా ఉన్నవారికి చెందుతుంది. 5 సమయాలలో నమాజ్ కొరకు మస్జిద్కు రావడం వాస్తవమైన విశ్వాసం అనబడుతుంది. అల్లాహ్ తాలా మీకు ఈ మస్జిద్ను అనుగ్రహించినందున మీరు అందరు ఏకమై అట్టి ఐక్యమత్యపు దృశ్యాన్ని ప్రదర్శింపజేయవలెను.

**(జుమా ప్రసంగం 11 అక్టోబర్ 2019)**

నేటి కాలంలో అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన శిష్యుడును అవతరింపజేయగా, వారు మనకు నమాజ్ మరియు ప్రార్థనల యొక్క సరైన అవగాహనను కల్పించుటకు మార్గదర్శకం చేశారు. కావున మనం మన ఆధ్యాత్మిక స్థితిగతలును మెరుగు పర్చుకోవడం మరియు ఐక్యతను ఏర్పర్చడం కోసం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రియమైన శిష్యుడైన మసీహ్ మౌవూద్ మరియు మహ్దిమౌవూద్ను విశ్వసించామని ఒక వైపు వాగ్దానం చేస్తూ, రెండవ వైపు మన కర్మలు, ప్రత్యేకంగా ఇస్లాం ప్రాథమిక ఆదేశమును పాటించుటలో బలహీనత కలిగియున్నచో, ప్రాథమిక విధిలో లోపమున్నచో ..... మనము మన ఆధ్యాత్మిక స్థితిని మెరుగుపరచుకొనుటకు, అల్లాహ్ తఆలా ఆదేశమును పాటించుటకు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వలసల్లం ఆదేశమును పాటించుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నమ్మినామని ఎలా మనము ప్రకటించగలము.

**(జుమా ప్రసగం 20 జనవరి 2017)**

## షూర (కార్యవర్గ సమావేశ) వ్యవస్థ:-

"ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కొన్ని విషయాలలో సలహాలు సేకరించడం నిజానికి మనలను సరైన మార్గంలో నడిపించడం కోసం, పరస్పరం సహకరించుకోవడం కోసం మరియు సలహాలు సంప్రదింపులతో పనులను పూర్తి చేయడం వైపు మార్గదర్శకం చేయడం కోసమే మరియు సమాజంలో ఐక్యతను సుస్థిర పర్చడం కోసమే అని గ్రహించాలి." **(జుమా ప్రసంగం 12 మే 2023)**

## సరైన నిర్ణయం మరియు ఐక్యత:-

"సరైన నిర్ణయం" అనే పదాన్ని విశ్లేషించడం ఎవరైన ఒక వ్యక్తి పని కదు. ఖుర్ఆన్కు అనుగుణముగా ఉన్నది, సున్నత్ అనుగుణముగా ఉన్నది, హదీస్కు అనుగుణముగా ఉన్నది, నేటి కాలపు న్యాయ, ధర్మ బద్ధులైన ఇమాం ఆదేశాలకు అనుగుణముగా ఉన్నది సరైన నిర్ణయం అనబడుతుంది. ఈ విధానం ద్వారనే జమాఅత్ ఐక్యమత్యంగా ఉండగలదు. హజ్రత్ం మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి అవతరణ కూడ ఈ లక్ష్య సాధనకే జరిగింది. అనగా ఐక్యతను ఏర్పర్చడం మరియు స్వచ్ఛ స్వభావం మరియు విధేయత గల ప్రజలతో ఒక సమాజంను ఏర్పాటు చేయడం." **(జుమా ప్రసంగం 2 నవంబర్ 2018)**

## ఆర్థిక స్థితి మెరుగుపర్చవలసిన అవసరం:-

జాతి ఐక్యతలో ఆర్థిక స్థితి కూడ చాలా ప్రభావాన్ని చూపుతుంది. కావున ఈ క్రమంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ఒక మార్గదర్శకమైన సూత్రాన్ని తెలిపారు: హుజూర్ ఇలా అన్నారు.

"ఈ పరిస్థితి కేవలం ఇక్కడే కాదు, అమెరికాలో ఉన్నది, ప్రపంచం మొత్తం మీద ఉన్నది. మొత్తానికి నేను తెల్పినట్లుగా దైవశక్తి చివరికి తన అద్భుతాన్ని చూపుతుంది. ఒక స్థాయికి చేరుకున్న తరువాత ప్రజలు ఋణాన్ని తీర్చలేని పరిస్థితి రాగానే బ్యాంక్లకు తెలివి వచ్చింది. అప్పుడు వారు మనం మన ధనంను ఋణంగా ఇవ్వడం లేదు, ఇతరుల ధనంను ఋణంగా ఇస్తున్నాము అని గ్రహించారు. అందువలన బ్యాంక్లు ఋణాలు ఇవ్వడం మానివేశాయి. అనవసరమైన వాటికి ఋణాలు ఇవ్వడం మానివేయడమే కాకుండా అవసరం ఉన్నవాటికి కూడ ఋణాలు ఇవ్వడం మానివేశాయి. దాని ఫలితముగా పూర్తి ఆర్థిక వ్యవస్థ ప్రభావితమైనది. దేశ ఆర్థిక స్థితి చిన్నాభిన్నమైనది. ఎందుకనగా ఒకరు మరొకరిపై ఆధారపడి ఉన్నారు. అందుకే ప్రపంచం మొత్తం ఈ విపత్తుకు బలిఅయిపోయింది."

హుజూర్ ప్రపంచాన్ని ఉద్దేశిస్తూ ఇలా అన్నారు. "ఇవన్నియు అనగా ప్రపంచంలో ఆర్థిక సంక్షోభం దృశ్యం కనిపిస్తుంది. దీనికి అసలు కారణం ఏమిటనే విషయం వైపు ఇంకా ప్రపంచీకుల దృష్టి వెళ్ళడం లేదు. ఆ కారణం ఏమిటనగా, సర్వశక్తివంతుడైన మరియు సర్వసంపదలకు యజమాని అయినా నిజమైన దైవం అల్లాహ్ను విశ్వసించక పోవడం. లేదా విశ్వాసపు హక్కును చెల్లించక పోవడం. దీనిని కూడ అవిశ్వాసంగానే చెప్పుకోవచ్చును. భూమ్యాకాశాలను సృష్టించిన అల్లాహ్కు తనకంటూ ఒక చట్టం ఉన్నదనే విషయం వైపు అగ్రరాజ్యాలు, లేదా ఆర్థిక పరమైన సంపన్న దేశాలు లేదా కొంత కాలం వరకు ఆర్థిక పరంగా నిలకడగా ఉన్నటు వంటి దేశాలు చాలా తక్కువ శ్రద్ధను చూపాయి."

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా మరల ఇలా తెలిపారు:.

"నేడు అహ్మదీయుల బాధ్యత ఏమిటనగా, అల్లాహ్ తాలాతో దూరంగా ఉండడ వలనే, దేవుని దాసుల హక్కులను చెల్లించడంలో ఆసక్తి కనబర్చక పోవడం, ఇతరుల సంపదలపై ఈర్ష్య అసూయలను కల్గియుండడం వలనే ఈ విపత్తులు, సంక్షోభాలు ఏర్పడుతున్నాయి అనే వాస్తవాన్ని ప్రపంచీకులందరికి తెలియజేయవలెను. కావున ఒకవేళ శాశ్విత పరిష్కారంను కోరుచున్నచో ఈ విషయాలను గూర్చి ఆలోచించవలసి యున్నది. కొన్ని బిలియన్ డాలర్లు లేదా కొన్ని బిలియన్ ఫౌండ్ల లోటు ఉన్నది. ఖర్చు చేయవలసి ఉన్నది. ఆర్థిక సహాయం కావలెను అనేది శాశ్విత పరిష్కారం కాదు. ఎందుకనగా ఈ ధనం కూడ గతంలో నష్టాన్ని చవిచేసిన సామాన్యుడి జేబులో నుండే సేకరించవలసి ఉంటుంది. నేడు ముస్లిం దేశాల పరిస్థితి కూడ ఇదే. ఆ దేశాలు అల్లాహ్ తాలా ఖుర్ఆన్లో వారి కోసం మార్గదర్శకం చేసిన మార్గదర్శకాలను వీడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు అనుగుణముగానే కొనసాగుతున్నాయి."

హుజూర్ అయ్యదహుల్లాహ్తాలా మరల ఇలా తెలిపారు:

"కాని ఇందుకోసం అల్లాహ్ తాలా యొక్క మసీహ్ మౌవూద్ ద్వారా మన వరకు చేరుకున్న పిలుపును కూడ వారు ఆలకించవలసి ఉంటుంది. ఎందుకనగా ఆ పిలుపును ఆలకించనిదే ఎలాంటి మోక్షం లభించదు. ఎలాంటి రక్షణ ఉండదు, ఎవరి పూచికత్తు ఉండదు."

"అట్టి తేజస్సు పరిధిలోకి చేరు భాగ్యమును అల్లాహ్ ప్రపంచానికి కల్పించుగాకా! తద్వారా అల్లాహ్ తాలా ఆదేశాలను ఆచరించక పోవడం వలన ఈ ప్రపంచంలో కొనసాగుతున్న విపత్తుల నుండి కాపాడబడును గాకా!. ఎందుకనగా నేడు అల్లాహ్ను పరిచయం చేయు, అతని వరకు చేరవేయుటకు ఈ ఒక్క మార్గమే ఉన్నది. ఈ మార్గమే దాసుడిని దేవుని యొక్క సరైన భక్తుడిని చేస్తుంది. ఆపై ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సరైన మరియు నిజమైన విధేయుడిగా, అనుసరుడిగా తీర్చి

దిద్దుతుంది. ప్రపంచీకులు ఈ అతి ప్రధానమైన సూత్రాన్ని, విధానాన్ని గుర్తించు భాగ్యమును అల్లాహ్ కల్పించుగాకా!"

**(జుమా ప్రసంగం 31 అక్టోబర్ 2008)**

అమీరుల్ మోమినీన్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జాతి ఐక్యతను గూర్చి ఇలా తెలిపారు: " ప్రవక్త (స)ను అనుసరించడంలోని ఒక ఆంతర్యం ఐక్యత అనే హారంలో బంధించడం. అది కూడ ఖిలాఫత్ లేకుండా సాధ్యం కాదు. ఇతర ముసల్మానులు నిస్సందేహముగా నమాజ్‌లు చదువుతుంటారు. కాని ఐక్యత లేని కారణంలో వారి మనస్సులో పగుల్లు ఏర్పడ్డాయి. ఒకే అభిమతంను కల్గియున్నప్పటికి కూడ వర్గాలుగా విడిపోయి విభేదాలను సృష్టించుకున్నారు. ఉలమాలు తమ ఆస్థానాల కోసం, తమ లక్ష్యాల కోసం, ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉలమాలు రాజకీయ ప్రయోజనాలను కల్గియున్నందున ఒకరు మరొకరితో పోరాడుతుంటారు. వారిని అనుసరించే వారి పరిస్థితి కూడ వారిని పోలి ఉన్నది. "

**(జుమా ప్రసంగం 25 మే 2018)**

" అల్లాహ్ తాలా అహ్మదీయులపై అతి గొప్ప ఉపకారమును చూపాడు. కేవలం సంపూర్ణ మార్గదర్శకులైన సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో చేర్చునట్టి భాగ్యమును కల్పించడమే కాకుండా, నేటి కాలపు మసీహ్ మౌవూద్ మరియు మహ్ది మౌవూద్ జమాఅత్‌లో కూడ పాల్గొను భాగ్యమును కల్పించాడు. ఈ జమాఅత్‌లో ఒక వ్యవస్థ ఉన్నది. ఒక ఖిలాఫత్ వ్యవస్థ ఉన్నది. తెగింపు సాధ్యముకాని ఒక పటిష్టమైన పరంపర మీ చేతిలో ఉన్నది. కాని గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఈ పరంపర తెగిపోదు. కాని ఒకవేళ మీరు మీ చేతులను వదులుగా పట్టుకున్నచో మీరు పడిపోయే అవకాశం ఎక్కువగా ఉన్నది. అల్లాహ్ తాలా ప్రతి ఒక్కరిని ఇలాంటి స్థితి నుండి కాపాడుగాకా!. అందుకే అల్లాహ్ తాలా యొక్క త్రాడును గట్టిగా పట్టుకోని ఉండుము, జమాఅత్ వ్యవస్థతో ఎల్లప్పుడు ముడి పడి ఉండుము అనే ఆదేశాన్ని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. ఎందుకనగా నేడు ఆ త్రాడు లేనిచో మీ జీవితానికి అర్థం ఉండదు. "

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 17 అక్టోబర్ 2003)**

## అంతర్జాతీయ్య ఐక్యత:-

ఇక్కడ ప్రస్తావించవలసి మరొక విషయమేమనగా, హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా సర్వమతాల మధ్య శాంతి, సామరస్యతను పెంపొందించడం కోసం అంతర్జాతీయ్య స్థాయిలో జాతియ శాంతి సదస్సులను నిర్వహిస్తున్నారు. జాగరుకులను చేస్తున్నారు. శాంతి మార్గం అనే నినాదంతో అంతర్జాతీయ్య కార్యకలాపాలను ప్రారంభించారు.

ఈ క్రమంలోనే హుజూర్ అన్వర్ గారు

**ప్రపంచ సంక్షోభం మరియు శాంతి మార్గం**

అనే అద్భుతమైన పుస్తకాన్ని రచించారు. ఈ పుస్తకంలో హుజూర్ గారు వివిధ దేశాల పార్లమెంట్‌లలో, ప్రభుత్వ భవనాలలో చేసిన ప్రసంగాలు ఉన్నాయి. అంతేగాకా వివిధ దేశాల నాయకులకు వ్రాసిన పంపిన లేఖలు, సమావేశ విశేషాలు ఉన్నాయి. జాతి ఐక్యత కోసం ఐదవ ఖలీఫా గారు అత్యంత వైభవమైన చక్రవర్తి స్థాయిని గడించారు.

**జాతి ఐక్యత:-** హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా గారి ప్రయత్నాలను గూర్చి అన్యుల అభిప్రాయాలు:

జాతి ఐక్యతను సుస్థిర పర్చడానికి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి దైవిక కార్యకలాపాలు మరియు అంతర్దృష్టి గల మార్గదర్శకాలను అన్యమతస్థులు కూడ ప్రశంసించారు. ఈ క్రమంలో వారి అభిప్రాయాలు చదువరులకు ఆసక్తిని పెంచుతాయి.

తేది 4 డిసంబర్ 2012న హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా గారి గౌరవార్థం యురోపియన్ పార్లమెంట్ బరాల్జ్‌లో నిర్వహించిన ఒక కార్యక్రమములో పాల్గొన్న ఒక క్రైస్తవ పండితుడు బిషప్ హుజూర్ గారిని గూర్చి తన అభిప్రాయమును ఇలా తెలిపాడు.

" ఈ వ్యక్తి మాంత్రికుడు కాడు, కాని వారి మాటలలో మాంత్రిక ప్రభావం ఉన్నది. యాస నెమ్మదిగా ఉన్నది, కాని వారి నోటి నుండి వెలువడు పదాలు అసాధారణమైన శక్తిని, వైభవాన్ని, ప్రభావాన్ని కల్గియున్నాయి. ఇంతటి ధైర్యవంతుడిని నేను నా జీవితంలో ఎన్నడు చూడలేదు. ఒకవేళ వారిలాంటి ముగ్గరు వ్యక్తులు ఈ ప్రపంచానికి దొరికినచో ప్రపంచ శాంతిని గూర్చి, మాసాల వ్యవధిలో కాకుండా కేవలం రోజుల వ్యవధిలోనే ఈ భూమండలంపై ఆశ్యర్యపోయే విధముగా వారు ఒక గొప్ప విప్లవాన్ని సృష్టించగలరు. ఫలితముగా ఈ ప్రపంచం శాంతికి, సోదరభావానికి నిలయంగా మారిపోతుంది. నాకు ఇస్లాంను గూర్చి ఎలాంటి సదుద్దేశం లేదు. కాని వారి ప్రసంగం ఇస్లాంను గూర్చిన నా ఆలోచన దృష్టిని పూర్తిగా మార్చివేసింది. "

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 4 జనవరి 2013)**

అదే విధముగా మల్టా విశ్వవిద్యాలయానికి చెందిన ప్రొఫెసర్ అల్ఫ్రెడ్ కాస్సోలా (వీరు 30కి పైగా పుస్తకాలను రచించారు. మరియు ఇటాలియన్ పార్లమెంట్ సభ్యుడిగా కూడ ఉన్నాడు) గారు ఇలా పేర్కొన్నారు:

" కార్యక్రమం ఎంతో అద్భుతముగా నిర్వహించబడింది. చిన్న చిన్న విషయాలను గూర్చి కూడ జాగ్రత తీసుకోవడం జరిగింది. ఎక్కడ కూడ ఎలాంటి లోపం కనిపించలేదు. అహ్మదియ్య జమాఅత్ యొక్క అంతర్జాతీయ్య సోదరభావపు దృశ్యం మరియు నినాదం " అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు " ఎంతో గొప్ప ప్రాధాన్యత కల్గిన ప్రతీకకు నిదర్శనం. మానవజాతిని ఏకం చేస్తుంది. అన్ని రకాల కులమతాల, వర్ణ వ్యవస్థల నుండి మానవున్ని వేరు చేసి మానవత్వం వైపు నడిపించుటకు ఈ జమాఅత్ ఒక ఆధారం. ఖలీఫా (అయ్యదహు తాలా ) గారి ప్రసంగం అంతర్జాతీయ్య శాంతి స్థాపన కోసం చేస్తున్న కృషికి నిదర్శనంగా ఉన్నది. వాస్తవానికి అహ్మదియ్య జమాఅత్ ప్రపంచ ప్రజలందరి శాంతి, సామరస్యతల అన్వేషణలో ఉన్నది. చర్చాగోష్టిల ఒక ప్రత్యేక వేదికను ఏర్పాటు చేస్తున్నది. చివరికి రాజకీయ పరంగా కూడ జమాఅత్ ఇట్టి సమస్యను ఎంతో అద్భుతముగా ప్రవేశపెట్టుచున్నది. "

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 4 జనవరి 2013)**

మరల మాల్టా దేశం నుండే వచ్చిన మరొక అతిథి, వీరు రెండు కార్యక్రమాలకు నిర్మాతగా మరియు యాంకర్‌గా పని చేసినా ఇమన్ బర్తోలో గారు, తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ ఇలా అన్నారు.

"వాస్తవానికి గౌరవనీయులైన ఖలీఫాగారిని అత్యద్భుతమైన శాంతిదూత అని చెప్పవచ్చును. నేను వారి వ్యక్తిత్వం, శాంతిస్వభావం, ప్రపంచ సోదరభావం పట్ల వారు చేపట్టిన కార్యక్రమము మరియు కృషికి చాలా ప్రభావితుడిని అయ్యాను. "

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 4 జనవరి 2013)**

స్పేయిన్‌కు చెందిన ఒక పార్లమెంట్ సభ్యురాలు గౌ|| రోసికో లూపెజ్ గారు స్పేయిన్‌కు చెందిన టోలేడో రాష్ట్రానికి చెందిన కాంగ్రెస్ సభ్యురాలు. వారు ఇలా వ్రాసారు:

" ఈ కార్యక్రమం స్నేహం మరియు సోదరభావాలతో కూడిన ప్రభావాన్ని చూపింది. బర్సలేజ్‌లో జరిగిన ఈ కార్యక్రమం ఒక క్రియాశీల సమాజంను పరిచయం చేసింది. ఈ సమాజం నిరంతరం నిర్మాణాత్మక కార్యక్రమాలలో నిమగ్నమై ఉంటుంది. గౌరవనీయులైన మిర్జా మస్రూర్ అహ్మద్ గారి నాయకత్వంలో " అందరిని ప్రేమించు – ఎవ్వరిని ద్వేషించకు " వంటి నినాదంతో వివిధ జాతుల నుండి వచ్చిన అహ్మదీయులందరు

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None


Love for All Hatred for None
99493-56387
Prop:Muhammad Saleem
MASROOR HOTEL
TEA,TIFFIN,MEALS,CHICKEN-BIRYANI,FAST-FOOD AVAILABLE HERE
Near Naidu Petrol Pump, Khammam Rd. Warangal (Telengana)
Mohammad Saleem (Naib Ameer Zila Jamat Ahmadiyya Warangal (Telengana)

పరస్పరం కలిసి మెలసి ఉంటున్నారు. ప్రపంచం మత్తులో మునిగి పోతుంది. ఇక్కడ శాంతి, సామరస్యతలకు చెందిన సందేశం చాలా ప్రాధాన్యతను కల్గియున్నది. ఇలాంటి ప్రపంచంలో మీలాంటి వారిని గూర్చి తెలుసుకోవడమే ఒక గొప్ప అరుదు. మీ ఖలీఫా గారితో సంభాషించే లేదా తీవ్రవాదానికి వ్యతిరేకముగా వారు చేసిన ప్రసంగాన్ని వినడం కంటే అత్యద్భుతమైన విషయం మరేమి ఉంటుంది?. నేను మీ ఆలోచనలన్నింటికి పూర్తి మద్దతును తెల్పుచున్నాను. నేను ఈ దైవజనుడి తరుపున ప్రపంచపు మానవులందరి హక్కుల సాధన కోసం మరియు ప్రపంచంలో శాంతిని నెలకొల్పడం కోసం మీరు చెప్పిన విషయాలన్నింటిని ఏకీభవిస్తున్నాను. నేను ఎల్లప్పుడు మత ప్రాధిపతిక కొనసాగే దౌర్జన్యాన్ని నిరసిస్తూనే ఉంటాను. అల్లాహ్ మీపై ఎల్లప్పుడు కరుణించుగాకా!.

**(అల్ ఫజల్ ఇంటర్నేష్నల్ 4 జనవరి 2013)**

ప్రొఫెసర్ డాక్టర్ జీయాలోజెన్ బూకీనఫాసూకు చెందిన ప్రముఖ కంటి వైద్య నిపుణులు. మెడికల్ యూనివర్సిటి ప్రొఫెసర్‌గా మరియు ఆర్మీలో కర్నల్‌గా పని చేస్తున్నారు. మన కంటి ఇన్స్టూట్యూట్‌కు కూడ వస్తూ, పోతూ ఉంటారు. వారు మొదటిసారిగా పాల్గొన్నారు. వారు ఇలా అన్నారు. నేను మొదటి సారిగా జల్సాలో పాల్గొన్నాను. వేలాది మంది ప్రజలు ఒకే ఉమ్మడి లక్ష్యం కోసం ఒక ప్రాంతంలో ఏకం కావడం, ఒక ధార్మిక నాయకుని చుట్టూ ఏకం కావడం నన్ను చాలా ప్రభావితం చేసింది. అందరు ఐక్యమత్యంగా ఉన్నారు. అందరి ఏకీకృతమై ఉన్నారు. .. అనేక ప్రాంతాల నుండి, జాతుల నుండి, దేశాల నుండి విభిన్న శాఖలకు చెందిన వారై, వేరు వేరు సమాజిక వర్గాలకు చెందినవారైనను ఒక లక్ష్యం కోసం, ఒక ప్రాంతంలో, ఒకరి చేతిపై ఏకం కావడం అసాధారణమైన ఘట్టం. "

**(జుమా ప్రసంగం 4 ఆగష్టు 2023)**

హైటి నుండి మిష్టర్ యోవెల్ ట్యోరెన్ గారు హైటీ సాంస్కృతిక మంత్రి వర్యుల ప్రతినిధి ఇలా తెలిపారు. విభిన్న సాంస్కృతిని, రంగు, రూపులను కల్గియున్నప్పటికి, ప్రతి వ్యక్తి మరొకరితో ఒకే కుటుంబ వ్యక్తుల వలే కలిసిమెలసి పోతున్నారు. ప్రతి రోజు ఒకే రకమైన భోజనాన్ని అన్ని జాతులకు చెందిన ప్రజలు భుజిస్తున్నారు.

**(జుమా ప్రసంగం 4 ఆగష్టు 2023)**

మరల హేటికి చెందిన జిల్లా పోలీస్ అధికారి పిర్రే ఏమాన్యూయల్ గారు ఇలా తెలిపారు. అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు చెందిన యు.కే జల్సా సాలానలో పాల్గొని అతిథులలో ఒక అతిథిగా ఉండే భాగ్యాన్ని పొందాను. ఒక క్రైస్తవుడిగా ఈ జల్సాలో పాల్గొన్నందున నాకు కేవలం ఇస్లాంను గూర్చియే కాకుండా మతాలను గూర్చి కూడ చాలా విషయాలు నేర్చుకునే అవకాశం లభించింది. విభిన్న అభిమతాలు, సాంస్కృతులు, భాషలు మరియు దృశ్యాలతో ముడిపడి ఉన్న ప్రజలు. వీరి ఆచార వ్యవహారాలు కూడ భిన్నముగా ఉన్నా కూడ అందరు ఒకే విధముగా మారిపోయారు. ఇది విచిత్రమైన దృశ్యం. నిశ్చయముగా ప్రశంసించబడిన మరియు అనుకరించబడిన సమాజం.

**(జుమా ప్రసంగం 4 ఆగష్టు 2023)**

ఖజకిస్తాన్ నుండి వచ్చిన ఒక రాజకీయ నాయకురాలు ఇలా తెలిపారు: " ఈ దృశ్యాలన్ని చూసిన తరువాత, మీ అందరి మాటలు విన్న తరువాత, మీ ఉపన్యాసాలు విన్న తరువాత, ప్రపంచం మొత్తం అహ్మదీయ్య జమాఅత్ జెండా క్రింద ఏకం కావాలని నేను దుఆ చేస్తున్నాను. "

**(జుమా ప్రసంగం 1 ఆగష్టు 2008)**

చైనా నుండి ఓయూగూర్ ముస్లిం, మరియు వారి ప్రతినిధిగా వచ్చారు. వారు ఇలా తెలిపారు. " నేను, యు.కే మరియు యు.ఎస్ కు చెందిన రెండు జల్సాలలో పాల్గొన్నాను. జమాఅత్ కలిసి మెలసి పని చేయడాన్ని చూసినచో చాలా ఆశ్చర్యమేస్తుంది. జమాఅత్ యొక్క స్వచ్ఛంధ సేవకులు నిస్వార్థముగా సేవలందించడం చాలా ప్రభావితం చేసింది. ఈ జల్సా నవయువకులను ఐక్యమత్యం వైపు ప్రేరేపించింది. ఐక్యతతో కూడిన వాతవరణాన్ని సృష్టించింది.

**(జుమా ప్రసంగం 9 ఆగష్టు 2019)**

ఒక జపాని మహిళ ఇలా తెల్పినది: " ఇది ఒకరు మరొకరిని రెచ్చగొట్టుకునే సమయం కాదు. నిజానికి ఒకరు మరొకరితో ప్రేమగా వ్యవహరించే సమయం అని ఖలీఫా గారు అన్నారు. నిజంగా ఇది ఐక్యతను ఏర్పర్చునట్టి సమయం. ఖలీఫా గారు ప్రత్యేకించి జపానీయులమైన మాకు మా బాధ్యతలను గూర్చి శ్రద్ధను కల్పించారు. "

**(జుమా ప్రసంగం 27 నవంబర్ 2015)**

**తఅల్లుఖ్ హై వహదత్ కే చష్మే తెరా**
**మాఅరుఫ్ కి నెహ్‌రేం బహతా చలా జా**

(అక్మల్)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ అంతర్జాతీయ్య ఐక్యత, అభిమానం, సోదర భావంలను దైవ సహాయ సహకారాల సంకేతాలుగా నిర్ధారిస్తూ ఒక సందర్భములో ఇలా పేర్కొన్నారు.

" నేడు ఈ సుదూర ప్రాంతాలలో, అనేక దేశాలలో ఉన్న అహ్మదీయులు, వేరు వేరు జాతులకు, వేరు వేరు వంశాలకు చెందినవారు. ఖిలాఫత్‌తో అనుబంధాన్ని ఎవరు ఏర్పరుస్తున్నారు?. నిశ్చయముగా ఇవి అల్లాహ్ సహాయ సహకారాలే అని చెప్పవచ్చును. లేనిచో మానవుని ఆలోచనలకే అంతు చిక్కని అంశం ఇది. ... ఒక ప్రాపంచీకుడు ఈ విషయాన్ని అర్థం చేసుకోలేడు. జర్మనీలో ఒక అరబ్బుడు బైఅత్ చేశాడు. అతనికి తెలిసిన వారు నీవు ఖాదియానివి అయ్యావా? అని ప్రశ్నించారు. అందుకు ఆ నూతన అహ్మదీయుడు ఇలా సమాధానం ఇచ్చాడు. మీరు వంద మంది అరబ్బులు ఇక్కడ ఉన్నారు. అతడు కూడ అరబ్బుడే. మీరు ఏ ఒక్క మాటపై ఏకం కాలేక పోతున్నారు. అహ్మదియ్య జమాఅత్‌కు ఒక ఇమాం ఉన్నాడు. వారు చెప్పినట్లుగా జమాఅత్ సభ్యులు నడుచుకుంటారు. అందుకే వారి పనులలో శుభములు ఉన్నాయి. కావున నేను మీతో కలిసి పోవడానికి, వారిని వదిలి వేయడానికి మీలో ఉన్న ప్రత్యేకతలు ఏమిటో మీరు చెప్పండి." **(జుమా ప్రసంగం 27 మే 2022)**

**ఖౌమ్‌కే లోగో! ఇధర్ ఆవో కే నిక్‌లా ఆఫ్‌తాబ్**
**వాదియే జుల్‌మత్ మే క్యా బైటేహో తుమ్ లైల్ వ న్నహార్.**

అనగా: ఓ నా జాతి ప్రజలారా! సూర్యుడు ఉదయించాడు మీరు ఇటువైపు రండి. అంధాకారపు లోయలో మీరెందుకు రాత్రింబవళ్ళు కూర్చుంటున్నారు?.

**సమాప్తం**

---

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు:

" ప్రపంచం చాలా వేగంగా తన వినాశనం వైపు పరుగెడుతుంది. దానిని వినాశనం నుండి కాపాడవలెను. ఎందుకనగా నేడు అల్లాహ్ తాలా ముందు మోకరిల్లకుండా ఏ జాతి కూడ సురక్షితముగా ఉండదు. అందుకే ఆయా జాతులను కాపాడడం కోసం కేవలం ధార్మిక ప్రచారకులే నిర్ణయిత సంఖ్యలో, నిర్దేశిత ప్రామాణికంను పూర్తి చేయాలనే టార్గేట్ ఏర్పాటుచేసుకునే సమయం కాదిది. ప్రతి అహ్మదీయుడు అల్లాహ్ యొక్క ఈ సందేశాన్ని చేరవేయుటకు కృషి చేయునట్లుగా జమాఅత్ వ్యవస్థలు తగిన ప్రణాళికలను ఏర్పాటు చేసుకోవాలి. " **(అల్ ఫజల్, 8 జూన్ 2004)**

హుజూర్ అన్వర్ గారు ఇలా తెలిపారు: " ప్రపంచాన్ని ఏకేశ్వర ఆరాధనపై సుస్థిర పర్చడానికి, ఒకే ధర్మంపై ఏకం చేయడానికి అవసరమున్న ప్రత్యేక అంశం ప్రచారం. అల్లాహ్ తాలా యొక్క ఈ సందేశాన్ని అందించాలి. రెండవది తమ గుణగణాలను ఉన్నతమైనవిగా తీర్చిదిద్దుకోవాలి. మూడవది దుఆల ద్వారా అల్లాహ్ తాలా యొక్క సహాయాన్ని ఆర్జించాలి. కావున నేడు ప్రతి అహ్మది మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వైపునకు తమను ఆపాదించుకొనువారు ఈ కర్తవ్యమును అర్థం చేసుకోవలసిన అవసరం ఉన్నది. అప్పుడే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరింపజేయ బడిన లక్ష్య సాధనను సాధించుటకు అవకాశం ఏర్పడును.

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

# ఇస్లాం మతంలో న్యాయ మరియు ధర్మబద్ధమైన బోధనలు.

**(ఆరిఫ్ అహ్మద్ రబ్బాని, ముబల్లిఘ్ సిల్సిలా నషర్ వ ఇషాఅత్ ఖాదియాన్)**

వాస్తవానికి న్యాయమును మరియు ధర్మములను ఒకదాని నుండి మరొకదానిని వేరు చేయలేము. ఈ రెండు ఒకదానితో మరొకటి ముడిపడి ఉంటాయి. ఈ సూత్రాన్ని ప్రపంచంలోని వివేకవంతులు, మేధావులు అందరు అర్థం చేసుకుంటారు. నిజానికి ఏదేని సమాజంలోగాని లేదా దేశంలోగాని లేదా ప్రపంచంలోగాని న్యాయం ధర్మంను ఏర్పాటు చేసిన తరువాత కూడ అల్లరులు చెలరేగుతాయని కేవలం దుష్టులు మాత్రమే మాట్లాడగలరు. అందుకే నేడు మనకు ప్రపంచంలోని అనేక దేశాలలో అశాంతి, అల్లరులు అలజడులు కనిపిస్తూనే ఉన్నాయి. ఈ అశాంతి, అల్లరులు వివిధ దేశాలలో అంతర్గతముగా కనిపిస్తాయి. ఇతర జాతులతో వ్యవహరిస్తున్న విధానాల వలన బాహ్యముగా కూడ మనకు కనిపిస్తున్నాయి. ఇక అసలు విషయానికి వచ్చినచో మరోవైపు ప్రభుత్వాలు మాత్రం మేము న్యాయబద్ధమైన పాలసీలనే రూపొందిస్తున్నామని ప్రకటనలు చేస్తున్నాయి. ఇన్ని జరిగినప్పటికి శాంతి స్థాపనయే తమ ప్రథమ కర్తవ్యమని ప్రతి ఒక్కరు అంగీకరిస్తారు. సాధారణముగా ప్రపంచంలో రోజురోజుకు అశాంతి, అభద్రత భావం, అల్లరులు, అలజడులు పెరగిపోతున్నాయనడంలో ఎలాంటి సంశయం లేదు. దీని వలన ఎక్కడో ఒక చోట న్యాయసూత్రాలకు తూట్లు పడుతు న్నాయని ఖచ్చితముగా నిరూపితమవుతుంది. కావున ఎక్కడైన, ఎప్పుడైన అన్యాయం జరుగుతుందని తెలిసినచో వెంటనే అక్కడ దాని నివారణకు తగిన చర్యలు తీసుకోవడం చాలా అవసరం.

**(ప్రపంచ సంక్షోభం, శాంతి మార్గం, పేజి 73)**

న్యాయం ధర్మంలకు ఇస్లాంలో చాలా ప్రత్యేక స్థానం గలదు. వాటి స్థాపన కోసం చాలా ప్రత్యేకమైన శ్రద్ధను చూపించడం జరిగింది. న్యాయ పరిధి చాలా విస్తృతముగా ఉన్నది. దాని ప్రభావం ఒక వ్యక్తి నుండి సమాజం మొత్తం, నిజం చెప్పాలంటే మొత్తం మానవజాతి వరకు విస్తరించి ఉన్నది. ఇది ఎంత గొప్ప విశిష్టత అనగా సకల లోకాల సంరక్షకుడైన అల్లాహ్‌యే స్వయముగా ఈ విశిష్టతను కల్గియున్నాడు. అనగా అతడు న్యాయబద్ధుడు. న్యాయమును ఇష్టపడుతాడు. ఖుర్‌ఆన్ కరీంలో అల్లాహ్ తాలా ఈ విధముగా పేర్కొన్నాడు. వల్లాహు యఖ్జి బిల్ హఖ్ఖి. అనగా అల్లాహ్ తాలా ప్రతి విషయంలో న్యాయం, ధర్మం, సత్యంతో కూడిన తీర్మాణం చేస్తాడు. అదే విధముగా అన్ని రకాల వ్యవహారాలలో న్యాయ, ధర్మ బద్ధముగా తీర్పునివ్వాలని అల్లాహ్ తాలా ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలిపాడు. **వ ఇన్ హకమ్‌త ఫహ్‌కుమ్ బైనహుం బిల్‌కిస్తి ఇన్నల్లాహ యుహిబ్బుల్ ముఖ్‌సితీన్** (మాయిదా: 43) అనగా (ఒకవేళ అబద్దీకులు, మోసకారులు కూడ ఏదేని విషయంలో తీర్పుకోసం వచ్చినచో) ఒకవేళ నీవు తీర్మాణం చేస్తున్నచో (మా ఉపదేశాన్ని గుర్తుంచుకో) వారి మధ్యలో కూడ న్యాయబద్ధమైన తీర్పును ఇవ్వుము. అల్లాహ్ నిశ్చయముగా న్యాయబద్ధులనే ఇష్టపడుతాడు. ఆ తరువాత అల్లాహ్‌యే ప్రవక్త (స) నోటి నుండి ఈ పదాలను వెల్లడింపజేశాడు. **వ ఉమిర్‌తు లి అఅదిల బైనకుం** (షూఅరా: 16) అనగా నేను మీ మధ్యలో న్యాయ బద్ధమైన, ధర్మ బద్ధమైన తీర్పును ఇవ్వాలని అల్లాహ్ తాలా నన్ను ఆదేశించాడు.

ఈ ఖుర్‌ఆన్ మార్గదర్శకాల ఆధారంగా మన ప్రియతమ నాయకుడు, ప్రబోధకుడు హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారు ప్రతి అడుగులో, ప్రతి ఒక్కరితో న్యాయబద్ధముగా, ధర్మబద్ధముగా వ్యవహరించాలని ఆదేశించడమే గాకుండా తమ జీవితం మొత్తం అందుకు తగిన ఆచరణీయమైన ఉదాహరణను నెలకొల్పుతూ తమ సమాజానికి న్యాయం, ధర్మంను గూర్చి నేర్పించారు. ఒక కథనములో హజ్రత్ అబూహురైరహ్ రజి ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఆధరణమైన నీడ కాకుండా మరే ఆధరణమైననీడ లేని రోజున, అల్లాహ్ తాలా 7గురు వ్యక్తులకు తన ఆధరణమైన నీడలో స్థానంను కల్పించును. ఆ అదృష్టవంతులైన 7గురు వ్యక్తులను గూర్చి ప్రస్తావించుతూ మొట్టమొదట ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయబద్ధుడైన నాయకుడు అని తెల్పడం జరిగింది. ఈ విషయం ద్వారనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దృష్టిలో న్యాయానికి, ధర్మానికి ఉన్నటు వంటి ప్రాధాన్యత ఎంతో స్పష్టముగా అర్థమవుతుంది.

**(సహీ ముస్లిం)**

న్యాయం, ధర్మంల విశిష్ట గుణం ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర స్వభావంలోనే అంతర్లీనమై ఉన్నది. ఇందుకు అధారం ప్రవక్త (స) ప్రవక్తుత్వ వాగ్దానం చేయడానికి ముందే మనకు కనిపించింది. ఈ క్రమంలోనే ఒక కథనములో ఈ విధముగా గలదు. సాయిబ్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు. మూర్ఖత్వపు కాలంలో ఖాన కాబాను పునర్ నిర్మాణం చేస్తున్నప్పుడు వీరు కూడ అందులో పాల్గొన్నారు. ఆ సమయంలో హజరే అస్వద్‌ను దాని అసలైన ప్రాంతంలో ప్రతిష్టించే క్రమంలో మేమే ఆ రాయిని దాని అసలైన ప్రాంతంలో ప్రతిష్టింప జేస్తాము అని ఖురైష్‌కు చెందిన తెగలు పరస్పరం తగాదపడ్డాయి. చివరికి మూడవ వ్యక్తి తీర్పుకు అందరు అంగీకరించారు. ఈ క్రమంలోనే వారు ఇలా అన్నారు. రేపు ఉదయం వేళ అందరి కంటే ముందుగా ఎవరైతే ఇక్కడికి వస్తారో వారే మనకు న్యాయనిర్ణేత అని అంగీకరించారు. ఉదయం వేళ అందరి కంటే ముందుగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విచ్చేయగా అందరు ముక్త కంఠముతో న్యాసవంతుడు వచ్చాడు అని పలుకసాగారు. ఆ తరువాత ప్రవక్త (స) ముందు తమ తగాదను గూర్చి తెలియజేశారు. అందుకు దైవ ప్రవక్త (స) ఆ హజరే అస్వద్‌ను ఒక దుప్పటిలో పెట్టి, ఖురైష్‌తెగలకు చెందిన అనేక మంది నాయకులను ఆయా తెగలకు ప్రతినిధులుగా పిలిచి వారిని ఆ దుప్పటిని నలువైపుల నుండి పట్టుకొమ్మని సూచించి, దానిని దాని అసలు ప్రాంతానికి తీసుకవెళ్లారు. ఆ తరువాత దైవ ప్రవక్త (స) ఆ రాయిని తమ శుభప్రదమైన హస్తాలతో పైకి ఎత్తి దాని అసలైన ప్రాంతంలో ప్రతిష్టించారు.

**(మస్నద్ అహ్మద్, సంపుటి 3, పేజి 46, ప్రచురణ బీరూట్)**

మొత్తానికి ఈ కథనాల ద్వారా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణులన్నింటిలో **అఅదిలున్నాస్** అని ఎంతో స్పష్టముగా తెలుస్తుంది. అనగా అందరి కంటే గొప్ప న్యాయబద్ధులు అని అర్థం. ప్రవక్త (స) మానవ జీవితపు ప్రతి దశలో న్యాయం, ధర్మంలను గూర్చి హితోపదేశం చేశారు. ఆపై అత్యుత్తమ ఆదర్శమును కూడ స్థిరపరిచారు.

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు, ఆధ్యాత్మిక శక్తుల ప్రభావం వలన ఖులఫాయే రాషిదీన్ మరియు ప్రవక్త (స) అనుచరులు వైవాహిక, సామాజిక, రాజకీయ, జాతీయ, అంతర్జాతీయ్య స్థాయిలో ప్రపంచ మానవాళికి న్యాయ బద్ధతతో కూడిన ఆదర్శమును చూపించారు. ఇట్టి ఉదాహరణకు మరెక్కడ కూడ సాటి కనిపించదు.

**ఇస్లాం పునరుద్ధరణ మరియు న్యాయం, ధర్మంల స్థాపన:-**

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ తరువాత తమ సమాజం చెడు మార్గంను అనుసరించునని హెచ్చరించడం జరిగింది. దానితో పాటు అట్టి అంధాకారములో నా మహ్దీ ఒకరు అవతరించును. అతడు నా సమాజపు సంస్కరణ బాధ్యతలను చేపట్టును అని శుభవార్తను కూడ ఇచ్చారు. అట్టి ఇమాం మహ్దిని గూర్చి ప్రత్యేకించి అతడు న్యాయబద్ధుడు, ధర్మబద్ధుడు అనే బిరుదులను కూడ ఇచ్చారు. అట్టి భవిశ్యవాణులకు అనుగుణముగా హిజ్రి 14వ శతబ్దపు ప్రారంభ కాలంలో హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని తానే మహ్ది అని ప్రకటన చేశారు. ఇతర సంస్కరణ కార్యక్రమాలతో పాటు న్యాయం, ధర్మంను కూడ పునరుద్ధరింప జేశారు. ఈ క్రమంలోనే వారు (అ) ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా కొన్ని సందర్భాలలో దౌర్జన్యుడైన కల్మా పఠనుడి కంటే న్యాయబద్ధుడైన అవిశ్వాసుడిని మెచ్చుకుంటాడు. "

**(మల్ఫూజాత్ సంపుటి 4, పేజి 249, అనుబంధం)**

మరొక చోట వారు (అ) ఇలా తెలిపారు. "సుగుణాలన్నింటిలో న్యాయమనే సుగుణం రాజసంను కల్గినది. ఒకవేళ ఈ సుగుణమే మానవునిలో కనుమరుగైనచో మిగిలినవన్నింటిని కోల్పోవలసి వస్తుంది. "

**(మల్ఫూజాత్ సంపుటి 3, పేజి 34)**

మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు. " ఖచ్చితమైన నిజం ఏమిటనగా, అల్లాహ్ తాలాకు ఎవరితో బాహ్యపరమైన అనుబంధం లేదు. అల్లాహ్ తాలా స్వయముగా న్యాయబద్ధుడు. కావున అతడు న్యాయబద్ధులకు మిత్రుడు. అతడు స్వయముగా ధర్మబద్ధుడు. కావున ధర్మ బద్ధులకు అతడు మిత్రుడు. అందుకే బాహ్యపరమైన అనుబంధాలను గూర్చి అతనికి పట్టింపు లేదు. నిష్టాపరతకు కట్టుబడి ఉండేవారిని అతడు తన అనుగ్రహంతో కాపాడుతాడు. అతనికి అండగా నిలుస్తాడు. "

**(మల్ఫూజాత్ సంపుటి 2, పేజి 310, ముద్రణ 2010)**

అదే విధముగా ప్రవక్త (స) మరొక హితబోధ చేశారు. " ఒక వ్యక్తి ఎంత న్యాయబద్ధముగా నడుచుకుంటాడో అంతే స్థాయిలో అతని మనస్సాక్షి ప్రకాశింపబడుతుంది. "

**(మల్ఫూజాత్ సంపుటి 5, పేజి 531, ముద్రణ 2010)**

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కేవలం ఉపదేశాలు ఇవ్వకుండా, న్యాయం, ధర్మం, సత్యంల అత్యంత వైభవమైన ఆదర్శమును నెలకొలిపారు. ఈ విషయంలో కేవలం మసీహ్ ప్రకటన తరువాతే ఈ ఆదర్శములు బహిర్గతమయ్యాయని కాదు, ఒక సత్యవంతుడికి నిదర్శనముగా నిలుచునట్టి ప్రకటన ముందు జీవితంలో కూడ ఇలాంటి ఆదర్శములు మనకు కనిపిస్తుంటాయి. వారు (అ) ఖుర్ఆన్ బోధనలకు అనుగుణంగానే ఎల్లప్పుడు సత్యం కొరకు నిలబడ్డారు. ఈ విషయాన్ని గూర్చి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపారు:

" మనం విశ్వసించినటు వంటి ఇమాం ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా నడుచుకుంటూ అన్యమతస్థులు ఆశ్చర్యపోవునట్లుగా తమ ఉదాహరణలను నెలకొలిపారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ ప్రకటనకు చాలా పూర్వపు, యుక్త వయస్సుకు చెందిన ఒక కథనములో ఇలా గలదు. ఒకసారి తమ తండ్రికి వ్యతిరేకముగా మోపబడిన ఒక వ్యాజ్యములో వారు (అ) పాల్గొన్నారు. న్యాయం ధర్మంను నెరవేరుస్తూ వారు సత్యంను సాక్ష్యముగా తెలిపారు. ఫలితముగా ప్రత్యర్థులకు లాభం చేకూరింది. వారి తండ్రిగారికి నష్టం చేకూరింది. వారి వకీల్ నేను చెప్పి నట్లుగా నీవు సాక్ష్యం చెప్పనిచో నష్టం వాటిల్లు తుంది అని వారికి ముందే తెలిపాడు. అందుకు వారు ఏమైన జరుగనివ్వు, నేను మాత్రం నిజాన్నే చెబుతాను అని అన్నారు. మొత్తానికి న్యాయమూర్తి ప్రత్యర్థి పక్షంలో తీర్పు నివ్వడం జరిగింది. ప్రేక్షకులు తెలియజేసినదేమనగా, వ్యాజ్యము ఓడిపోయిన తరువాత, వారికి వ్యతిరేకముగా తీర్పు వెలువడిన తరువాత వారు (అ) కోర్టు నుండి సంతోషంగా బయటికి వచ్చారు. తీర్పుగురించి తెలియని వారు బహుశా వారు (అ) యే వ్యాజ్యము గెలిచి ఉండవచ్చునని భావించారు."

**(తారీఖే అహ్మదియ్యత్, సంపుటి 1, పేజి 72-73,ఆయినా కమాలాతే ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 5, పేజి 298, జుమా ప్రసంగం 10 నంబర్ 2017)**

ఇస్లాంలో న్యాయం, ధర్మానికి సంబంధించి మానవ వ్యక్తిగత జీవితం నుండి విస్తారమైన మానవ సమాజం వరకు మరియు అంతర్జాతీయ్య వ్యవహారాల వరకు ఎంతో గొప్ప బోధనలు, సూత్రాలు, ఉదాహరణలు స్పష్టముగా కనిపిస్తూనే ఉంటాయి. అందుకు ఉదాహరణలు కూడ ఎక్కడ కనిపించవు. ఖుర్ఆన్ షరీఫ్ సామాజిక, ఆధ్యాత్మిక, రాజకీయ, జాతియ్య , అంతర్జాతియ్య స్థాయిలన్నింటిలో న్యాయంను సుస్థిరం చేయమని వివరణాత్మకముగా బోధిస్తుంది. ఖుర్ఆన్ కరీంలోని అనేక చోట్ల అనేక విధాలుగా ఈ ఆదేశాన్ని గూర్చిన ప్రస్తావనలు గలవు. వాటిలో నుండి న్యాయం, ధర్మంనకు ప్రత్యక్షముగా అనుబంధమైన ఉన్నటువంటి ఖుర్ఆన్ కరీంకు చెందిన ప్రాథమిక మరియు మార్గదర్శకమైన సూచనలను ఎంతో స్పష్టముగా వివరించడం జరిగింది. వాటికి అనుగుణముగా ఆచరించి చూపిన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖులఫాల సూచనల రూపంలో ఈ క్రింద ప్రవేశ పెడుతున్నాము.

**మానవజీవితానికి చెందిన అన్ని దశలలో, అన్ని వ్యవహారాలలో పూర్తిస్థాయిలో న్యాయంను, ధర్మంను పాటించాలని చేసిన సాధారణ బోధన:**

ప్రపంచంలో న్యాయాన్ని ధర్మాన్ని స్థాపించడానికి ఉన్న ఏకైక మార్గం అల్లాహ్ తాలా ప్రీతిని ఆకాక్షించడం. ఈ ప్రీతి లేనిచో ప్రపంచం నుండి అన్యాయాన్ని, అధర్మాన్ని రూపుమాపుటకు కావలసిన ఉన్నతమైన ప్రమాణికం ఏర్పడనే ఏర్పడదు. ఈ సూత్రాన్నే తెలియజేస్తూ అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ విధముగా ఆదేశిస్తున్నాడు. **యా అయ్యుహల్లజీన ఆమనూ కూనూ ఖవ్వామీన బిల్ ఖిస్‌తి షుహదాఅ లిల్లాహి వలౌ అలా అన్‌ఫుసికుం అవిల్ వాలిదైని వల్ అఖరబీన ఇన్ య్యకున్ ఘనియ్యన్ అవ్ ఫకీరన్ ఫల్లాహు అవ్‌లా బిహిమా ఫలా తత్తబిఉల్ హవా అన్ తఅదిలూ వఇన్ తలుఊ అవ్ తుఉరిజూ ఫ ఇన్నల్లాహ కాన బిమా తఅమలూన ఖబీర ం** (అన్నిసా:136) అనగా ఓ విశ్వాసులారా! మీకు, మీ తల్లిదండ్రులకు, మీ బంధుమిత్రులకు గాని విరుద్ధముగానైన పరిపూర్ణముగా న్యాయమును పాటింపుడు. అల్లాహుకు సాక్షులుగా ఉండుడు. (ఎవ్వరిను ద్దేశించి సాక్ష్యమివ్వబడినచో) వారు కలవారైనను, లేని వారైనను వారిరువురి ఉ త్తమ హితోషి అల్లాహ్. (తుచ్ఛ) కోరికలను మీరు అనుసరించుచున్నంత వరకు మీరు న్యాయ సమ్మతముగా ప్రవర్తించలేరు. మీరు సాక్ష్యమును దాచి సత్యప్రకటనమునకు అవరోధము కలిగించినచో మీరు చేయుచున్నదంతయు అల్లాహ్ నిశ్చయముగా బాగుగా తెలుసుకొనగలడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు: " సత్యం, న్యాయంపై నిలకడగా ఉండుము. మీ ప్రతి సాక్ష్యం అల్లాహ్‌కు చెందినదై ఉండవలెను. " **(ఇస్లాం ఉసూల్‌కీ ఫిలాసఫీ, రూహాని ఖజాయిన్ సంపుటి 10, పేజి 361)**

మరొక చోట అల్లాహ్ తాలా ముసల్మానులకు ఇలా బోధించాడు. న్యాయం, ధర్మం అనేవి చిన్నవైన, తక్కువ స్థాయి కల్గిన పుణ్యములు. కావున న్యాయం, ధర్మంను మించిన ఉపకార స్థాయిని ఎంచుకొనుము. అనగా నీతో ఎవరు ఉత్తమముగా వ్యవహరించకున్నా కూడ నీవు మాత్రం వారిపట్ల ఉత్తమముగా వ్యవహరించుము. అంతకు మించి ఉపకారంతో వ్యవహరించుము. తల్లి తన పిల్లల పట్ల ఉపకారంతో వ్యవహరించినట్లుగా. ఈ విషయాన్నే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు.

**ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితాఇ జిల్ ఖుర్‌బా వయన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్‌బఘీ య ఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ం** (అన్నహల్:91) అనగా నిశ్చయముగా అల్లాహ్ న్యాయము, మేలు, బంధుమిత్రులకు చేయునట్టి సహాయం, చేయవలెనని ఆదేశించును. సిగ్గుమాలిన, పనికి మాలిన మాటలు, తిరుగుబాటు తనం నుండి ఆపును. మీరు గుణపాఠం పొందవలెనని మీకు అతడు ఉపదేశించును.

ఈ సూక్తిని విశ్లేషిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా మీ నుండి ఏమి కోరుతున్నాడు. కేవలం మీరు మానవజాతి పట్ల న్యాయబద్ధముగా వ్యవహరించుడు. ఆ తరువాత ఈ స్థాయిని మించి నీకు మేలు చేయనివారికి కూడ మీరు మేలు చేయండి. ఆ తరువాత ఆ స్థాయిని మించి దేవుని ప్రాణుల పట్ల మీరు వారి నిజమైన బంధువుల వలే మరియు తల్లులు తమ పిల్లల పట్ల సానుభూతిని చూపినట్లుగా మీరు కూడ సానుభూతిని చూపండి...... స్వాభావికముగా చూసినచో చివరిస్థాయి మేలు తల్లి మేలును పోలి ఉంటుంది. "

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పేజి 30)**

మరల ఇలా తెలిపారు:

మీరు ప్రపంచీకులతో న్యాయబద్ధముగా నడుచుకొనుము అని అల్లాహ్ ఆదేశిస్తున్నాడు. అనగా మీకు ఎంతైతే హక్కు ఉందో అంతే పొందండి. మానవజాతి పట్ల కూడ న్యాయబద్ధముగా వ్యవహరించండి. అంతకు మించి మీరు మానవ జాతి పట్ల సానుభూతిని చూపండి అని ఆదేశించడమైనది. అనగా విధి ధర్మంను మించి కేవలం మనస్సును గెలుచుకొను విధముగా వ్యవహరించుడు. నిజానికి ఉపకారంలో కూడ ఒక లోపం ఉన్నది. ఉపకారి ఏదోఒక రోజున అసంతృప్తికి గురై తన ఉ పకారాన్ని గుర్తుచేయవచ్చును. అందుకే ఈ సూక్తి చివరిలో ఈవిధముగా ఆదేశించడమైనది. అనగా సంపూర్ణ మేలు అనగా మీరు మానవజాతి పట్ల ఒక తల్లి తన పిల్లలను ప్రేమగా లాలించినట్లుగా మీరు కూడ లాలించండి.

ఎందుకనగా ఇట్టి ప్రేమ కేవలం మనస్సు నుండి వెలువడుతుంది కాని ఏదేనిని పొందాలనే కోరికతో కాదు. ఈ పిల్లవాడు నా మేలుకు ప్రతిఫలంగా తనకు ఏదేని ఇస్తాడనే ఆలోచన మనస్సులోనే కలుగదు. మానవజాతి పట్ల చేయునట్టి ఇట్టి మేలు సంపూర్ణ మేలుకు చెందిన తృతీయ స్థాయిగలది. దీనిని ఇతాయిజిల్ ఖుర్బా అనే పదంతో పేర్కొనడం జరిగింది. ”

**(చష్మయే మారిఫత్, రూహాని ఖజాయిన్, సంపుటి 23, పేజి 388, తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సంపుటి 5, పేజి 84)**

**అల్లాహ్‌తాలాతో కూడ న్యాయబద్ధముగా వ్యవహరించుటను గూర్చి ఇస్లామీయ బోధనలు:-**

ఏకేశ్వరుడైన అల్లాహ్‌కు ఏ విధముగానైన ఎలాంటి భాగస్వామ్యంను కల్పించినా కూడ అది అన్యాయమే అవుతుంది. ఇది న్యాయబద్ధమైన మతం, ధార్మిక కోణం. దీనిపై ఇస్లాం చాలా ప్రాధాన్యతను ఇస్తుంది. అల్లాహ్‌పై దౌర్జన్యం చేయకూడదని మనకు ఆదేశించడం జరిగింది. అల్లాహ్‌తో న్యాయముగా వ్యవహరించండి. అన్యాయం చేయకండి. అల్లాహ్ తాలాపై ఎవరు దౌర్జన్యం చేయగలరు?. మన దృష్టిలో దౌర్జన్యమునకు పరిమిత అర్థం ఉన్నది. ఎందుకనగా మనం దౌర్జన్యం అనగానే ఇతరులతో అన్యాయంగా వ్యవహరించడం, చిత్రహింసలకు గురిచేయడం అని భావించు కుంటాము. కాని దైవ ప్రవక్త (స) ఈ పదానికి విస్తృత అర్థాన్ని తెలిపారు. అల్లాహ్ తాలాతో న్యాయముగా వ్యవహరించడం అనగా ఏమిటి? అనే విషయాన్ని గూర్చి ఖుర్ఆన్ సూక్తి అవతరించింది. **అల్లజీన ఆమనూ వలం యల్‌బిసూ ఈమానహుం బిజుల్‌మిన్ ఉలాయిక లహుముల్ అమ్‌ను వ హుం ముహ్‌తదూన్** (అన్‌ఆమ్:83) అనగా విశ్వాసమునవలంబించు వారు తమ విశ్వాసమును ఏదేని అన్యాయము, అనుమానాస్పదము చేయని వారికే శాంతి సంపన్నమగును. వారు మార్గదర్శనము పొందువారు. ఈ సూక్తిని స్వయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం విశ్లేషించారు. కావున అబ్దుర్రహ్మాన్ బిన్ మసూద్ రజియల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఎప్పుడైతే ఈ సూక్తి అనగా **అల్లజీన ఆమనూ వలం యల్‌బిసూ ఈమానహుం బిజుల్‌మిన్** అవతరించినదో అనగా విశ్వాసమునవలంభించు వారు తమ విశ్వాసముకు అన్యాయమును కలుపని వారు. ” అనుచరులకు ఈ విషయం అర్థం చేసుకోవడంలో కష్టం కల్గింది. మనలో అన్యాయం చేయకుండా ఎవరు ఉంటారు అని ఆలోచనలో పడ్డారు. అందుకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా అన్నారు. దీని అర్థం మీరు చేయుచున్నది కాదు. దీని అర్థం లుఖ్మాన్ అలైహిస్సలాం ఉపదేశంలో ఉన్నది. వారు తమ కుమారుడితో అన్నారు. **యా బునయ్యా లా తుష్‌రిక్ బిల్లాహి ఇన్నష్‌షిర్క లి జుల్‌మిన్ అజీం** అనగా ఓ కుమారుడా! అల్లాహ్‌కు మరెవరిని సాటిగా చేయకుము. నిశ్చయముగా అన్యారాధన చాలా పెద్ద అన్యాయం.

**(సహి బుఖారి, హదీస్ :6937)**

**సామాజిక న్యాయం:-**

ఇస్లాం సామాజిక న్యాయంకు చాలా ప్రాధాన్యతను ఇచ్చింది. దీనిని ఎంతగా సుస్థిరపర్చిందనగా, ప్రపంచంలోని ఏ మతము కూడ ఈ కోణంలో అంతగా సుస్థిరపర్చలేదు. సామాజిక న్యాయం యొక్క స్ఫూర్తిని చూసినచో తల్లిదండ్రుల పట్ల ఉత్తమముగా వ్యవహరించవలెను. వారి ఉపకారములకు బదులుగా కనీస ఉపకార దృకృథంతోనైన వ్యవహరించవలెను. వారి హక్కులన్నింటిని న్యాయబద్ధముగా చెల్లించవలెను. ఈ విషయాన్ని గూర్చి అల్లాహ్ తాలా ఖుర్ఆన్ మజీద్‌లో అనేక చోట్ల ఈ విధముగా తెలియజేశాడు. **వఖజా రబ్బుక అల్లా తఅబుదూ ఇల్లా ఇయ్యాహు వబిల్ వాలిదైని ఎహ్‌సానన్** (బనీ ఇస్రాయీల్: 24) అనగా మీరు అల్లాహ్‌ను తప్ప మరొకరిని ఆరాధించకూడదని, తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించవలెనని మీ ప్రభువు తీర్మాణించి యున్నాడు.

తల్లి దండ్రులు ముస్లిమేతరులైనా కూడ ఒక ముసల్మానుడు తన తల్లిదండ్రులను అన్ని వేళలా మంచిగానే చూసుకోవాలని ఆదేశించడమైనది.

ఇస్లాం మానజీవితపు అన్ని దశలలో, అన్ని వ్యవహారాలలో అవి ఆర్థికపరమైన లేక సామాజికపరమైన, రాజకీయపరమైన, చట్టపరమైన అంశాలేగాని ఎల్లవేళల న్యాయాన్ని, ధర్మాన్ని పాటించాలని ఇస్లాం బోధిస్తుంది. తద్వార ఒక ప్రశాంతమైన పరిసరాలను ఏర్పాటు చేయాలని చూస్తుంది. అప్పుడు సమాజంలో శాంతి, బద్రతలు, ఐక్యత, పరస్పర సంబంధాలు, దేశసమఖ్యత వంటివి సాధ్యమవుతాయి. ఈ విషయాన్నే ఈ విధముగా తెల్పడమైనది. **ఇన్నల్లాహ యఅమురుకుం అన్ తువద్దుల్ అమానాతి ఇలా అహ్‌లిహా వ ఇజా హకమ్‌తుం బైనన్నాసి అన్ తహ్‌కుమూ బిల్ అద్‌లి ఇన్నల్లాహ నిఇమ్మా యిఙకుం బిహీ ఇన్నల్లాహ కాన సమీఅన్ బసీర** (నిసా: 59) అనగా మీరు న్యాసములను వాటి హక్కుదారులకు అందజేయవలెనని నిశ్చయముగా అల్లాహ్ మీకు అజ్ఞాపించుచున్నాడు. మీరు పాలించునప్పుడు న్యాయముతో పాలించుడు. అల్లాహ్ మీకు ఉపదేశించినది నిశ్చయముగా చాలా ఉత్తమమైనది. అల్లాహ్ నిశ్చయముగా సర్వ శ్రావణ సమర్థుడు సర్వ సాక్షి.

ఏ ప్రభుత్వమైన కూడ సమాజంలో సమానత్వంను మరియు సమన్యాయమును సుస్థిరపర్చడమే దాని ప్రథమ కర్తవ్యం. ఇది న్యాయబద్ధత లేనిచో సాధ్యం కాదు. రాజకీయపరమైన న్యాయమేమనగా, రాజ్యంలో నివాసించుతున్న ప్రజలందరికి సమానమైన హక్కులను కల్పించాలి. పాలకులు మరియు ప్రజల మధ్య కూడ న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన సమన్యాయంను చూపాలి. అనగా చట్టం పరిదిలో అందరు సమానమే. పేదలు, సంపన్నులు, తక్కువ జాతివారు, ఎక్కువజాతి వారు అనే వివక్ష ఉండ కూడదు. అప్పుడే న్యాయమైన, ధర్మమైన పాలన కొనసాగుతున్నట్లు. ఈ విషయంలో కూడ ఇస్లామీయ బోధనలు మరియు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నడవడికి ఎంతో ఆదర్శప్రాయముగా ఉన్నాయి. అందుకే ఖుర్ఆన్ మజీద్ న్యాయసమ్మతమైన పాలకులు మరియు వ్యవస్థీకృత అధికారులకు ఎంతో స్పష్టముగా న్యాయం, ధర్మంతో కూడిన బోధనలు చేసింది. అనగా వ ఇజా హకమ్‌తుమ్ బైనన్నాసి అన్ తహ్‌కుమూ బిల్ అద్‌లి అనగాగా మీరు ప్రజల మధ్య పాలనచేస్తున్న, తీర్పునిస్తున్నా న్యాయబద్ధముగా వ్యవహరించుము. హజ్రత్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శప్రాయమైన నడవడిక ఖుర్ఆన్ ఆదేశాలకు అనుగుణముగా ఉంది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు ప్రస్థానం చేయడానికి ముందు మదీనాలో యూద తెగలైన బనూ నజీర్, బనూ ఖురైజాలు ఉండేవి. బనూ నజీర్ ఎక్కువ జాతిగా భావించబడేది. అందువలన బనూ ఖురైజాకు చెందిన ఏ వ్యక్తి అయినా బనూ నజీర్‌కు చెందిన వ్యక్తిని హత్య చేసినచో అందుకు ప్రతికారంగా బనూ నజీర్ వారు బనూ ఖురైజాకు చెందిన అట్టి వ్యక్తిని హత్య చేసేవారు. ఒకవేళ బనూ నజీర్‌కు చెందిన వ్యక్తి బనూ ఖురైజాకు చెందిన ఏ వ్యక్తినైన హత్య చేసినచో కేవలం పరిహారంగా 100 సాఅల ఖర్జూరములను చెల్లించేవారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మదీనాకు విచ్చేసిన తరువాత ఒక నజీర్‌తెగకు చెందిన వ్యక్తి ఖురైజా తెగకు చెందిన వ్యక్తిని హత్య చేశాడు. బనూ ఖురైజా తన పరిహారంను కోరింది. అందుకు ధర్మకర్తగా దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను నియమించారు. అప్పుడు దైవ ప్రవక్త (స) మూర్ఖపు కాలం ఆనవాయితిని రద్దు చేస్తూ ఖుర్ఆన్ బోధనను అనుసరించి **వ ఇన్ హకమ్‌త ఫఅకుమ్ బైనహుం బిల్ కిస్‌తి** (మాఇదా:43) అనగా నీవు అట్టి యూదుల మధ్య తీర్మాణం చేయుచున్నచో న్యాయబద్ధమైన తీర్పును వెలువరించుము. కావున ప్రవక్త (స) ప్రాణానికి బదులుగా ప్రాణం అని తీర్పునిచ్చారు. **(అబూదావూద్, కితాబుదియ్యాత్, బాబ్ అన్నఫ్స్ బిన్నఫ్సి)**

బుఖారికి చెందిన మరొక కథనములో హుజూర్ (స) గారి న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన వ్యవహారాన్ని గూర్చిన మరొక సంఘటన కనిపిస్తుంది. ఒకసారి ఒక యూదుడు ఒక బాలిక మెడలో విలువైన ఆభరణాన్ని చూసి ఆ బాలిక తలను రాయితో కొట్టి నుజ్జునుజ్జు చేసి చంపాడు. ఆ బాలికను దైవ ప్రవక్త (స) వద్దకు తీసుకవచ్చారు. అప్పటికి ఆ బాలికలో కొన ఊపిరి ఉన్నది. ప్రవక్త (స) ఆ బాలికను నిన్ను ఫలాన వ్యక్తి హత్య చేశాడా? అని అడుగగా, ఆ బాలిక కాదని తలతో సైగ చేసి చెప్పింది. మరల ప్రవక్త (స) రెండవ వ్యక్తి పేరు చెప్పగా అప్పుడు కూడ ఆ బాలిక కాదని సమాధానం ఇచ్చింది. మరల దైవ ప్రవక్త (స) మూడవ వ్యక్తి పేరు చెప్పగా ఆ బాలిక అవును అన్నట్లుగా తల ఊపింది. ప్రవక్త (స) ఆ యూదుడిని పిలిపించి అడుగగా చివరికి అతడు తన నేరాన్ని అగీకరించాడు. కావున ఆ వ్యక్తికి ప్రతీకార చర్యగా మరణశిక్ష విధించడం జరిగింది.

**(బుఖారి కితాబుద్దియ్యాత్, బాబ్ మన్ అఖాద బి హిజర్)**

ఈ కథనము ద్వార తెలియునదేమనగా, ప్రవక్త (స) పూర్తి పరిశోధన చేయకుండానే, దోషి అని నిర్ధారించకుండానే ఎవరిని కూడ శిక్షించేవారు కాదు. నిజానికి ప్రవక్త (స) సంపూర్ణ న్యాయమును చేసేవారు. అందుకే ప్రవక్త (స) తమ సమాజీకులకు కూడ ఈ బోధనలనే ఆదర్శముగా చేశారు.

అదే విధముగా మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఒకసారి ఖురైష్‌లకు చెందిన అనుచరులు ఒక మఖ్జూమీ మహిళ విషయంలో చాలా చింతనలో ఉన్నారు. ఆ మహిళ దొంగతనం చేసింది. (ప్రజల నుండి సామాగ్రిని బదులుగా తీసుకొని తీసుకోలేదని మాట మార్చేది.) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ మహిళ చేతులను కోసివేయాలని ఆదేశించారు. ఆ ఖురైష్ అనుచరులు ఆ మహిళ వ్యవహారంలో ఎవరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో (సిఫారిస్సు చేయుటకు) సంప్రదింపులు జరుపెదరు అని చర్చించుకోసాగారు. ఆ తరువాత వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అత్యంత ప్రియమైన, అనుబంధీకుడైన ఉసామ బిన్ జైద్ రజిను ఎంచుకున్నారు. ఎందుకనగా ఉసామా రజి కాకుండా మరెవరికి కూడ ఈ విషయంలో మాట్లాడే ధైర్యం ఉండదని భావించారు. (కావున వారందరు హజ్రత్ ఉసామా రజిను ఆ మహిళ విషయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సిఫారిస్సు చేయమని నచ్చజెప్పారు) హజ్రత్ ఉసామా రజి (వారందరు ప్రోత్సహించడం వలన) ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో మాట్లాడినారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం (వారి మాటను విని ) ఇలా అన్నారు. నీవు అల్లాహ్ నిర్దేశించిన పరిదులలో నుండి ఒక పరిదిని గూర్చి సిఫారిస్సు చేస్తున్నావా?.ఆ తరువాత ప్రవక్త (స) నిలబడి ప్రసంగించారు. (తస్మియా, ఫాతిహా తరువాత ప్రసంగంలో) ఇలా అన్నారు. మీ కంటే పూర్వము గడిచిన ప్రజలను ఈ అలవాటే వారిని నాశనం చేసింది. వారిలో ఎవరైన ఉన్నత కుటుంబానికి చెందిన వ్యక్తి (అనగా ప్రాపంచిక పరంగా బలాన్ని, అధికారాన్ని కల్గిన వ్యక్తి) ఏదేని దొంగతనం చేసినచో (అతనిని శిక్షించకుండా) వదిలి వేసేవారు. ఒకవేళ ఎవరైన పేదవారు, తక్కువ కుటుంబానికి చెందిన వారు దొంగతనం చేసినచో వారిని శిక్షించేవారు. అల్లాహ్ ప్రమాణం! ఒకవేళ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కుమార్తే ఫాతిమా రజి దొంగతనం చేసినచో చేతులు కోసివేయుదును. (బుఖారి, ముస్లిం) ముస్లింకు చెందిన కథనములో ఇలా గలదు. హజ్రత్ ఆయిషా రజి ఇలా తెలిపారు. ఒక మఖ్జూమి మహిళకు ఒక అలవాటు ఉండేది. ఆమే ప్రజల నుండి ఏదేని వస్తువును బదులుగా తీసుకునేది. ఆ తరువాత తీసుకోలేదని మాట మార్చేది. అందువలన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఆమే చేతులను కోసివేయమని ఆదేశించారు. ఆ మహిళ బంధువులకు ఈ విషయంను గూర్చి తెలిసినపుడు వారు హజ్రత్ ఉసామా రజి వద్దకు వచ్చారు. వారు ఈ విషయంను గూర్చి హజ్రత్ ఉసామా రజితో చర్చించారు. (అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో సిఫారిస్సు చేయమని అన్నారు.) కావున హజ్రత్ ఉసామా రజి ఈ విషయంను గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో విన్నవించారు. ఆ తరువాత హదీస్‌లో పైన పేర్కొన్న పదాలే పొందుపర్చబడ్డాయి. **(మిష్కాతుల్ మసాబీహ్ హుదూద్‌కే ముఖద్దమామే సిఫారిస్సు కా బయాన్, హదీస్ 3568)**

మరల అల్లాహ్ తాలా మాయిదా అధ్యాయంలో శత్రువులతో కూడ న్యాయబద్ధముగా వ్యవహరించాలని ఆదేశించాడు.

**యా అయ్యుహల్లజీన ఆమనూ కూనూ ఖవ్వామీన లిల్లాహి షుహదాఅ బిల్‌ఖిస్‌తి లా యజ్‌రిమన్నకుం షనఆను ఖౌమిన్ అలా అల్లా తఅదిలూ ఇఅ్‌దిలూ హువ అఖ్‌రబు లిత్తఖ్వా వత్తఖుల్లాహ ఇన్నల్లాహ ఖబీరున్ బిమా తఅమలూన్.** (మాయిదా:9) అనగా ఓ విశ్వాసులారా! అల్లాహ్ ఆశయం కొరకు ధృఢముగా నిలువుడు. న్యాయము కొరకు సాక్షులైయుండుడు. ఒకజాతి పట్ల మీకుయున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయుకుందురు గాకా! న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము. అల్లాహ్‌కు భయపడుడు. నిశ్చయముగా మీరు చేయునదంతయు అల్లాహ్‌కు విధితమే.

ఇక్కడ ప్రస్తావించనున్న మరొక ముఖ్యమైన విషయమేమనగా, ప్రవక్త (స) కేవలం యూదులు మరియు ఇతరమతాలకు చెందిన వారి మధ్యనే న్యాయం, ధర్మంకు కట్టుబడిన తీర్పులు ఇవ్వలేదు. నిజానికి ఒక యూదుడు లేదా మరొక జాతి వ్యక్తితో ఏదేని ముసల్మానుడి మధ్య వివాదం నెలకొన్న కూడ ప్రవక్త (స) పూర్తి న్యాయబద్ధతతో తీర్పు ఇచ్చేవారు. ఈ ఖుర్‌ఆన్ సూక్తి **లా యజ్‌రిమన్నకుం షనఆను ఖౌమిన్ అలా అల్లా తఅదిలూ ఇఅ్‌దిలూ హువ అఖ్‌రబు లిత్తఖ్వా** అనగా ఏదేని జాతి పట్ల మీకు ఉన్నటువంటి శత్రుత్వం వలన మీరు న్యాయం చేయకుండా ఉండకూడదు. తప్పకుండా న్యాయం చేయండి కి అనుగుణముగా ఆచరించి ప్రళయకాలం వరకు ఒక సంపూర్ణ ఆదర్శంను వదిలివెళ్ళారు. ఈ క్రమంలోనే అబ్దుల్లాహ్ బిన్ హద్‌రదుల్ అస్లమీ రజి ఇలా ఉల్లేఖించారు. ఒక యూదుడి వద్ద ఈ అనుచరుడు కొంత నగదును తీసుకున్నారు. కాని చెల్లించు సమయం ముగిసిపోయింది. ఆ యూదుడు వచ్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో ఈ వ్యక్తి నాకు 4 దిర్హంల అప్పు ఉన్నాడు. కాని నాకు చెల్లించలచడం లేదు అని ఫిర్యాదు చేశాడు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అబ్దుల్లాహ్ రజితో ఆ యూదుడి హక్కును చెల్లించమని ఆదేశించారు. అందుకు అబ్దుల్లాహ్ రజి ఇలా విన్నవించుకున్నాడు. మిమ్ము సత్యంతో అవతరింప జేసిన ఆ అల్లాహ్ ప్రమాణం! నాకు ఆ అప్పు చెల్లించే స్థోమత లేదు అని అన్నాడు. అందుకు ప్రవక్త (స) మరల నీవు అతని హక్కును


**బదర్ వార పత్రికను స్వయముగా చదువండి, మీ మిత్రులతో కూడ చదించండి.**

సయ్యద్నా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 2004 సం॥ ప్రత్యేక సంచికను ప్రచురించు సమయంలో తమ సందేశమును పంపుచూ ఇలా తెల్పినారు:-

"బదర్ నిర్వాహకులు, పాఠకులు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా, ఈ బదర్ వార పత్రికను జమాఅత్ సభ్యుల ఆధ్యాత్మిక సంస్కరణ మరియు ప్రగతి కోసం జారి చేయబడినది. మన పూర్వీకులు క్లిష్టపరిస్థితులలో కూడ తమవంతు గా ప్రయత్నం చేస్తూ ఈ వార పత్రికను కొనసాగిస్తూ వచ్చారు. వారి స్వచ్ఛమైన సంకల్ప సిద్ధి, దుఆల వలనే నేడు ఈ పత్రిక మన వరకు చేరుకుంది. కావున అహ్మదీయులు అధిక సంఖ్యలో ఈ పత్రికను చదువుటకు ప్రయత్నించవలెను. దీని నుండి ప్రయోజనం పొందుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా భారతదేశ అహ్మదీయులందరికి ప్రత్యేకించి, ప్రపంచ అహ్మదీయులందరికి సాధరముగా ఈ పత్రికను చదువు భాగ్యము ప్రసాదిస్తూ, దీని శుభములను పొందుటకు అర్హులను చేయుగాకా! (ఆమీన్). "

హుజూర్ అన్వర్ గారి ఈ ఆదేశము మేరకు భారత దేశ అహ్మదీయ సభ్యులందరితో చేయు విన్నపం ఏమనగా, ప్రతి అహ్మదీయుడు ఈ వార పత్రికను తప్పక చదువుటకు ప్రయత్నించాలి. ఇందులో కేవలం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరియు హుజూర్ అన్వర్ జుమా ప్రసంగములు ప్రచురించబడుతాయి. అంతేగాకా ఈ వార పత్రిక ఉర్దూ, హిందీ, బెంగాళీ, తెలుగు, మలయాలం, తమిళం, కన్నడం, ఒరిస్సా వంటి భాషలలో కూడ ప్రచురించబడుతుంది. కావున ఈ పత్రికను మీరు స్వయముగా చదువుచు, మీ మిత్రులతో కూడ చదువించగలరని మా ప్రార్థన. ఇట్లు

Tel: +91-1872-224757 Mobile.: +91 9915379255 e-mail:managerbadrqnd@gmail.com MANAGER

చెల్లించుము అని ఆదేశించారు. అప్పుడు అబ్దుల్లాహ్ రజి మరల అదే సమాధానంను ఇచ్చాడు. అనగా మీరు మమ్ము ఖైబర్‌కు పంపినచో, యుద్ధ సంపదలో నుండి కొంత భాగంను ఇచ్చినచో నేను తిరిగి వచ్చిన తరువాత నీ అప్పు చెల్లిస్తానని నేను అతనికి చెప్పాను అని విన్నవించుకున్నారు. అందుకు ప్రవక్త (స) ఇప్పుడే అతని అప్పు చెల్లించుము అని ఆదేశించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఏదేని విషయాన్ని మూడుసార్లు పలికినచో అదే తుది తీర్పుగా భావించేవారు. కావున అబ్దుల్లాహ్ రజి వెంటనే బజార్‌కు వెళ్ళి, తలకు ఉన్నటు వంటి చిన్నపాటి వస్త్రాన్ని లుంగిగా కట్టుకోని, తాను లుంగిగా చుట్టుకున్న తన ఒక వస్త్రాన్ని తీసి 4 దిర్హములకు విక్రయించి ఆ నగదును తీసుకవచ్చి అతని అప్పు చెల్లించారు. ఆ సమయంలోనే అక్కడి నుండి ఒక వృద్ధురాలు వెళ్ళుతూ ఇలా అడిగింది. " ఓ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరుడా! ఏమైంది?." అందుకు అబ్దుల్లాహ్ రజి జరిగిన విషయాన్ని తెలియజేశాడు. వెంటనే ఆ వృద్ధురాలు తాను కప్పుకున్న వస్త్రాన్ని తీసి ఆ అనుచరుడికి ఇచ్చింది. అలా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం న్యాయబద్ధమైన తీర్పు వలన ఇరు పక్షాల వారికి మంచి జరిగింది.

**(ముస్నద్ అహ్మద్ సం॥3, పేజి 42)**

దేశ, అంతర్జాతీయ్య వ్యవహారాలలో ఇస్లాం న్యాయబద్ధమైన, ధర్మబద్ధమైన బోధనలు:-

ఇస్లాం దేశ, అంతర్జాతీయ్య వ్యవహారాలలోను న్యాయం, ధర్మంను ఒక ప్రాథమిక సూత్రముగా భావించమని బోధిస్తుంది. మీలో ఉన్న దేశభక్తి మరియు ఇతర దేశాల పట్ల మీకున్న శత్రుత్వం ఏ ఒక్కటికి కూడ మిమ్ములను న్యాయం నుండి దూరం చేయకుండా ఉండేలా చూసుకోమ్మని ఇస్లాం బలంగా చెబుతుంది. అందుకే **లా యజ్‌రిమన్నకుం షనఆను ఖౌమిన్ అలా అల్లా తఅదిలూ ఇహ్‌దిలూ హువ అఖ్‌రబు లిత్తఖ్వా** అనగా ఒకజాతి పట్ల మీకుయున్న శత్రుత్వము వలన దానికి మీరు అన్యాయము చేయుకుందురు గాకా! న్యాయము చేయుడు. అది ధర్మమునకు అత్యంత సమీపము అని బోధించడం జరిగింది.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా తెలిపారు. " ఇస్లాం ప్రతి ఒక్క వ్యవహారంలో పూర్తి న్యాయబద్ధముగా, సమానత్వముగా నడుచుకొమ్మని బోధిస్తుంది. ఈ క్రమంలోనే మాయిదా అధ్యాయపు 3వ సూక్తిలో అత్యంత విలువైన మార్గదర్శకం లభిస్తుంది. అందులో న్యాయం అనే స్ఫూర్తిని నెరవేర్చుటకు శత్రుత్వం, విద్వేషంలో హద్దులన్నింటిని దాటిన వారి పట్ల కూడ మీరు న్యాయబద్ధముగానే వ్యవహరించండి అని తెలియజేయడం జరిగింది. ఖుర్‌ఆన్ కరీం ఇలా తెల్పుచున్నది. ఎక్కడైన, ఎవరైన మీకు ఎలాంటి మంచి విషయంను గాని, మేలు చేకూర్చు విషయంను గూర్చిగాని తెలియ జేసినచో దానిని స్వీకరించుము. ఎక్కడైన, ఎవరైన మిమ్ములను అన్యాయం, పాపం వైపు తీసుకెళ్ళు విషయాలను గూర్చి తెల్పినచో మీరు వాటిని తిరస్కరించ వలెయును.''

**(ప్రపంచ సంక్షోభం, శాంతి మార్గం పేజి 76)**

నేటి కాలంలో సిద్ధాంతపరమైన విభేదాలు, సరిహద్దు తగాదాలు, లావాదేవిల సమస్యలు, యుద్ధం, సంధికి చెందిన వ్యవహారాలు అన్నియు ఏది న్యాయబద్ధముగా ఉన్నది? ఏది అన్యాయముగా ఉన్నది? అనే ప్రశ్నలు ఉత్పన్నం చేస్తున్నాయి. ఈ క్రమంలో కూడ ఖుర్‌ఆన్ కరీం మార్గదర్శకమైన సూత్రాలను తెలియజేసింది. నిజానికి ఇవే న్యాయబద్ధతకు ప్రామాణికాలు. అల్లాహు తాలా ఖుర్‌ఆన్ కరీంలో ఇలా తెల్పుచున్నాడు. **యా అయ్యుహన్నాసు ఇన్నా ఖలఖ్‌నాకుం మిన్ జకరిన్ అవ్ ఉన్‌సా వజఅల్‌నా కుం షుఊబన్ వ ఖబాయిల లి తఆరఫూ ఇన్న అక్రమకుం ఇన్‌దల్లాహి అత్‌ఖాకుం ఇన్నల్లాహ అలీమున్ ఖబీర్** (హుజ్‌రాత్: 14) అనగా ఓ జనులారా! నిశ్చయముగా మేము మిమ్ములను స్త్రీ, పురుషుల నుండి పుట్టించితిమి. మీరు ఒకరి నొకరు గుర్తెరుగుటకు మిమ్ములను జాతులు, వంశములలో విభజించితిమి. నిస్సందే హముగా అల్లాహ్ దృష్టిలో మీలో నుండి అందరి కంటే ఎక్కువ నిష్ఠాపరుడే అందరి కంటే ఎక్కువ గౌరవనీయుడు. నిశ్చయముగా అల్లాహ్ సర్వజ్ఞుడు, సదా జాగరూకుడు.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఖుర్‌ఆన్ కరీం ఈ బోధనలను గూర్చి వివరముగా తెల్పుచూ ఇలా పేర్కొన్నారు.

"సమన్యాయము అనే పునాధిపై ఏర్పడే అంతర్జాతీయ వ్యవహారాలను గూర్చి ఇస్లాం బోధించే బోధనలు నిజంగా శాంతిస్థాపనకు దోహద పడుతాయా? అని చూసినచో, అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలో ఎంతో స్పష్టముగా మన జాతులు, మన వంశాలు మన గుర్తింపునకు ఒక ఆధారమే అని తెలిపాడు. కాని అవి మనకు ఏ విధమైన ప్రాధాన్యతను గాని, వైభవాన్ని కల్పించలేవు. ఈ విషయాన్నే పవిత్ర ఖుర్‌ఆన్ ఎంతో స్పష్టముగా ఇలా తెలియజేసింది. ప్రజలందరు మానవులుగా సమానులే. ఆః హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ చివరి ప్రసంగంలో ముసల్మానులందరిని ఉద్దేశించి ఇలాగే ఆదేశించారు. వారు ఎల్లప్పుడు గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, ఏ అరబ్బుడికి ఏ అరబ్బేతరుడిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. అదే విధముగా ఏ అరబ్బేతరుడికి కూడ ఏ అరబ్బుడిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. మరల ప్రవక్త (స) ఇలా తెలిపారు. ఏ ఎరుపు వారికి ఏ నలుపు వారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. అదే విధముగా ఏ నలుపు వారికి ఏ ఎరుపు వారిపై ఎలాంటి ప్రాధాన్యత లేదు. కావున అన్ని జాతులకు , వంశాలకు చెందిన ప్రజలందరు సమానులే అని ఇస్లాం ఎంతో స్పష్టముగా తెలియజేసింది. ప్రవక్త (స) మరల ఈ విషయాన్ని కూడ తెలిపారు. ప్రజలందరికి ఎలాంటి వ్యత్యాసం లేకుండా, ఎలాంటి తారతమ్యాలు లేకుండా సమానమైన హక్కులు లభించవలెను. అంతర్జాతీయ్య శాంతి, సామరస్యతలకు పునాధులు వేయునట్టి ప్రాథమిక మరియు సువర్ణ సూత్రాలు ఇవి. " **(ప్రపంచ సంక్షోభం, శాంతి మార్గం పేజి 75)**

ఇస్లాం అంతర్జాతీయ్య వ్యవహారాలను చక్కదిద్దడం కోసం, కొనసాగించడం కోసం, సంపూర్ణ స్థాయికి చెందిన న్యాయ, ధర్మ సూత్రాలను వెల్లడించింది. ఇట్టి సూత్రానికి ధార్మిక ప్రపంచంలో మరెక్కడ ఉదాహరణ లభించదు. ఖుర్‌ఆన్ కరీం ఇలా తెల్పుచున్నది. **వ ఇన్ తాయిఫతాని మినల్ మోమినీన ఖ్‌తతలూ ఫఅస్‌లిహూ బైనహుమా ఫ ఇన్ బఘత్ ఇహ్‌దహుమా అలల్ ఉఖరా ఫఖాతిలూ ల్లతి తబ్‌ఘీ హత్తా తఫీఅ ఇలా అమిరిల్లాహి ఫ ఇన్ ఫఅత్ ఫఅస్‌లిహూ బైనహుమా బిల్ అద్‌లి వ అఖ్‌సితూ ఇన్నల్లాహ యుహిబ్బుల్ ముఖ్‌సితీన్** (హుజరాత్:10) అనగా విశ్వాసులకు చెందిన రెండు వర్గములు పోట్లాడినచో వారి మధ్య సంధి కుదుర్చుము. వాటిలోని ఒకటి రెండవ దానికి విరుద్ధముగాఆ ఎదురు తిరిగినచో అన్యాయము చేయుచున్న దానితో, అది అల్లాహ్ తీర్పువైపు తిరిగి వచ్చువరకు పోరాడుము. ఒకవేళ అది తిరిగి వచ్చినచో ఈ రెండింటి మధ్య న్యాయముతో కూడిన సంధిని కుదుర్చుడు. న్యాయము చేయుడు. నిశ్చయముగా అల్లాహ్ న్యాయము చేయువారిని ప్రేమించును.

ఈ సూక్తిఇలో విశ్వాసులు అనే పదాన్ని విశ్లేషిస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి ఇలా పేర్కొన్నారు.

" విశ్వాసులు అనే పదంను చూసి మోసపోకూడదు. విశ్వాసులు అనే పదాన్ని ఎందుకు ఉచ్చరించడం జరిగిందనగా, ముసల్మానులు ముసల్మానుల మధ్యనే తీర్మాణం చేయించుకుంటారు. వాస్తవానికి ఈ సూక్తి అన్ని జాతుల వారి కొరకు తనలో ఒక మార్గదర్శ సూత్రంను కల్గియున్నది."

**(తఫ్సీరే సఘీర్, పేజి 857అనుబంధం)**

హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఈ సూక్తినే విశ్లేషిస్తూ ఇలా తెలిపారు:

" ఒకవేళ .... ఏదేని దేశం పూర్తిగా అన్యాయముతో మరొక దేశంపై దాడి చేసినచో, ఆ దేశ సంపదపై అన్యాయముగా అధికారంను సాధించాలనుకున్నచో అట్టి దౌర్జన్యాన్ని అడ్డుకోవడానికి మిగిలిన దేశాలు ముందుకు రావాలి. ఇలా ముందుకు వచ్చినప్పుడు కూడ ఆయా దేశాలు ఎల్లప్పుడు న్యాయబద్ధముగా వ్యవహరించాలి. ఇస్లామీయ బోధనలతో కూడిన ఇలాంటి ముందడుగును ఎలాంటి పరిస్థితిలో వేయాలనే వివరణ హుజరాత్ అధ్యాయంలో పేర్కొనడం జరిగింది. అచట ఇలా గలదు. రెండు జాతుల మధ్య ఏర్పడిన అభిప్రాయ బేధాలు యుద్ధ రూపాన్ని దాల్చినచో మిగిలిన జాతులు ఆయా జాతులను చర్చలకు మరియు పాలన పరమైన షరతుల వైపు రావాలని ఒత్తిడి తీసుకరావలెను. తద్వారా వారు చర్చలను ఆధారం చేసుకోని సంధి కుదుర్చుకొనుటకు సిద్ధముకావలెను. కాని ఏదేని ఒక వర్గం సంధి కుదుర్చునట్టి నిబంధనలను తిరస్కరించినచో , యుద్ధాన్ని కొనసాగిస్తున్నచో మిగిలిన దేశాలు ఏకమై అట్టి యుద్ధాన్ని

ఆపడం కోసం ఎదురు తిరుగు దేశంతో యుద్ధం చేయవలెను. దౌర్జన్యం చేయునట్టి వర్గం ఓటమిని చవిచూసి సంధి కుదుర్చుకొనుటకు ముందుకు వచ్చినచో అప్పుడు మిగిలిన వారందరు సంధి కుదురునట్టి మరియు సుదీర్ఘకాలం వరకు శాంతిసామరస్యతలు నెలకొనునట్టి ఒప్పందంను రూపొందించుటకు ప్రయత్నించవలెను. "

**(ప్రపంచ సంక్షోభం, శాంతి మార్గం పేజి 76-77)**

**మతపరమైన అంశాలలో న్యాయసమ్మతమైన బోధనలు:-**

ఇస్లాం ప్రతి వ్యక్తికి మతపరమైన స్వేచ్ఛను కల్పించింది. ఇది కూడ పరిపూర్ణ న్యాయసమ్మతమైన బోధనలపై ఆధారపడి ఉన్నది. ఈ క్రమంలోనే అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు. **లా ఇక్రాహ ఫిద్దీన్ ఖత్తబయ్యన ర్రుషుదు మినల్ ఘై.** (బఖర:256) ఇస్లాంలో ఎలాంటి బలవంతం లేదు. మార్గదర్శకం చక్కగా, స్పష్టముగా ఉన్నది. దుర్మార్గం నుండి వేరుగా దూరంగా ఉన్నది. మరొక చోట ఖుర్ఆన్ ఇలా తెల్పుచున్నది. **అఫఅన్త తుక్‌రిహు న్నాస హత్తా యకూనూ మూమినీన్** (యూనూస్:99) ఓ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రజలు విశ్వసించాలని నీవు వారిని ఒత్తిడి చేస్తున్నావా?.

ప్రతి వ్యక్తి సిద్ధాంతపరమైన మరియు ఆత్మసాక్షిపరమైన స్వేచ్ఛను కల్గియుండడం అతని ప్రాథమిక హక్కు. బలవంతముగా, ఒత్తిడితో ఒకరిని ఏదేని సిద్ధాంతాన్ని స్వీకరించేలా చేయకూడదు. మతం, సాంప్రదాయలలో ఎలాంటి ఒత్తిడి, ఎలాంటి బలవంతం ఉండకూడదు. ఖుర్ఆన్ మరియు సున్నత్‌కు చెందిన అనేక పుటలను పరిశీలించి మరియు అనుచరులు రిజ్వానుల్లాహ్‌లను చూసినచో ఇస్లాం మతం విషయంలో ఎలాంటి ఒత్తిడికి అనుమతించలేదని ఎంతో స్పష్టముగా తెలుస్తుంది.

మతపరమైన విభేదాలను కూడ ఇస్లాం సదుద్దేశంతోనే చూస్తుంది. ఇస్లాం ఇతర మతాలను, సిద్ధాంతాలను, సాంప్రదాయాలను గౌరవిస్తుంది. ఇస్లాం విధానాలు ఇతర మతాలకు భిన్నముగా లేవు. ప్రతి మతస్థుడికి మతపరమైన, నాగరికపరమైన హక్కులు సమానంగా లభించే మానవ సమాజాన్ని నిర్మించాలని ఇస్లాం ఆశిస్తుంది. ముస్లింలు, ముస్లిమేతరులు పరస్పరం కలిసి మెలసిఉండే, మతసామరస్యం కొనసాగే, సత్కార, సాధువిత, న్యాయం, ధర్మంలు కల్గిఉండునట్టి ఒక సమాజానికి పునాది వేయాలని ఇస్లాం కోరుకుంటుంది.

ఇస్లాం మతపరమైన తారతమ్యాలు లేకుండా మానవులందరిని గౌరవించాలని బోధిస్తుంది. ఇస్లాం ముసల్మానులకు ఏయే ప్రాథమిక హక్కులను కల్పించినదో ఆయా హక్కులన్నింటిని ఇతర మతస్థులకు కూడ కల్పించింది.

ఇస్లాం మతాన్ని ప్రక్కన పెట్టి మానవులందరిని, వారు ఏ మతానికి చెందినవారైనను, ఏ సాంప్రదాయాన్ని పాటించు వారైనను గౌరవనీయులుగా పేర్కొన్నది. మానవున్ని సజీవంగా ఉన్నప్పుడు గౌరవించినట్లుగానే, మరణించిన తరువాత కూడ అంతే గౌరవించవలెను. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండి ఒక యూదుడి మృతదేహాన్ని తీసుకవెళ్ళడం జరిగింది. ప్రవక్త (స) లేచి నిలబడ్డారు. అందుకు అనుచరులు ఓ రసూలుల్లాహ్ ! ఇది ఒక యూదుని మృతదేహం అని విన్నవించు కున్నారు. అందుకు ప్రవక్త (స) **అవ లైసతు నఫసన్** అతడు మానవుడు కాదా?. అని అన్నారు. **(అబూదావూద్ బాబ్ లిల్ ఖియాము లిల్ జనాజతు)** అహజాబ్ యుద్ధంలో ఒక అన్యారాధన వ్యక్తి మృతిచెందాడు. అతని బంధువులు పరిహారం చెల్లించి ఆ మృతదేహాన్ని తీసుకవెళ్ళాలనుకున్నారు. ప్రవక్త (స) ఎలాంటి పరిహారం చెల్లించకుండానే వారికి ఆ మృతదేహాన్ని అప్పగించారు. ఎందుకనగా మానవుని క్రయ విక్రయం మానవుని గౌరవానికి వ్యతిరేకం. ఇస్లాం దృష్టిలో మానవ ప్రాణానికి ఎంత విలువ ఉన్నదో, దాని అంచన ఈ ఘటన ద్వార తెలుసుకోవచ్చును. అనగా ఒక నిరపరాధిని హత్య చేసినచో మొత్తం మానవ జాతినే హత్య చేసినట్లుగా పరిగణించబడును. ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడినచో మానవులందరి ప్రాణాలను కాపాడినట్లు అవుతుంది.

ఇస్లాం కంటే ముందు యుద్ధాల విషయంలో ఎలాంటి నిబంధనలు ఉండేవి కావు. విజయం సాధించిన వారు ఓటమిపాలైన వారిని రకరకాల చిత్రహింసలకు గురి చేసేవారు. మృతదేహాల రూపురేఖలను మార్చివేసేవారు. మానవ విలువలను అన్ని రకాలుగా అవమానించేవారు. ఇస్లాం యుద్ధంనకు ప్రామాణికతను నెలకొల్పింది. ఇస్లాం పిల్లలను, మహిళలను, వృద్ధులను హత్య చేయకూడదని ఆదేశించింది. బలహీనులపై, ధార్మిక పండితులపై ఖడ్గం ఎత్తకూడదని అడ్డుకున్నది. ఇస్లాం కేవలం శత్రువుల ఆగడాలను అరికట్టడానికి, దౌర్జన్యం నుండి కాపాడడానికి, బలవంతంగా ఆక్రమించు కోకుండా నిలవరించడానికి మాత్రమే యుద్ధం చేయుటకు అనుమతించింది.

అందుకే సమాజంలో ఉన్నటు వంటి ప్రతి ఒక్క వ్యక్తి బాధ్యత ఏమిటనగా, వారు మానవున్ని గౌరవించవలెను, మానవ ప్రాణానికి విలువ నివ్వవలెను. దౌర్జన్యం, దుర్మార్గం నుండి దూరంగా ఉండాలి. అన్యాయముగా ఎవరిని హత్య చేయకూడదు. ఇతరుల గౌరవమర్యాదలను తమ గౌరవ మర్యాదలుగా భావించవలెను.

జమాఅత్ సభ్యులకు న్యాయం ధర్మంను గూర్చి తెలియజేస్తూ హజ్రత్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా ఇలా తెలిపారు.

" నేను పారాయణం చేసిన ఆరాఫ్ అధ్యాయపు సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విషయాన్ని గూర్చి తెలియజేశాడు. ఆ సూక్తి అనువాదం ఈ విధముగా గలదు. నేను సృష్టించిన వారిలో సత్యంతో ప్రజలకు మార్గదర్శనం చేయువారు కూడ ఉన్నారు. అట్టి మార్గదర్శకం ద్వారనే న్యాయముగా వ్యవహరిస్తారు.

మార్గదర్శకం చేయువారు ఎల్లప్పుడు ఉంటారు. న్యాయం, ధర్మంను గూర్చి బోధిస్తుంటారు. ఆపై మార్గదర్శకం చేస్తూంటారు. నేడు కూడ సత్యంతో మార్గదర్శకం చేయువారు, న్యాయబద్ధముగా వ్యవహరించు వారే సఫలీకృతులవుతున్నారు. మానవుడు స్వయముగా సన్మార్గంను అనుసరించనప్పుడు ఇతరులకు ఎలా సన్మార్గంను గూర్చి తెలియజేయగలడు. స్వయముగా న్యాయబద్ధముగా వ్యవహరించనప్పుడు ఇతరులకు ఎలా న్యాయము చేయగలడు.

కావున ఒకవేళ మనం హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో చేసిన బైఅత్ వాగ్దానంను నెరవేర్చదలచినచో, వారి లక్ష్యమును పూర్తిచేయ దలచినచో, ఇస్లాం సందేశాన్ని ప్రపంచమంత వ్యాపింపజేయదలచినచో, ప్రచార హక్కును చెల్లించవలసినచో, ఈ నిబంధన మేరకు ఇస్లాం బోధించిన, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హితోపదేశం చేసిన, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు సూచించిన అన్ని ఉత్తమ సుగుణాలను అలవర్చుకోవలసి ఉంటుంది. అలా ఆచరించవలసి ఉంటుంది. ఒకవేళ మన సాక్ష్యం న్యాయబద్ధముగా లేనిచో, ఒకవేళ మన కుటుంబ, సామాజిక వ్యవహారాలు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హితోపదేశాలకు అనుగుణముగా లేనిచో, ఒకవేళ మన హృదయాలు శత్రువుల విషయంలో ఈర్ష్య, ద్వేష రహితంగా, పవిత్రముగా లేనిచో, అలాంటప్పుడు మన ప్రచారం నిజమైన మార్గదర్శకం చేయు ప్రచారం అనబడదు. మన పరిస్థితులను, మన న్యాయప్రామాణికాలను చూస్తూ అన్యులు ముందుగా మీరు సన్మార్గంను అవలంబించండి, ముందుగా మీ సమాజంలో న్యాయంను పాటింపజేయండి, ఆ తరువాత మాకు నేర్పించండి అని ఎదురు సమాధానం ఇచ్చెదరు. కావున ప్రతి అహ్మదీయుడిపై చాలా పెద్ద బాధ్యత ఉన్నది. తమ నడవడిక ద్వార ప్రచార మార్గాలను తెరువండి. మన నడవడిక ద్వార తెరుచుకోని ప్రచార మార్గాలు, ఇస్లాం ద్వార మన నడవడికను చూసి అవగాహన పెంచుకున్న ప్రజలు వారు ఇస్లాం విశిష్టతలకు ప్రభావితం కాకుండ ఉండలేరు.

**(జుమా ప్రసంగం, 10 నవంబర్ 2017)**

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలవు).**

# ధార్మిక ప్రపంచంలో శాంతి సందేశహరుడు

మౌలాన మునీర్ అహ్మద్ ఖాదిమ్ సాహెబ్ , సంపాదకులు బదర్ వార పత్రిక ఖాదియాన్.

నేటి ప్రపంచం సత్యం, సన్మార్గముల దాహర్తి, మరియు న్యాయం , ధర్మంల అన్వేశిగా ఉన్నది. ఎటు చూసిన అంధాకారము మరియు చీకటి తన నలుపు దుప్పటిని విస్తరించి కూర్చున్నది. కొన్ని చోట్ల జాతుల, వర్గాల తగాదలు, మరికొన్ని చోట్ల భాషపరమైన వాగ్వివాధములు. కొన్ని చోట్ల మతం పేరుతో అల్లరులు, మరికొన్ని చోట్ల పొరుగు దేశం పట్ల విభేధాలు, వ్యతిరేకతలు. మొత్తానికి మానవులు తమ నలువైపుల వినాశనం, అంతానికి చెందిన అతి భయంకరమైన ఖందకాలను తవ్వుకొని కూర్చున్నారు. ఒకవేళ వాటిని పూర్తి వేసి ఒక మార్గమును వేయాలనుకున్నా కూడ అతని పరిధి నుండి బయటికి వెళ్ళిపోయిన దుస్థితి. బద్ధ శత్రుత్వం అనేది సంకుచిత భావాలకు జన్మనిచ్చింది. అందువలన దౌర్జన్యం, అణిచివేతల భయంకర జిన్నాతులు ప్రపంచంలో నలువైపుల తిరుగుతూ కనిపిస్తున్నాయి. ఒక ఆయుధాల విషయానికి వచ్చినచో ఎంత భయంకరముగా పోటి పడుతున్నారు అనగా, ఒకవేళ నేడు ఆయుధాల పరుగు పందెంను అడ్డుకోవాలని ప్రయత్నించినా కూడ అడ్డుకోవడం ప్రక్కన పెట్టినచో చివరికి ఆయుధాల ఉత్పత్తిని తగ్గించు విషయంపై కూడ అగ్ర రాజ్యాలు ఒకే వేదికపై ఏకం కాలేక పోతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో సర్వోన్నతమై స్థాయి కల్గిన మానవ జాతి ఏమి చేయాలి?. నిరాశ, నిస్పృహలకు గురై తమ స్వచ్ఛమైన ప్రయత్నాలను వదిలివేయాలా? లేక మనుగడకు చెందిన ఏదేని ఆశా కిరణం కోసం ఎదురు చూడాలా?. కాని నేడు ఈ కార్యన్ని కొనసాగించే స్థోమత ఎవరికి లేదు. అందుకే ఇందుకోసం అల్లాహ్ తాలా ఈ కాలంలో ఇమాం హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను, వారి వైభవంతులైన ఖలీఫాలను, వారి జమాఅత్‌ను ఈ కార్యము కొరకు అవతరింపజేశాడు. ఆ జమాఅత్ పేరుయే అహ్మదియ్యా ముస్లిం జమాఅత్.

కాని ఎంతో విచారంతో తెలియజేయు విషయమేమనగా, స్వయముగా ముస్లింలు అనబడేవారు కూడ ఇస్లాం యొక్క శాంతియుత బోధనల నుండి దూరం ఉండడమే కాకుండా, ఇస్లాం యొక్క అందమైన రూపాన్ని వారు ఎంతో కళాహీనముగా మార్చివేశారు. అందువలన అన్య మతస్థులు కూడ ఇస్లాం ఒక రక్తపాత మతం, ఇస్లాం తనను వ్యాపింప జేసుకోవడం కోసం ఖడ్గాన్ని ఉపయోగించుకున్నది అని నిర్మోహమాటంగా మాట్లాడుతున్నారు. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.**

అంతేగాకుండా రక్తపాతాన్ని సృష్టించు మహ్దీ అవతరణ అభిమతం మరియు వారి అవతరణ తరువాత ఖడ్గం ద్వారా ఇస్లాంను వ్యాప్తింపజేస్తారు అనే అభిమతాలన్నింటి వలన ఇతర మతాలను విశ్వసించే అన్యులు ఇస్లాం పట్ల తీవ్ర వ్యతిరేకతను, అసహనాన్ని కల్గియున్నారు. దీని వలన ఇస్లాం యొక్క ప్రచారపు మార్గంలో బలమైన ఆటంకం ఏర్పడింది.

ఈ అసత్య అభిమతాన్ని కడిగిపారవేస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

"నేను మీతో నిజం చెబుతున్నాను. ఈ కాలంలో ఏ వ్యక్తి అయితే ధర్మం కొరకు యుద్ధం చేస్తాడో, లేదా యుద్ధం చేసేవారికి అంతర్గతముగా గాని లేదా బహ్యాముగా గాని సహాయాన్ని అందిస్తాడో లేదా ఇలాంటి ఆలోచనలను కల్గియుంటాడో అతడు అల్లాహ్ మరియు అతని ప్రవక్త (స)ను వ్యతిరేకించువాడగును. "

**(హఖీఖతుల్ మహ్దీ, పేజి 4)**

మరల ఇలా తెలిపారు:

" ఓ ముసల్మానులారా! మీ ధర్మం పట్ల సానుభూతిని తెలియజేయండి కాని అది నిజమైన సానుభూతియై ఉండాలి. ఈ విజ్ఞాన కాలంలో ధర్మం కొరకు మనం ఖడ్గాన్ని చేతపట్టుకోని ప్రజలను ముసల్మానులను చేయడమేది ఏమైన బాగుంటుందా?. ...... దేవుని భయపడండి. ఇస్లాం ధర్మంపై ఇలాంటి నిరాధారమైన ఆరోపణలు చేయకండి. ....... అల్లాహ్ క్షమించుగాకా!. ఇది ఖుర్‌ఆన్ బోధన కాదు, రక్తపాతాన్ని సృష్టించు మహ్దీ లేదా మసీహ్ వస్తాడు. అతడు బలవంతముగా ప్రజలను ముసల్మానులను చేస్తాడు, మానవ జాతిని సంహరించడం అతని పని అని ఆ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎన్నడు తెల్పలేదు. "

**(తర్యాఖుల్ ఖులూబ్, రూహాని ఖజాయిన్ సంపుటి 15, పేజి 156)**

" ఒక రక్తపాతాన్ని సృష్టించు మహ్దీ రావడం అనేది ఇస్లాం ధర్మంనకు విరుద్ధము, ఇస్లాంను వ్యాపింప జేయుటకు ఏ ఖడ్గము, బాణము, తుపాకి, ఫిరంగీల అవసరం లేదు. ఎందుకనగా మతాన్ని వ్యాపింప జేయడానికి మానవ ప్రాణాలను తీయాలని చూడడాన్ని ఇస్లాం మతం తీవ్రముగా వ్యతిరేకిస్తుంది" అనే అభిమతాన్ని ఎప్పుడైతే హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దీ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు ఖుర్‌ఆన్ మరియు సున్నత్ వెలుగులో ముసల్మానుల ముందు ప్రస్తావించారో అప్పుడు వ్యతిరేక మౌల్వీలు, బద్ధ శత్రుత్వం కల్గిన ముల్లాలు శాంతి మరియు మానవత్వ స్థాపనల చక్రవర్తి అయినా వారిని అల్లాహ్ క్షమించుగాకా! అవిశ్వాసుడు, అధర్మకుడు, ఇస్లాం మతం నుండి వెలివేయబడిన వాడు అని ప్రకటించారు. ఇందుకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా సమాధానం ఇచ్చారు:

" విచారించదగిన విషయమేమనగా, ఎప్పుడైతే నేను భారతదేశంలో ఉన్నటు వంటి ముసల్మానులకు, రక్తపాతాన్ని సృష్టించు ఏ మహ్దీగాని, మసీహ్ గాని ఈ ప్రపంచానికిరాదు. నిజానికి సంధి కుదుర్చుకొనుటకు ఒక వ్యక్తి వచ్చును. అది కూడ నేనే అని విషయాన్ని తెలియజేశానో అప్పటి నుండి ఈ మూర్ఖపు మౌల్వీలు నా పట్ల ఈర్ష్య,ను పెంచుకుంటూ, నన్ను కాఫిర్ అని, ఇస్లాం నుండి వెలివేయబడినవాని ప్రచారం చేస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయమేనగా ఈ ప్రజలు మానవజాతి రక్తపాతాన్ని చూసి సంతోషిస్తారు కాని, ఖుర్‌ఆన్ బోధనలను చూసి కాదు. "

**(తోహఫ ఖైసరియా, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పేజి 265)**

**ఇస్లామీయ జిహాద్ వాస్తవికత:-**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇస్లామీయ జిహాద్ వాస్తవికతను గూర్చి ఎంతో స్పష్టముగా ఇలా తెలియజేశారు:

"వీరందరు బలవంతముగా ఖడ్గముతో ఇస్లాంలో ప్రవేశింపబడి నారని ఇస్లాంపై జిహాద్ ఆరోపణ చేస్తూ పలువురు అవివేకులందురు. విచారము! వేల విచారము! వారు న్యాయమును, సత్యమును పెడద్రోవ పట్టించుటలో హద్దులు మీరినారు. ఓహో! విచారము ! వారికి ఏమైనది. వాస్తవ సంఘటనల నుండి ముఖము చాటుకుంటున్నారు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అరబ్ దేశంలో ఒక రాజుగా ప్రత్యక్షము కాలేదు. కనుక రాజ గర్వము, వైభవము వారి వెంట ఉన్నందుకు తమ ప్రాణాలను రక్షించుకొనుటకు వారి జెండా క్రింద సమావేశమైనారని అనుటకు అవకాశం లేదు.

ప్రశ్నించదగిన విషయమేమనగా, ప్రవక్త (స) తమ బీదత్వము, నిస్సహాయత, ఏకత్వ కాలములో దైవ ఏకత్వం, తన ప్రవక్తృత్వం వైపు ఘోషించుట ప్రారంభించినప్పుడు ఏ ఖడ్గ భయముతో వారు తమరిని విశ్వసించినారు. విశ్వసించనిచో వారిపై దౌర్జన్యము చేయుటకు ఏ రాజు నుండి సైన్యం పిలిపించబడింది. సహాయము కోరబడింది. ఓ సత్యాన్వేషులారా! నిశ్చయముగా ఇవన్ని ఇస్లాం విరోధుల ఆరోపణలని నమ్ముము. చరిత్రను చూడుము. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక అనాథ

| ప్రవక్త (స) ప్రవచనము | ఏ వ్యక్తి అయితే స్వచ్ఛమైన మనస్సుతో అమరుడు కావాలని కోరుకుంటాడో అల్లాహ్ తాలా అట్టి వ్యక్తిని అమరులలోనే పరిగణిస్తాడు. నిజానికి అతడు మంచంపైనే మృతి చెందినా కూడ. (ముస్లిం) |
|---|---|

దుఆ అశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, C.C.Kunta, Zila Mahboobnagar, (Telangana)*

బాలుడు. వారు జన్మించక ముందే వారి తండ్రి పరమపదించాడు. తల్లి పలు మాసాల బాలున్ని వదిలి చనిపోయింది. అప్పుడు దేవుడు ఆ బాలుని వెంట యుండెను. ఎవరి సహకారము లేకుండా దైవ సంరక్షణలో పోషించ బడెను. ఈ ఆపద, అనాథ కాలంలో వారు పలు ప్రజల మేకలను మేపారు. దేవుడు తప్ప వారికి మరెవ్వరు పోషకుడు లేకుండెను. 25 సంవత్సరాల వయస్సుకు చేరుకున్న తరువాత కూడ ఏ ఒక్క పిన్నాన్న కూడ తన కుమార్తెను ఇచ్చి వివాహం చేయలేదు. ఎందుకనగా బహిర్గతముగా చేసినచో వారికి వారి సంసార ఖర్చులను భరించే స్థోమత కూడ లేకుండెను. ఆపై నిరక్షరాస్యులు. ఏ వృత్తి కళలలో కూడ ఎలాంటి నైపుణ్యము లేకుండెను. వారు 40 సంవత్సరాల వయస్సుకు చేరుకన్న తరువాత ఒక్కసారిగా వారి మనస్సు దేవుని వైపు మళ్ళింది. మక్కా నుండి కొన్ని మైళ్ళ దూరంలో ఉన్న హీర అను పేరు గల ఒక గుహయుండెను. వారు ఒంటరిగా అచటికి వెళ్ళి గుహలో దాక్కొని దైవారాధనలో నిమగ్నమై ఉండేవారు. ఒకరోజు అదే గుహలో నిశబ్ధముగా దైవారాధన చేస్తుండగా, దైవదూత వారి ముందు ప్రత్యక్షమయ్యేను. వారికి ఇట్లు దైవ సందేశమును అందించెను. ప్రపంచం దైవ మార్గమును వదిలింది. నేరాలతో భూమి నిండినది. అందుకే నేను నిన్ను నా సందేశహరుడిగా పంపుతున్నాను. శిక్షకంటే ముందు వారు దేవుని వైపు తిరిగి రావలెనని నీవు ఇతరులను హెచ్చరించుము. ఈ ఆజ్ఞను విన్న తరువాత వారు నేను నిరక్షరాస్యుడనని భయాందోళనకు గురైనారు. నేను చదవలేనని వేడుకున్నారు. అప్పుడు దేవదూత వారి చాతిలో ఆధ్యాత్మిక విధ్యలన్ని నింపెను. వారి హృదయాన్ని ప్రకాశ వంతముగా చేసెను. వారి పరిశుద్ధ శక్తి ప్రభావముతో నిరుపేదలు, నిస్సహాయులు వారి విధేయత పరిదిలోకి ప్రవేశించడం ప్రారంభించారు. అనేక పురుషులు, అనేక స్త్రీలు క్రూరముగా హత్యచేయబడ్డారు. చివరిలో వారు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హత్యచేయాలనే సంకల్పంతో ప్రవక్త (స) గృహమును నిర్భంధించారు. కాని దేవుడు రక్షించువారిని ఎవరు అంతం చేయగలరు. దేవుడు తన సువార్త వాణతో నీవు ఈ నగరాన్ని వదిలి వెళ్ళిపొమ్మని, నేను ప్రతి అడుగులో నీవెంట ఉంటాను అని ఆదేశించెను. కావున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ రజిను వెంటతీసుకోని నగరం నుండి వెళ్ళిపోయారు. 3 రాత్రుల వరకు సూర్ అనే గుహలో దాగి ఉన్నారు. శత్రువులు వెంబడించారు. ఒక అన్వేషకున్ని తీసుకోని గుహ వద్దకు వచ్చారు. ఆ వ్యక్తి గుహలో వెతకుము. ఎందుకనగా దీని ముందుకు అడుగులు లేవు. ఇంకా ముందుకు వెళ్ళినచో ఇక ఆకాశానికి వెళ్ళి ఉండాలి అని అన్నాడు. అయితే దైవ సృష్టి విచిత్రాలను ఎవరు చేధించగలరు. దేవుడు తన సృష్టి మహిమతో సాలేపురుగు ద్వారా ఒకే రాత్రి జాల ద్వారా ఆ గుహముఖ ద్వారమును మూయించెను. ఒక పావురము గుహ ముందు భాగాన పిట్టగూడును ఏర్పర్చుకోని, అందులో గ్రుడ్లు పెట్టినది. అన్వేషకుడు ప్రజలను గుహలోకి వెళ్ళి చూడమని చెప్పగా, ఒక వృద్ధుడు ఈ అన్వేషకుడు మతిని కోల్పోయాడు. నేను ఈ గుహ ముందు ఈ జాలను ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్లం జన్మించక ముందు నుండి చూస్తున్నాను అని అన్నాడు. ఈ విషయం విని అందరు అక్కడి నుండి గుహను విడిచి వెళ్ళిపోయారు.

ఆ తరువాత హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం రహస్యముగా మదీనాకు చేరుకున్నారు. మదీనాలోని అధికులు ప్రవక్త (స)ను స్వీకరించారు. అందువలన మా వేట మా చేతుల నుండి జారిపోయిందని మక్కా వాసులు ఉద్వేగానికి గురైనారు. ఇంకేముంది రాత్రింభవళ్ళు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను హతమార్చుటకు ప్రణాళికలు రచించడం ప్రారంభించారు. మక్కా నగరంలో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించి, అక్కడే ఉన్నటు వంటి కొంత మంది ముస్లింల బృంధం మక్కాను వదలి విభిన్న దేశాలకు వలస వెళ్ళిపోయారు. పలువురు ఎబిసీనియా రాజు రక్షణలో ఉండసాగారు, పలువురు మక్కాలోనే ఉండిపోయారు. ఎందుకనగా ప్రయాణ వ్యయం వారి శక్తికి మించిన భారమయ్యేను. అలాంటి అధికముగా దు:ఖించబడ్డారు. వారు ఎందుకు రాత్రింభవళ్ళు ఫిర్యాదు చేస్తున్నారని వారిని గూర్చి ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించబడింది.

అవిశ్వాస ఖురైష్‌లు దౌర్జన్యము హద్దులు దాటిన వేళ, నిరుపేద స్త్రీలను, అనాథ బాలలను, హత్య చేయుట ప్రారంభించెను. పలువురు స్త్రీలను ఎంత కఠినముగా హత్యచేశారనగా, వారి రెండు కాళ్ళను రెండు త్రాడులకు బంధించి, ఆ త్రాడును రెండు ఒంటెలకు కట్టేవారు. ఆపై ఆ రెండు ఒంటెలను విభిన్న దిశలలోకి పరుగెత్తించేవారు. అలా ఆ స్త్రీలు రెండు ముక్కలై పరమపదించారు. దయహీనులైన అవిశ్వాసుల హింస ఈ స్థాయికి చేరుకున్నప్పుడు తన దాసులను కరుణించే దేవుడు తన ప్రవక్తకు ఇట్లు ఆదేశించెను. హింసించబడిన వారి ఆహాకారాలు నాకు అందినవి. ఎదురించుటకు నేను నీకు నేడు అనుమతిని ఇస్తున్నాను. జ్ఞప్తియందుంచు కొనుము అమాయక ప్రజలపై ఖడ్గము ఎత్తినవారు అదే ఖడ్గముతో హతమార్చబడుదురు. కాని మీరు హద్దు దాటకూడదు. ఎందుకనగా దేవుడు హద్దులు దాటేవారిని మిత్రులుగా చేసుకోడు.

ఇది ఇస్లాం జిహాద్ యొక్క వాస్తవికత. దీనిని క్రూరముగా, అవమాన కరమైన రీతిలో పేర్కొనబడింది. నిశ్శందేహముగా దేవుడు కృపాశీలుడు. కాని ఏదేని జాతి తన దౌష్ట్యములో హద్దులు దాటినచో అతడు హింసించే వారిని శిక్షించక వదలడు. స్వయాన తానే వారి వినాశనమునకు కారకాలను ఏర్పాటు చేయును. ఇస్లాం ఖడ్గ బలంతో విస్తరించిందని మా విరోధులు ఎక్కడ ఎవరితో విన్నారో, నాకు తెలియదు. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అల్లాహ్ తాలా **లా ఇక్రాహ పిద్దీన్** (బఖరహ్:257) అనగా ఇస్లాంలో బలవంతం అసమంజసమని తెలిపినాడు.

**(పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పేజి 464)**

మొత్తానికి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం "ఇస్లాం యొక్క శాంతియుత, నిర్భంధ బోధనల దృష్ట్యా ఎలాంటి రక్తపాత మహ్ది అవతరించడని, ఈ మతం ఎన్నడు కూడ ఎలాంటి దౌర్జన్యము, బలవంతము మరియు బాణాలు, ఖడ్గాలతో వ్యాపించలేదని ఆధారాలతో సహా నిరూపించారు.

పాఠకులారా! హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు, ముసల్మానులు మరియు అన్యమతస్థులు ఇస్లాం యొక్క అందమైన, సుందరమైన తోట మార్గలలో క్రూరముగా పర్చిన ముల్లులను కేవలం దూరం చేయడమే కాకుండా, ప్రవక్త (స) ఖుర్‌ఆన్ మజీద్ బోధనల వెలుగులో జాతి ఐక్యత మరియు పరస్పరం కలిసి మెలసి ఉండడానికి తెల్పిన అందమైన సూత్రాలను కూడ మన ముందు ప్రవేశపెట్టారు.

**జాతి ఐక్యత మరియు శాంతి స్థాపన కొరకు విలువైన సూత్రాలు:-**

**(1) అన్ని ధర్మాల స్థాపకులను, వారి పవిత్ర గ్రంథాలను గౌరవించాలి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ప్రపంచ శాంతి స్థాపన కోసం అన్ని మతాల స్థాపకులను, మరియు వారి పవిత్ర గ్రంథాల గౌరవ మర్యాదలను కాపాడాలి.

ఇక్కడ పేర్కొన్న అహ్మదియ్య ముస్లిం జమాఅత్ వ్యవస్థాపకుల బాధతప్త హితోపదేశాన్ని కొంచం శ్రద్ధగా చదవగలరు.

"ఓ ప్రియులారా! ప్రాచీన అనుభవము, పదే పదే జరిగిన పరీక్ష

| హదీస్ | "నిలబడి నమాజ్‌ను సలపండి. ఒకవేళ నిలబడు శక్తి లేనిచో కూర్చొని నమాజ్‌ను సలపండి. ఒకవేళ కూర్చునే శక్తి లేనిచో ఒక ప్రక్కకు పడుకొని నమాజ్‌ను సలపండి. (సహీ బుఖారి, కితాబుల్ జుమఅత్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| ఇమామ్ వాఖ్యము. | ఎప్పుడైతే మీరు ఒకే వ్యక్తిలా భావించుకుంటారో అప్పుడే మీరు మేము మా మనస్సును పవిత్రము చేసుకున్నాము అని చెప్పకోగలరు. (మల్ఫూజాత్ సంపుటి 5, పుట 407) |
|---|---|

దుఆ ఆశించువారు : *Muhammad Nazeer Ahmad sb, Zila warangal, (Telangana)*

నిరూపించిన విషయమేమనగా, వివిధ జాతుల ప్రవక్తలను, సందేశహరులను అగౌరవంతో ప్రస్తావించుట, వారిని దుర్భాషలాడుట ఒక విషం లాంటిది. దీని ఫలితంగా కేవలం శరీరమే నాశనమే కాకుండా, ఆత్మకూడ నాశనమవుతుంది. ఆపై ఇహపరలోకాలు కూడ నాశనమవుతాయి. ఒక దేశస్తులు పరస్పరం ధర్మ మూర్తులను కించపరుస్తూ వారి స్థానాన్ని తగ్గిస్తూ (దిగజారుస్తూ) ఉంటే ఆ దేశం శాంతియుతంగా నివసించలేదు. ఒకజాతి లేదా ఇరు జాతులు పరస్పరం ఒకరు మరొకరి ప్రవక్తను, అవతారున్ని, దుర్భాషతో గుర్తుచేసుకున్నచో ఆ ఇరుజాతులలో ఐక్యత ఏర్పడదు. తమ ప్రవక్త పట్ల, నాయకుని పట్ల అవమానమును విన్నచో ఎవరికి ఆవేశము కలుగదు?...... కాని హృదయ పూర్వక శుభ్రత అంటే వాస్తవ శుభ్రత ఏర్పడుటకు తమరు వేదము, వేదాల అవతారులను మనస్పూర్తిగా దేవుని తరుపునని స్వీకరించుట తప్పనిసరి. ఇలాగే హిందువులు కూడ తమ పిసినారి తనమును వీడి మన ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రవక్తుత్వంను ధృవీకరించుదురు. కేవలం ఈ ఒక్క నియమం మాత్రమే మీలో మరియు హిందువులలో సంధి ఏర్పర్చును. ఈ జలమే కపటములను శుభ్రపరచును. "**(పైఘామే సులాహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పేజి 452-458)**

**(2) ప్రార్థన మంధిరాలను గౌరవించాలి.**

ఈ క్రమంలో ఇస్లామీయ బోధనలను ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా ఇలా తెలిపాదు: "అన్ని మతాల ప్రార్ధాన మంధిరాలను కాపాడే బాధ్యత నాది. మరియు ఇస్లాం యొక్క విధి ఏమనగా, ఒకవేళ ఉదా॥ ఏదేని క్రైస్తవ దేశంపై విజయాన్ని సాధించినచో, వారి ప్రార్థాన మందిరాల జోలికి వెళ్ళ కూడదు. వారి మందిరాలను కూల్చివేయవద్దని వారికి చెప్పాలి. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌ల ద్వారా కూడ ఇదే విషయం తెలుస్తుంది. ఎందుకనగా అహదీస్‌ల ద్వారా తెలియునదేమనగా, ఎప్పుడైన ఏ సైన్యాధిపతినైన ఏదేని జాతితో యుద్ధానికి పంపినప్పుడు ఆ సైన్యాధిపతికి ఇలా ఆదేశించబడుతుంది. మీరు క్రైస్తవుల, యూదుల ప్రార్థనా మందిరాల మరియు ఫకీరుల ఆస్థానాల జోలికి వెళ్ళకూడదు. దీని ద్వారా ఇస్లాం అన్ని రకాల విద్వేషపు మార్గాల నుండి దూరం ఉంటుందనే విషయం స్పష్టముగా తెలుస్తుంది. అనగా వారు ఏ విధముగానైతే తమ మస్జిద్‌లను రక్షించు కుంటారో అదే విధముగా క్రైస్తవుల చర్చీలను, యూదుల మందిరాలను కూడ రక్షిస్తుంటారు. "

**(చష్మయే మాఅరిఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పేజి 393)**

**(3) ఏదేని జాతి ప్రజలు తమ దేశభక్తిని వ్యక్తపర్చుచున్నచో, అట్టి దేశభక్తిలో ఎలాంటి అనుమానంను వ్యక్త పర్చకూడదు.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం హితోపదేశం చేస్తూ ఇలా తెలిపారు. శాంతి స్థాపన కోసం ముఖ్యమైన విషయమేమనగా, ఒకే దేశంలో నివసించే వారిలో ఎవరు కూడ తమ దేశంలో నివస్తున్న మరొక వ్యక్తి యొక్క దేశభక్తిని అనుమానంతో చూడకూడదు. దీని వలన కూడ దేశ శాంతి భద్రతలు నాశనమైపోతాయి. ఇలాంటి విధానాల వలన అన్యులను మనపై ఆధిపత్యంను చెలాయించుటకు ఆహ్వానించినట్లుగా ఉంటుంది. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు ఇలా తెలిపారు.

" హిందువులు, ముసల్మానులు ఈ దేశానికి చెందిన రెండు అతి పెద్ద మతస్తులు. ఉదా॥ ఏదో ఒకరోజున హిందులందరు ఏకమైన ముసల్మానులను ఈ దేశం నుండి వెళ్ళగొట్టాలని గాని, లేదా ముసల్మాను లందరు ఏకమై హిందువులను ఈ దేశం నుండి వెళ్ళగొట్టాలని గాని ఆలోచిస్తారనే భావనలే ఊహాకందవు. ...ఒకవేళ ఈ రెండు జాతులలోని ఏ ఒక్కజాతికి చెందిన వ్యక్తి అయినా ఇలా రెండవ జాతి నాశనం చేయాలని ఆలోచించినచో అట్టి వ్యక్తి ఉదాహరణ ఒక వ్యక్తి తాను కూర్చున్న చెట్టు కొమ్మను తానే కోసినట్లు అవుతుంది. "

**(పైఘామే సులహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పేజి 443)**

**(4) ప్రతి నాగరికుడిలో దేశభక్తిని పెంపొందించాలి.**

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు. ప్రతి నాగరికుడిలో దేశభక్తిని పెంచాలి. అదే విధముగా ప్రభుత్వానికి విధేయులై జీవితాన్ని గడిపాలే ప్రోత్సహించాలి. విశ్వనాయకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం **హుబ్బుల్ వతని మినల్ ఈమాని** అనగా దేశంను ప్రేమించడం కూడ విశ్వాసంలోని భాగమే అని, అదే విధముగా ప్రభుత్వం పట్ల విధేయతను చూపడం కూడ ఇస్లామీయ ధర్మంలో భాగం అని తెలిపారు. అమ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు ఇలా తెలిపారు:

"తన ధర్మం పట్ల పూర్తి అవగాహన కల్గియున్న మరియు ఎల్లప్పుడు స్వచ్ఛత, విధేయత కల్గిన ఒక స్వచ్ఛమైన ముసల్మానుడు, ఒక ప్రభుత్వం నీడలో శాంతియుతమైన జీవనాన్ని కొనసాగిస్తున్నప్పుడు కేవలం మతపరమైన విభేదం, అతని దేశభక్తిని దూరం చేయదు. "

**(తోహఫా ఖైసరియా, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పేజి 281)**

మరల ఇలా తెలిపారు.

" ఒక అన్యమత జాతి, లేదా మతపు పాలకుడి, ప్రజానికంగా ఉంటూ, అతని పాలనలో ప్రతి ఒక్క శత్రువు నుండి సురక్షితముగా జీవనాన్ని కొనసాగిస్తూ అట్టి పాలకుడిని గూర్చి చెడుగా ఆలోచించమని, అతనికి వ్యతిరేకముగా తిరుగుబాటు ఆలోచనలను మనస్సులో ఏర్పర్చుకొమ్మని ఇస్లాం మనకు ఎన్నడు నేర్పించదు. నిజానికి ఏ పాలకుడి ప్రజానికంగా నీవు శాంతియుత జీవనాన్న కొనసాగిస్తుంటావో అట్టి పాలకుడికి కృతజ్ఞుడిగా లేనిచో నీవు దేవునికి కూడ కృతజ్ఞుడిగా ఉండలేవని ఇస్లాం నేర్పుతుంది."

**(రూహాని ఖజాయిన్ సంపుటి 12, పేజి 282)**

## (5) ధార్మిక వేదికలను విద్వేషపు ప్రసంగాల అడ్డాగా మార్చుకో కూడదు.

అహ్మదియ్య ముస్లిం జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్, మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఈ సువర్ణ సూత్రాల వెలుగులో అహ్మదియ్య జమాఅత్ రెండవ ఖలీఫా హజ్రత్ మిర్జా బషీరొద్దీన్ మహ్మూద్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహు అన్హు గారు జమాఅత్‌లో సర్వధర్మ సమ్మేళన సభలను ప్రారంభించారు. కావున 1939 నుండి అహ్మదియ్య జమాఅత్ క్రమం తప్పకుండా సర్వధర్మ సమ్మేళన సభలను నిర్వహిస్తుంది. ఈ సభలలో హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పావనమైన జీవిత చరిత్రను ప్రస్తావించడంతో పాటు హజ్రత్ ఏసుక్రీస్తు (అ), హజ్రత్ శ్రీకృష్ణ (అ), హజ్రత్ రామచందర్ జీ (అ), హజ్రత్ బాబా నానక్ రహ్మ లతో ఇతర స్థాపకులు, పుణ్యపురుషులను ప్రశంసించుతూ, స్వచ్ఛతతో కూడిన ప్రసంగాలు కొనసాగుతాయి. వారి జీవిత చరిత్రను గూర్చి మరియు వారి ఉన్నతమైన సుగుణాలను గూర్చి చర్చించడం జరుగుతుంది.

**(6) పూర్వపు ఘటనలను మరల ప్రచారంలోకి తీసుకరాకూడదు:-**

అల్లాహ్ తాలా ఖుర్‌ఆన్ కరీంలో ఈ విధముగా తెలిపాదు.

**తిల్క ఉమ్మతున్ ఖద్ ఖలత్ లహా మా కసబత్ వలకుం మా కసబ్తుం వలా తుస్అలూన అమ్మా కానూ యఅమలూన్.**

అనగా మీ కంటే పూర్వం గతించినవారు చిన్నవారైనను, పెద్ద వారైనను, మంచి వారైనను, చెడ్డవారైనను వారి కర్మలు వారితో , మీ కర్మలు మీతో ఉంటాయి. వారు వారి కర్మలకు ప్రతిఫలమును పొందుతారు, మీరు మీ కర్మలకు ప్రతిఫలమును పొందుతారు. మీ పూర్వీకుల కర్మలను గూర్చి మిమ్ము ఏ మాత్రం ప్రశ్నించడం జరుగదు.

ఈ విలువైన సూత్రాల ప్రకారంగా చూసినచో గత చక్రవర్తులు, గత జాతులు చేసిన దురాగతాలను, దుర్మార్గాలను నేడు చర్చిస్తూ ఇప్పుడు ఉన్నటు వంటి శాంతియుత వాతవరణాన్ని చెడకొట్టవద్దు. వారు చేసిన పనులకు వారు తగిన మూల్యంను చెల్లించారు. వాటిని తిరిగి చర్చించ వలసిన అవసరమే లేదు. మన కర్మలను, మన గుణగణాలను మనం సంస్కరించుకోవడానికి ప్రయత్నించాలి. ఒకవేళ మనం మన మధ్య శాంతి, సామరస్యతలను, ఐక్యతను, సోదరభావంను పెంపొందించుకున్నచో దాని తీయని ఫలములను కూడ మనమే ఆస్వాదిస్తామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

కావున నేడు మనం అమాయక ప్రజల ప్రాణాలను తీయడానికి బదులుగా, దౌర్జన్యం, ద్వేషం, అసమానతలు, మూర్ఖత్వం, నిరుద్యోగం, అసూయ, కుంచిత తత్వంలకు వ్యతిరేకముగా పోరాడవలసిన అవసరం ఉన్నది. ఇదే ఇస్లాం మతం ప్రోత్సహించునట్టి అసలైన జిహాద్.

దేవుడు అందరికి అవగాహనను కల్పించుగాకా! ఆమీన్.




59వ జల్సా సాలాన యు.కే సందర్భములో తేది 27 జులై 2025న అంతర్జాతీయ బైఅత్ యొక్క విశ్వాసభరిత దృశ్యం.
111 దేశాలకు చెందిన 500 జాతుల నుండి 2,44,408 మంది అభిమానపు హారంలో ఇమడ్చబడిన దృశ్యం.




జల్సా సాలాన యు.కే 2025ను పురస్కరించుకొని హ॥జత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగిస్తున్నారు.




జల్సా సాలాన యు.కే 2025 కు చెందిన విశ్వాసభరిత దృశ్యాలు.

EDITOR
SYED RASOOL NIYAZ
Sub Editor
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
E-mail :teluguweeklybadar@gmail.com
badrqadian@rediffmail.com
Website : www.akhbarbadr.in
: www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly **BADAR** Qadian బదర్

Qadian - 143516 Distt. Gurdaspur (Pb.) INDIA తెలుగు వార పత్రిక

Vol. 10 Thursday 18 - 25 - December - 2025 Issue. 51-52

ACT. MANAGER
ATHAR AHMAD SHAMIM
MOBILE NO. +91-9815639670
e -mail:managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION
(INR) ₹: 600/-

## ఇస్లాం అన్ని మతాలకు చెందిన ప్రార్థన మంధిరాలను కాపాడుతుంది.

అన్ని మతాలకు చెందిన ప్రార్థన మంధిరాలను తానే కాపాడుతానని అల్లాహ్ తాలా బహిరంగముగా తెల్పుచున్నాడు. మరియు ఇస్లాం ధర్మ కర్త్యవం ఏమనగా, ఒకవేళ ఉదా॥ ఏదేని క్రైస్తవ దేశంపై విజయాన్ని సాధించినచో మీరు వారి ప్రార్థన మంధిరాలను ఏమి చేయకూడదని, వారి చర్చీలను కూల్చివేయకూడదని వారిని ఆదేశించుము. " వాటిని కదిలించకూడదు, వాటిని కూల్చివేయకూడదు. " మరియు ఈ మార్గదర్శకత్వమునే ప్రవక్త (స) అహదీస్‌ల ద్వార గ్రహించడం జరిగింది. ఎందుకనగా అహదీస్‌ల ద్వార తెలియునదేమనగా, ఏ ఇస్లామీయ సైన్యాధిపతినైన ఏదేని జాతికి వ్యతిరేకముగా పంపబడినచో, అట్టి సైన్యాధిపతికి వారు క్రైస్తవుల మరియు యూదుల ప్రార్థన మంధిరాలను మరియు ఫకీరుల సత్రాలను ఏమి చేయకూడదు అని అదేశించడం జరుగుతుంది. దీని ద్వార ఇస్లాం ఈర్శ్య పూరిత మార్గాల నుండి ఎంత దూరంగా ఉంటుందో అర్థమవుతుంది. ఇస్లాం ఏ విధముగా మస్జిద్‌లకు రక్షణ కల్పిస్తుందో అదే విధముగా క్రైస్తవుల చర్చీలకు, యూదుల ప్రార్థన మంధిరాలకు కూడ రక్షణ కల్పిస్తుంటుంది.

**(చష్మయే మఅరిఫత్ పేజి 393-394)**

**ఈ అభిమతం ఎంతో ప్రియమైనది, శాంతిని కల్గించునది మరియు ఒప్పందం కుదుర్చుకోవడంలో పునాధి వేయునది............. అదేమనగా**
**మనం ఈ ప్రపంచంలో అవతరించిన అవతారపురుషులందరిని సత్యవంతులుగా విశ్వసించవలెను.**

ఈ అభిమతం ఎంతో ప్రియమైనది, శాంతిని కల్గించునది మరియు ఒప్పందం కుదుర్చుకోవడంలో పునాధి వేయునది, గుణగణాలకు సహాయం అందించునది. అదేమనగా మనం ఈ ప్రపంచంలో అవతరించిన అవతార పురుషులందరిని, వారు హైందవులలో అవతరించినా, ఫారసీలలో అవతరించినా, చైనాలో అవతరించిన లేక మరేదేశంలోనైన అవతరించినా అందరు సత్యవంతులని విశ్వసించవలెను. పైగా అల్లాహ్ తాలా కోట్లాది మంది గుండెలలో వారి గౌరవాన్ని, వైభవాన్ని నింపాడు. వారి మతానికి చెందిన పునాధులను వేశాడు. చాలా శతబ్ధాల వరకు వారి మతం కొనసాగుతూ వచ్చింది. ఈ అభిమతాన్నే ఖుర్ఆన్ మజీద్ మనకు నేర్పించింది. ఈ అభిమతం వలనే మనం అన్ని మతాలకు చెందిన అవతార పురుషులను, ఎవరి జీవిత చరిత్ర ఈ ప్రశంస పరిధిలోకి చేరుకుందో, ఆ అవతార పురుషులు హిందు మతానికి చెందినవారైనను, ఫారిసీయుల మతానికి చెందినవారైనను, చైనా వారి మతానికి చెందిన వారైనను, యూదుల మతానికి చెందినవారైనను, లేదా క్రైస్తవ మతానికి చెందినవారైనను వారు గౌరవించబడుతారు.

**(తోహఫా ఖైసరియా పేజి 7)**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz